ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
ఖమ్మం
16
బుధవారం 2 ఆగస్టు 2017



ముఖ్యమంత్రి ఆమోదిస్తే..

- మారనున్న భద్రాద్రి రామాలయ రూపు రేఖలు
- చుట్టూ ఆలయాలకూ మార్పులు, చేర్పులు
- రామ భక్తుల్లో హర్షాతిరేకాలు
- చిత్రకూట మండపాన్ని తొలగించే అవకాశం



9




ఖమ్మం ప్రభుత్వాసుపత్రిలోని ప్రసూతివార్డు

కాంట్రాక్టు వైద్యులే గతి

- జిల్లా ఆసుపత్రిలో గైనకాలజిస్టుల కరవు
- ఇద్దరు రెగ్యులర్ వైద్యులకు ఉద్యోగోన్నతితో ఏర్పడిన ఖాళీలు
- సరైన వైద్య సేవలందక గర్భిణులు, బాలింతల అవస్థలు

11



బరితెగింపు!

- వేళ్లూనుకున్న రుణమాయ
- పలు బ్యాంకుల్లో అక్రమాల ఆనవాళ్లు
- రూ.లక్షల్లో మొదలై.. రూ.కోట్లకు చేరిన కుంభకోణం
- సత్తుపల్లి 'ఐవోబీ' ఉదంతంతో కదిలిన డొంక
- 2014లోనే బీజం.. ఫిర్యాదు చేసినా పట్టించుకోని వైనం
- ఫలితంగా మితిమీరిన అక్రమార్కుల ఆగడాలు

నకిలీ పాస్‌పుస్తకాలు, దస్తావేజులతో సత్తుపల్లి 'ఐవోబీ' కేంద్రంగా జరిగిన రుణమాయలో అక్రమార్కులు బరితెగించారు. గతంలోనే ఈ అక్రమానికి బీజం పడగా.. అధికారులకు ఫిర్యాదులందాయి. అయినా ఎవరూ పట్టించుకోకపోవడంతో కొందరు తమ స్వాహాపర్వాన్ని కొనసాగించారు. సొంతంగా పాస్‌పుస్తకాలు తయారు చేసుకుని.. రుణాలు పొందారంటే.. ఈ మాయ.. ఏతరహాలో సాగిందో అర్థమవుతోంది. ఇటీవల వెలుగులోకి వచ్చిన దా'రుణాల'తో అప్రమత్తమైన యంత్రాంగం విచారణను ముమ్మరం చేసింది. ఈ క్రమంలో తీగలాగితే డొంకంతా కదిలిన చందంగా.. పలు బ్యాంకుల్లో అక్రమాల ఆనవాళ్లు ఉన్నట్టు తెలిసింది. రూ.లక్షల్లో మొదలైన కుంభకోణం రూ.కోటి దాటిందని తెలుస్తోంది.

- సత్తుపల్లి



6



సిండికేట్ బ్యాంకులో రికార్డులు తనిఖీ చేస్తున్న అధికారులు

రంగంలోకి ప్రత్యేక బృందం

- కొనసాగుతున్న అధికారుల విచారణ
- నాలుగుబ్యాంకుల్లో దస్తావేజుల పరిశీలన...
- సిండికేట్ బ్యాంకులో బయటపడిన అక్రమాలు...
- డాక్యుమెంట్లు ఇచ్చేందుకు నిరాకరించిన బ్యాంకర్లు...



వ్యసనమే చేటు!

- అదనపు 'నిషా' కోసం ఇంజక్షన్లు, టానిక్‌లు
- విచ్చలవిడిగా నిద్రమాత్రల వినియోగం
- బానిసవుతున్న ఇరు జిల్లాల యువత
- కొన్ని మెడికల్ షాపులే మత్తు కేంద్రాలు

మత్తుకోసం వెంపర్లాడుతున్న యువత గమ్మత్తుగ చిత్తవుతోంది. గంటలకొద్ది ఊహాత్మక లోకంలో మజా చేయడానికి, భౌతిక పరిసరాలు మర్చిపోవడానికి ఇన్‌స్టంట్ మెడికల్ డ్రగ్స్‌ను ఆశ్రయిస్తోంది. పెరుగుతున్న పని ఒత్తిడిలో.. కలతనిద్ర కంగారు.. అన్ని వర్గాలను వేధిస్తోంది. ఉపశమనం కోసం కొందరు నిద్రమాత్రల దరి చేరుతున్నారు. మత్తుకోసం ఆరాటపడుతూ డాక్టర్ల సలహాలు లేకుండానే సాధారణస్థాయి కంటే ఎక్కువ మాత్రలు, ఇంజక్షన్లు వేసుకుంటూ మృత్యువుతో పోరాటం చేస్తున్నారు. తమవారిని శోకసంద్రంలోకి నెడుతున్నారు.

-ఆంధ్రజ్యోతి, ఖమ్మం

8



ట్యూషన్లు చెప్పి చదువుకున్నా..

అడ్డూరి సత్యప్రసాద్, ఎస్‌డీఈ, ఖమ్మం



ఇంటర్వ్యూ Interview

- ఖమ్మం మామిళ్లగూడెం

‘ మాది పూర్తిబీదకుటుంబం. నాన్న పౌరోహిత్యం చేస్తే ఎనిమిది మంది సభ్యులం ఆధారపడేవాళ్లం. ఆయన కష్టాన్ని దగ్గరగా చూశా. అందుకే 7వతరగతి నుంచే ట్యూషన్లు చెప్పేవాణ్ని...రూ. 300లతో నా అవసరాలను తీర్చుకునే వాణ్ని ” అంటూ తన బాల్యస్మృతులను పంచుకున్నారు బీఎస్‌ఎన్‌ఎల్ ఎస్‌డీఈ అడ్డూరి సత్యప్రసాద్. సత్తుపల్లి మండలం సిద్దారం గ్రామానికి చెందిన సత్యప్రసాద్ బాల్యం నుంచే అనేక ఆటుపోటులు ఎదుర్కొని ఉన్నత చదువులు చదివానని చెప్పారు. ‘ఆంధ్రజ్యోతి’తో ఆయన చిన్నప్పటి అనుభవాలను పంచుకున్నారు. ఆయన చెప్పిన వివరాలు ఆయన మాటల్లోనే....!

ట్యూషన్ డబ్బులతో చదువుకున్నా

లెక్కలంటే అమితమైన ఇష్టం. ఏడో తరగతి నుంచే హోంట్యూషన్లు చెప్పేవాణ్ని. ఏటా కనీసం రూ 50వేలు వచ్చేవి వాటితో నాన్నకు తోడుగా.. నా చదువుకు కావాల్సిన సొమ్మును సంపాదించకునే వాణ్ని అలా నాన్నకు చేదోడు వాదోడుగా ఉంటూ నా ఉన్నత చదువు సాగింది. 1989లో ఖమ్మం జిల్లా నుంచి ఎమ్మెస్సీలో సెంట్రల్ వర్సిటీలో సీటు సంపాదించిన మెదటి వ్యక్తిగా నాకు గుర్తింపు వచ్చింది. అలిండియా స్థాయిలో పదోర్యాంకు లభించింది.

గురువుల తోడ్పాటు కూడా ..

నాకు చదువు చెప్పేటప్పుడే లక్ష్మణ్ ఇంగ్లీషు మాస్టారు నాకు కావాల్సిన స్కూల్ ఫీజులన్నీ తానే కట్టేవాడు. ఆయన స్ఫూర్తితో.. సహకారంతోనే పదోతరగతి వరకు చదువుకోగలిగాను...బాల్యం నుంచే వివేకానంద స్వామి అంటే మహా ఇష్టం.. ఆయన పుస్తకాలను బాగా చదివే వాణ్ని అందుకే ఆయన ఆశయాలన్నా ఎంతో ఇష్టం ఆయన చెప్పిన విధంగానే పనిని ఇష్టపడి చేస్తుంటా.

ప్రొఫెసర్‌ను కావాలనుకున్నా...!

ట్యూషన్లు చెప్పిన అలవాటుతో నాకు బోధన రంగంపై మక్కువ ఏర్పడింది. ఎమ్మెస్సీ చేసిన తర్వాత ప్రొఫెసర్‌ను అవ్వాలని అనుకున్నా.. కానీ డిగ్రీ చేస్తుండగానే బీఎస్‌ఎన్‌ఎల్‌లో జేటీవోగా ఎంపికయ్యాను.

ఉద్యోగంలో చేరాకే పెళ్లి..

ఉద్యోగంలో చేరిన తర్వాతే వివాహం అయ్యింది. నా జీవితంలో ఉద్యోగం ఎంతటి మార్పు తెచ్చిందో నా సహధర్మచారిణి వచ్చిన తర్వాత కూడా అనేక మార్పులు వచ్చాయి. ఆమె రాకతో మాకుటుంబం ఉన్నతంగా మారింది.

పబ్లిక్‌వాయిస్ PUBLIC VOICE

వంటింట్లో బ్లోఔట్

గ్యాస్ సబ్సిడీ తుస్
వినియోగదారులకు గుది‘బండ’
క్రమంగా రాయితీ ఎత్తివేతపై ప్రజల మనోగతం





ఓవైపు నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్నంటుతుంటే మరోవైపు వంట గ్యాస్ గుది బండగా మారనుంది. కేంద్ర ప్రభుత్వం వంటగ్యాస్‌పై సబ్సిడీ ఎత్తివేసి ప్రతీ నెల రూ.నాలుగు చొప్పున పెంచుతూ పోతుందని.. ఈ నిర్ణయం వచ్చే ఏడాది మార్చిలోపు అమలు అవుతుండటంతో గ్యాస్‌బండ వినియోగదారులకు పెనుభారమవుతోంది. దిగువ, మద్య తరగతి కుటుంబాలకు సబ్సిడీ ఎత్తివేస్తే పెరిగే ధరలకు గ్యాస్‌ను వినియోగించుకునే పరిస్థితి కనపడటం లేదు. ఈ నేపథ్యంలో పలువురి మనోగతం..

- నెట్‌వర్క్



సబ్సిడీ ఎత్తివేయాలనుకోవడం తగదు..

నిరుపేదలకు అందాల్సిన గ్యాస్ సబ్సిడీని ఎత్తివేయడం సరైంది కాదు. దీని వలన బయట మార్కెట్లో రేటు అధికంగా పెరుగుతుంది. దీంతో గ్యాస్ దొరకడం కష్టతరమవుతుంది. ప్రభుత్వాలు ఎన్నికలకు ముందేమో అనేక రాయితీలు, వరాలు ప్రకటించి అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని ఎత్తివేస్తూ ప్రజలపై మరింత భారాన్ని మోపుతున్నారు.

- గణేష్,వ్యాపారి, ఖమ్మం



ధరల నియంత్రణ లేదు.. మళ్లీ ఇదో భారం

ఇప్పటికే నిత్యావసర వస్తువుల ధరలు పెరిగి మధ్యతరగతి కుటుంబాల నడ్డి విరుస్తున్నాయి. కేంద్ర ప్రభుత్వం వంటగ్యాస్‌పై సబ్సిడీ ఎత్తివేసే ఆలోచనను విరమించుకోవాలి. సబ్సిడీ ఉంటే నిరుపేదవర్గాలకు గ్యాస్ వినియోగం సులభం అవుతుంది. కేంద్ర నిర్ణయాలు మూలిగే నక్కపై తాటిపండు పడ్డట్లు ఉంటున్నాయి.

అనుమాల వాసు, హోటల్ నిర్వాహకులు, కొత్తగూడం



భారమే అయిన తప్పదు మరీ..

ఇప్పటికే గ్యాస్ ధరలు పెరిగి వినియోగదారుడికి భారం అవుతున్నాయి. గ్యాస్‌పై ఇంతకాలం సబ్సిడీ ఇచ్చిన కేంద్ర ప్రభుత్వం ఒకేసారి దాన్ని ఎత్తివేసి గ్యాస్ ధరలు పెంచుతూ ప్రజలపై భారం మోపుతోంది. కేంద్ర నిర్ణయం వెనుక ప్రజల స్థితిగతులను అంచనా వేయాల్సి ఉంది. సిలెండర్లపై సబ్సిడీని కొనసాగిస్తే ప్రజలపై భారం లేకుండా ఉంటుంది.


- సోమరాజు మనోహర్, గ్యాస్ డీలర్, కొత్తగూడెం



నిరుదపేదల నోట్లో మట్టికొడుతున్నారు

రేషన్ దుకాణాల్లో పప్పులు, కిరోసిన్, పంచదార నిత్యావసరాలను తొలగించి భారం మొపారు. తాజాగా సర్కారు గ్యాస్‌పై రాయితీని ఎత్తివేసి మరింత భారంగా చేస్తున్నారు. పెద్ద కంపెనీలకు అనేక రాయితీలు ఇస్తున్న పాలకులు పేదత విషయంలో మాత్రం వివక్ష చూపుతోంది. ఇక నిరుపేదలు మరింతగా ఇబ్బందులు పడే రోజులు కనిపిస్తున్నాయి.

- మున్నీ, గృహిణి, ఖమ్మం



బ్లాక్ మార్కెట్‌కు తరలకుండా చూడాలి

ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలులో ఉంటేనే బయటి మార్కెట్లో రేట్లు అదుపులో ఉంటాయి. ప్రభుత్వం రాయితీలు ఎత్తివేస్తే బయట మార్కెట్లో రేట్లు పెరగడంతోపాటు బ్లాక్ మార్కెట్ పెరిగిపోతుంది. ప్రభుత్వాలు ముందుగా దీన్ని నివారించాలి. రాయితీలు ఎత్తివేస్తూ నిరుపేదల కడుపుకొడుతున్నారు. ఇది సరైంది కాదు.

ప్రేమలత, గృహిణి, ఖమ్మం



కొనలేం.. తినలేం..

ఒక పక్క చూస్తే ప్రస్తుతం పేదవారి నుంచి మధ్యతరగతి కుటుంబాలు పెరిగిన ధరలకు అనుగుణంగా జీవించే పరిస్థితి కనపడటం లేదు. ధరలు పెరగడమే కాకుండ మార్కెట్లో కూరగాయల ధరలు సైతం మండుతున్నాయి. ఎంతో పొదుపుగా వాడుకుంటున్న గ్యాస్‌ను ప్రజలకు భారం అయ్యే పరిస్థితి కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం వల్ల ఎదురవుతుంది.

- షాహెదా, గృహిణి, కొత్తగూడెం



గ్యాస్‌ధరలు తగ్గించేది పోయి పెంచితే ఎలా..

ప్రభుత్వాలు నిత్యావసర వస్తువుల ధరల నియంత్రణలో విఫలమవుతున్నాయి. చాలీ చాలని వేతనాలతో మధ్య తరగతి కుటుంబాలు బతుకీడుస్తున్న సందర్భంలో ప్రస్తుతం గ్యాస్ సిలెండర్‌పై సబ్సిడీ ఎత్తివేసి కేంద్ర ప్రభుత్వం చమురు సంస్థలకు అప్పగించి నెలలవారీగా ధరలు పెంచడం భారమే. ప్రభుత్వం ఈ ఆలోచనను విరమించుకోవాలి.

-రజిత, గృహిణి, కొత్తగూడెం



వినియోగదారులపై అంతగా భారం ఉండదు

ప్రభుత్వం వంటగ్యాస్‌పై రాయితీని ఎత్తివేయడం మూలంగా వినియోగదారునికి అంతగా నష్టమేమీ ఉండకపోవచ్చు. ఎందుకంటే రాయితీ సొమ్ము మాత్రమే తగ్గుతుంది కానీ సిలెండర్ ధర మాత్రం పెరగదనే చెప్పాలి. దీనిపై అంతగా ఆందోళన చెందాల్సిన అవసరం లేదు.

కటకం రాము, గ్యాస్ డీలర్, ఖమ్మం

ఉచిత శిక్షణ

మైనార్టీ యువకుల ఉపాధికి ఉచిత శిక్షణ

కొత్తగూడెం టౌన్: రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్ హైదరాబాద్‌లో నిరుద్యోగ మైనార్టీ యువకులకు వివిధ ఉపాధి రంగాల్లో ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్టు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మైనార్టీ సంక్షేమశాఖ ఒక ప్రకటనలో తెలిపింది. అర్హత కలిగి ఆసక్తి నిరుద్యోగ యువతీ, యువకులు బయోడేటాతో దరఖాస్తులను కొత్తగూడెం పాత డిపో వద్ద ఉన్న జిల్లా మైనార్టీ సంక్షేమశాఖ అధికారి కార్యాలయంలో ఈ నెల 10తేదీ లోపు దరఖాస్తులు ఇవ్వాలని తెలిపారు. వివిధ కోర్సుల్లో ఇచ్చే శిక్షణను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ● ఐటీ స్కిల్స్ (వసతి సౌకర్యం లేదు) కాల పరిమితి మూడు నెలలు, విద్యార్హత 10వ తరగతి నుంచి ఎంటెక్ వరకు. వయస్సు 18నుంచి 35 సంవత్సరాల వరకు. ● సెక్యూరిటీ సిస్టమ్స్ (వసతి సౌకర్యం లేదు) కాలపరిమితి 400రోజులు విద్యార్హత 10వ తరగతి నుంచి ఎంటెక్ వరకు. వయస్సు 18నుంచి 35 సంవత్సరాల వరకు. ● కన్‌స్ట్రక్షన్స్ కోర్సు (వసతి సౌకర్యం లేదు) కాలపరిమితి 400రోజులు విద్యార్హత 5 నుంచి 10వ తరగతి, ఐటీఐ, వయస్సు 18నుంచి 35 ఏళ్లు. ● - లైట్, హెవీ మోటార్ వాహనాల డ్రైవింగ్ శిక్షణ (వసతి సౌకర్యంలేదు) కాలపరిమితి 30రోజులు విద్యార్హత 10వ తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు, వయస్సు 18నుంచి 35 సంవత్సరాల వరకు. ● పారామెడికల్ కోర్సులు (వసతి సౌకర్యం లేదు) కాల పరిమితి 4నెలలు, విద్యార్హత 10వ తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు. వయస్సు 18నుంచి 35 ఏళ్ల వరకు ● ప్లాస్టిక్ అండ్ ఇంజనీరింగ్ టెక్నాలజీ (వసతి సౌకర్యం ఉంది) కాల పరిమితి 3నెలలు, విద్యార్హత 10వ తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు. వయస్సు 18నుంచి 35 ఏళ్ల వరకు. ● ప్రీ ప్రైమరీ టీచర్స్ ట్రైనింగ్ (వసతి సౌకర్యం లేదు) కాల పరిమితి మూడు నెలలు, విద్యార్హత డిగ్రీ, వయస్సు 18నుంచి 35 ఏళ్ల వరకు

● బ్యూటీషియన్ కోర్సు (వసతి సౌకర్యం లేదు) కాల పరిమితి మూడు నెలలు, మైనార్టీ మహిళలు మాత్రమే. వయస్సు 18నుంచి 35 ఏళ్ల వరకు అర్హులు.

ఆధ్యాత్మికం

సాక్షాత్తు విష్ణుమూర్తి నక్షత్రమే..!



అశ్వారావుపేట రూరల్: శ్రవణా నక్షత్రాన్ని సాక్షాత్తు విష్ణుమూర్తి జన్మనక్షత్రంగా పిలుస్తారు. ఈమాసంలోనే వేదాధ్యాయం, బ్రహ్మచారులకు ఉపకర్మ అనే సంస్కారాన్ని నిర్వహిస్తారు. ఆనాటి నుంచి గురువు దగ్గర వేదాలు నేర్చుకోవటం ప్రారంభించారు. శ్రవణం అనగా వినటం అనే అర్థం కూడా ఉండటంతో వేదాలు విని వల్లె వేస్తారు. శ్రావణ శని వారాల్లో నేటికి చాలామంది గోపాలం పేరిట బ్రహ్మచారులను సాంప్రదాయ దుస్తులతో ఏడు మంది ఇంటికి వెళ్లి గోవింద నామాలు చెప్పి భిక్షను స్వీకరిస్తారు.

మినీ లోకం



అక్రమ నిర్మాణాల తొలగింపునకు యత్నం

తహసీల్దారు, ఏసీపీతో దుకాణదారుల వాగ్వాదం .. సర్వే అనంతరం చర్యలు : అధికారులు



షెడ్‌ను కూల్చేందుకు వచ్చిన అధికారులు .. తహసీల్దారు శ్రీలతతో దుకాణదారుల వాగ్వాదం

ఖమ్మం కార్పొరేషన్: నగరంలోని స్టేషన్‌రోడ్డునుంచి కమాన్‌బజార్‌కువెళ్లే మార్గంలో డ్రెయినేజీ కాలువను ఆక్రమించి దుకాణాల సముదాయాన్ని నిర్మిస్తున్నారని కార్పొరేషన్ అధికారులు వాటిని తొలగించేందుకు మంగళవారం మధ్యాహ్నం ప్రయత్నించారు. దుకాణాల నిమిత్తం వేసిన షెడ్‌ను కూల్చేందుకు జేసీబీని కూడా తీసుకొచ్చారు. అయితే, ఆ స్థలం మసీదుకు చెందిందని.. డ్రెయినేజీ నిర్మాణం చేపట్టిన తరువాత మళ్లీ దుకాణాలు ఏర్పాటు చేసుకునేందుకు కార్పొరేషన్ అధికారుల అనుమతులు తీసుకున్నామని, గతంలో సదరుస్థలంలో దుకాణాలు ఏర్పాటు చేసుకున్న వారు కార్పొరేషన్ పట్టణ ప్రణాళికాధికారులకు తెలిపారు.

సంఘటన స్థలానికి వచ్చిన ముస్లిం నాయకులు..

కార్పొరేటర్ అఫ్రోజ్ సమీనా సహా పలువురు ముస్లిం మైనార్టీ నాయకులు సంఘటన స్థలానికి వచ్చారు. స్థలాన్ని సర్వేచేసి, హద్దులుచూపించాలని పట్టణ ప్రణాళికాధికారులను కోరారు. ఈ విషయాన్ని మేయర్‌కు చెబుతామని బిల్డింగ్ ఇన్‌స్పెక్టర్ రోజారెడ్డి పేర్కొన్నారు. అనంతరం దుకాణాల సముదాయాలను కూల్చకుండానే వెళ్లిపోయారు.

గతంలో బడ్డీకొట్ల తొలగింపు..

ఖమ్మం రైల్వేస్టేషన్‌రోడ్డునుంచి కమాన్‌బజార్‌కువెళ్లే రహదారి మసీదుగోడకు ఆనుకుని గతంలో బడ్డీకొట్లు ఏర్పాటు చేశారు. అయితే, ఆ స్థలం మునిసిపల్ కార్పొరేషన్‌ది కావడంతో గతంలోనే అధికారులు సదరు బడ్డీకొట్లను తొలగించారు. వాస్తవంగా అక్కడ డ్రెయినేజీ ఉంది. బడ్డీకొట్లను తొలగించిన అనంతరం అక్కడ కొత్తగా డ్రెయినేజీ నిర్మాణం చేపట్టారు. దానిపైనే 15 దుకాణాల సముదాయంతో ఒక షెడ్డును ఏర్పాటుచేయడంతో మంగళవారం ఆ షెడ్డును తొలగించేందుకు కార్పొరేషన్‌లోని పట్టణ ప్రణాళిక అధికారులు (టౌన్ ప్లానింగ్) వచ్చారు.

సందర్శించిన తహసీల్దారు..

ఆక్రమణల కూల్చివేత విషయాన్ని కార్పొరేషన్ టౌన్ ప్లానింగ్ అధికారులు అర్బన్ తహసీల్దారు జి.శ్రీలత దృష్టికి తీసుకెళ్లడంతో ఆమె దుకాణాలు ఏర్పాటు చేసిన షెడ్డును సందర్శించారు. ఈ సందర్భంగా సదరు స్థలంలో గతంలో దుకాణాలు వేసుకున్న వారు కార్పొరేటర్ అఫ్రోజ్ సమీనా, తహసీల్దారుతోపాటు ఏసీపీ (నగర సహాయ ప్రణాళికాధికారి) ఆర్.శ్రీనివాస్‌తో వాగ్వావాదానికి దిగారు. ఎప్పటినుంచో ఆ స్థలంలో బడ్డీకొట్లు వేసుకుని ఉండేవారమని పేర్కొన్నారు. తాము మునిసిపల్ స్థలాలు ఆక్రమించినట్లైతే.. మిగతా ప్రాంతాల్లోనూ సర్వే చేసి, వాటిని తొలగించాలని వారు కోరారు.

మేయర్‌కు నివేదిక : - బిల్డింగ్ ఇన్‌స్పెక్టర్ రోజారెడ్డి

అక్రమంగా నిర్మించిన దుకాణాల సముదాయం షెడ్డును కూల్చేందుకు అధికారులు వెళ్లినప్పుడు జరిగిన విషయాలను మేయర్ పాపాలాల్‌కు నివేదిక రూపంలో అందజేస్తాం. మేయర్ ఆదేశాలమేరకు తదుపరి చర్యలు చేపడతాం.

నేడు 'దసరా జాతర' బహిరంగవేలం : ఆలయ చైర్మన్

కారేపల్లి: మండల పరిధిలోని ఉసిరికాయలపల్లివద్ద ఉన్న కోటమైసమ్మతల్లి ఆలయంలో వచ్చేనెల 25నుంచి అక్టోబరు నాలుగోతేదీ వరకు జరిగే దసరాజాతర సందర్భంగా లైసెన్స్ హక్కుల కోసం బుధవారం వేలంపాటలు నిర్వహిస్తున్నట్టు ఆలయ చైర్మన్ పర్సా పట్టాభిరామారావు, కార్యనిర్వహణాధికారి ఎన్.వెంకట్రావ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

పదిరోజులపాటు నిర్వహించే జాతర నేపథ్యంలో ఆలయప్రాంగణంలో కొబ్బరికాయల విక్రయాలు, పూజ సామగ్రి, లడ్డు, పులిహోర ప్రసాదం, మరమరాలు, మిఠాయి, ఐస్‌క్రీం తదితరాలను విక్రయించుకునే వారు వేలంలో పాల్గొనాలన్నారు. జిల్లా కేంద్రంలోని కాల్వొడ్డు షాపింగ్‌కాంప్లెక్స్‌పై భాగంలో దేవదాయశాఖ అధికారుల సమక్షంలో బుధవారం ఉదయం 10 గంటలనుంచి వేలంపాటలు ప్రారంభమవుతయన్నారు. వేలంలో పాల్గొనువారు ముందుగా డిపాజిట్ చెల్లించాల్సి ఉంటుందని చైర్మన్ పర్సా పట్టాభిరామారావు, కార్యనిర్వహణాధికారి ఎన్.వెంకట్రావ్ అన్నారు.

రైలు వంతెనకింద మృతశిశువు

ఖమ్మం క్రైం: అప్పుడే పుట్టిన శిశువు మృతదేహాన్ని ఖమ్మం రైల్వే పోలీసులు మంగళవారం రైల్వేస్టేషన్ సమీపంలోని వంతెన కింద కన్గొన్నారు. ఎర్రటి గుడ్డలో చుట్టిన మృతశిశువును రైలునుంచి కానీ వంతెనపై నుంచి పడేసి ఉంటారని భావిస్తున్నారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని, దర్యాప్తు చేస్తున్నారు.

ఏడులోగా ఎస్సీ, ఎస్టీ బాలికల వివరాలు పంపండి : డీఈవో

ఖమ్మం ఎడ్యుకేషన్: జిల్లాలోని ప్రభుత్వ, ఎయిడెడ్, కస్తూర్బాగాంధీ బాలికల (కేజీబీవీ) పాఠశాలలో చదువుతున్న ఎస్సీ, ఎస్టీ బాలికల వివరాలను ఈ నెల ఏడోతేదీలోగా నమోదుచేసి పంపాలని డీఈవో విజయలక్ష్మీబాయి మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అన్ని ఉన్నత పాఠశాలల్లో వారి వివరాలను ప్రత్యేక ఫోల్డర్ ద్వారా అందజేయాలన్నారు.

చదువులే.. ఆటలు లేనట్టేనా..?

'3ఆర్' ప్రోగ్రాంతో క్రీడాకారుల ఆందోళన

ఖమ్మం స్పోర్ట్స్: విద్యార్థులకు చదువుతోపాటు ఆటలూ ముఖ్యమే. ఏ పాఠశాలలోనైనా, సర్దార్‌పటేల్ స్టేడియంలోనైనా క్రీడాపోటీలు ప్రాంభించిన అనంతరం.. ఏ వక్త ప్రసంగంలోనూ క్రీడలద్వారా శారీకరక, మానసిక ఉల్లాసంతోపాటు స్నేహసంబంధాలు పెంపొందుతాయనే మాట తప్పనిసరిగా ఉంటుంది. కానీ తాజాపరిస్థితి ఇందుకు భిన్నంగా ఉండనుంది. రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల ఒకటోతేదీ నుంచి చదువులో వెనుకబడిన విద్యార్థుల కోసం ప్రత్యేకంగా '3ఆర్' ప్రోగ్రాంను ప్రవేశపెట్టింది. ఈ ప్రోగ్రాంలో రీడింగ్, రైటింగ్, రెడినెస్(సంసిద్ధత) విధానంతో తెలుగు, ఇంగ్లిష్, మ్యాథ్స్ అంశాలను 60 పనిదినాల్లో (రెండునెలలు)విద్యార్థులకు ప్రత్యేక తరగతుల ద్వారా నేర్పించాలి. ఓ వైపు స్కూల్‌గేమ్స్ ఫెడరేషన్(పాఠశాల క్రీడాసమాఖ్య) మండల, జోన్, జిల్లాస్థాయి క్రీడాపోటీలషెడ్యూల్ ఇప్పటికే విడుదలైంది.

● విద్యార్థులకు '3ఆర్' ప్రోగ్రాంలో భాగంగా పాఠశాలలో 6వ పీరియడ్‌నుంచి 8వ పీరియడ్‌వరకు కేటాయించడంతో విద్యార్థులు ఆటలు ఆడుకోవడానికి సమయం లేకుండాపోయిందని పీఈటీలు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. దీంతో వ్యాయామ ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు ఘర్షణపడుతున్నారు. 60రోజులపాటు పాఠశాలల్లో క్రీడలులేవని హెచ్‌ఎంలు చెబుతుండటంతో.. పాఠశాల క్రీడలకు క్రీడాకారులను ఎలా సిద్ధంచేయాలనే సంశయంలో వ్యాయామ ఉపాధ్యాయులున్నారు. ఈ విషయంపై జిల్లా అధికారులు దృష్టిసారించి, ప్రత్యేకంగా ఆటలు ఆడించేందుకు చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.

జిల్లా ప్రభుత్వపరీక్షల అసిస్టెంట్ కమిషనర్‌కు ఉద్యోగోన్నతి డిప్యూటీ కమిషనర్‌గా ఉత్తర్వులు జారీ



శ్రీనివాసరావు

ఖమ్మం ఎడ్యుకేషన్: జిల్లా ప్రభుత్వ పరీక్షల అసిస్టెంట్ కమిషనర్‌గా పనిచేస్తున్న కే.శ్రీనివాసరావుకు ఉద్యోగోన్నతి లభించింది. హైదరాబాద్ విద్యాశాఖ డైరెక్టరేట్ ఆఫ్ జనరల్ కార్యాలయంలో డిప్యూటీ కమిషనర్‌గా నియమిస్తూ.. మంగళవారం ఉత్తర్వులు అందాయి. శ్రీనివాసరావు సుదీర్ఘకాలం జిల్లాలో ప్రభుత్వపరీక్షల అసిస్టెంట్ కమిషనర్‌గా పనిచేసి, అందరి మన్నల్ని పొందారు. శ్రీనివాసరావు మృదుస్వభావిగా ఉంటూ.. పరీక్షలను సమర్థంగా నిర్వహించి అందరిలోనూ మంచి పేరు సంపాదించుకున్నారు.

విలీన కార్మికులు భయాందోళలను గురికావొద్దు

సత్తుపల్లి రూరల్: కోర్టు కేసువిషయంలో ఏ పార్టీపై కూడా అభియోగాలు మోపటం సరికాదని, విలీనమైన కార్మికులు భయాందోళలనకు గురికావొద్దని టీఎస్ఈఈ యూనియన్ సత్తుపల్లి డివిజన్ అధ్యక్షుడు తగరం వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం విద్యుత్ శాఖ కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. ఈసందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ 2016 డిసెంబర్‌లో 18-1 సెక్షన్ కింద, ఇండస్ట్రియల్ డిస్ట్రిబ్యూట్ యాక్ట్ - 1947 ప్రకారం టీఈటీయూఎఫ్ చేసుకున్న ఒప్పందం ప్రకారం 21వేల మంది కార్మికులను సంస్థలో విలీనం చేసుకున్నారన్నారు.

ఏబీవీపీ ఆధ్వర్యంలో విద్యార్థుల ధర్నా

సత్తుపల్లి రూరల్: సత్తుపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నెలకొన్న సమస్యల పరిష్కారం కోసం అఖిల భారత విద్యార్థి పరిషత్(ఏబీవీపీ) ఆధ్వర్యంలో కళాశాల విద్యార్థులు స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి, కార్యాలయం ఎదుట ధర్నాకు దిగారు. అనంతరం సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని తహసీల్దార్ దొడ్డే పుల్లయ్యకు అందజేశారు. ఈ సందర్భంగా ఏబీవీపీ జిల్లా కన్వీనర్ బొమ్మగాని నవీన్ మాట్లాడుతూ టీఆర్ఎస్ ఇచ్చిన మాట ప్రకారం రాష్ట్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలుచేయాలని, ఇంటర్మీడియట్ అడ్మిషన్లను ఆన్‌లైన్‌లో ప్రవేశపెట్టాలని, పెండింగ్‌లో ఉన్న రూ.4300కోట్ల ఉపకార వేతనాలు తక్షణమే విడుదల చేయాలని, ఎస్సీ, ఎస్టీ, బీసీ హాస్టళ్లలో సమస్యలు పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో కన్వీనర్ రాజు, శ్రీనాథ్, గోపి, రాజ్ కుమార్, ఎమ్.పవన్‌కుమార్, జయరాజు, నరసింహారావు, దుర్గాప్రసాద్, ఆనంద్, సాంబశివ, రఘుకష్ణ, నాగరత్నం బాబు, ప్రశాంత్, రమేష్, వెంకటేష్, గణేష్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

మిట్టపల్లిలో మధ్యాహ్నభోజనం బంద్

తల్లాడ: తల్లాడ మండలం మిట్టపల్లి జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలలో మధ్యాహ్న భోజనం తయారుచేసే నిర్వాహలు బిల్లులు రావడం లేదనే కారణంతో వంట చేయకపోవడంతో మధ్యాహ్నభోజనం మంగళవారం బంద్‌అయింది. దీంతో పాఠశాలలో చదివే విద్యార్థులు ఇళ్లకు వెళ్లి మధ్యాహ్నభోజనం చేయాల్సి వచ్చింది. ఉన్నతపాఠశాలలో సుమారు 115మంది విద్యార్థులు ఉన్నారు. మధ్యాహ్నభోజనం నిర్వహణ విషయంలో కొన్నేళ్లుగా ఏజెన్సీల మధ్య వివాదం నెలకొంది. ఈనేపథ్యంలో పాఠశాల పునఃప్రారంభమైన నాటి నుంచి మధ్యాహ్నభోజనం తయారుచేస్తున్న ఏజెన్సీ నిర్వాహకులు రెండు నెలలుగా తమకు బిల్లులు రాలేదనే కారణంతో ఆకస్మికంగా మధ్యాహ్నభోజనం తయారీని నిలిపివేశారు. వంటగదికి తాళాలు వేసుకొని వెళ్లటంతో వంటపాత్రలు లేక మధ్యాహ్నభోజనం తయారుచేయలేదు. దీంతో విద్యార్థులు మధ్యాహ్నభోజనంకోసం ఇంటిబాట పట్టాల్సి వచ్చింది. ఈవిషయమై పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కె.రాధాకృష్ణ, తహసీల్దార్ జి.శిరీష, ఎంఈవో ఎన్.దామోదర్‌ప్రసాద్‌కు ఫిర్యాదు చేశారు.

అసంఘటిత కార్మికులకు చట్టం చేయాలి

హమాలీ మిల్లు వర్కర్ల యూనియన్ జిల్లా అధ్యక్షుడు రామారావు

తల్లాడ: వివిధ రంగాల్లో పనిచేస్తున్న కార్మికులకు సమగ్ర చట్టం చేయాలని, సంక్షేమ బోర్డును ఏర్పాటుచేసి నిధులు కేటాయించాలని హమాలీ అండ్ మిల్లు వర్కర్స్ యూనియన్ ఐఎఫ్‌టీయూ అనుబంధం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎ.రామారావు, డి.శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. మంగళవారం తల్లాడలో జరిగిన కార్యవర్గసమావేశంలో వారు మాట్లాడుతూ అసంఘటితరంగంలో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతన చట్టాలు, సంక్షేమబోర్డులు ఏర్పాటుచేయటంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయన్నారు. భవన నిర్మాణ కార్మికుల వలే అసంఘటితరంగ కార్మికులకు సంక్షేమ బోర్డులు ఏర్పాటుచేయాలని డిమాండ్ చేస్తూ ఒకటోతేదీ నుంచి పదోతేదీ వరకు జిల్లావ్యాప్తంగా మండల కేంద్రాల్లో ప్రదర్శనలు, తహసీల్దార్ కార్యాలయాల ఎదుట ధర్నాలు నిర్వహించటం జరుగుతుందని వారు పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఐఎఫ్‌టీయూ నాయకులు నాగూల్‌మీరా, వెంకన్న, నాగేశ్వరరావు, శ్రీను, రవి, రమణ, సుధాకర్, సత్యం, సైదులు, రామకృష్ణ, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

పుట్టిన బిడ్డకు ముర్రుపాలు పట్టించాలి

తల్లిపాల వారోత్సవాలు ప్రారంభం



గుడిపాడు రోడ్డులో తల్లిపాల వారోత్సవాల ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

సత్తుపల్లి రూరల్: అప్పుడే పుట్టిన బిడ్డకు ముర్రుపాలు పట్టించడం ఎంతో ఆరోగ్యకరమని సత్తుపల్లి సీడీపీవో కొండమ్మ అన్నారు. తల్లిపాల వారోత్సవాల సందర్భంగా మంగళవారం పట్టణంలోని గుడిపాడు రోడ్డు, వెంగళరావునగర్‌లలోని అంగన్‌వాడీ కేంద్రాలలో తల్లిపాల వారోత్సవాలను సత్తుపల్లి నగరపంచాయతీ ఛైర్‌పర్సన్ దొడ్డాకుల స్వాతి గోపాలరావు, కొండమ్మ ప్రారంభించారు. ఈసందర్భంగా సెక్టార్ సూపర్‌వైజర్ ఇందిర ఆధ్వర్యంలో పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం జరిగిన సమావేశంలో సీడీపీవో కొండమ్మ మాట్లాడుతూ అగస్టు ఒకటి నుంచి ఏడో తేదీ వరకు తల్లిపాల వారోత్సవాలు నిర్వహిస్తామన్నారు. ఐసీడీఎస్ ఆధ్వర్యంలో అంగన్‌వాడీ కేంద్రాల పరిధిలో గ్రామస్థాయిలో తల్లిపాల ప్రాముఖ్యతపై విస్తృతంగా ప్రచారం చేయడమే కాక మహిళల్లో అవగాహన కల్పిస్తామన్నారు. వారోత్సవాలలో అంగన్‌వాడీ కార్యకర్తలు, సూపర్‌వైజర్లు, మహిళా అధికారులు తల్లిపాల ప్రాముఖ్యతపై మహిళల్లో చైతన్యం కల్పిస్తారని వివరించారు. ఈకార్యాక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు రాణి, సుజాత, సంధ్య, రజిని, విజయమ్మ, వెంకటమ్మ, సత్యవతి, ఉదయశ్రీ పాల్గొన్నారు.

పెనుబల్లిలో: తల్లిపాలు బిడ్డకు ఇవ్వడం వలన తల్లిపిల్లలకు కలిగే ప్రయోజనాలను తల్లులు తెలుసుకోవాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ఎం.మహాలక్ష్మి తెలిపారు. ఐసీడీఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న తల్లిపాల వారోత్సవాల కార్యక్రమాన్ని ఆమె మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అప్పుడే పుట్టిన బిడ్డకు గంటలోపులో తల్లిపాలు ఇవ్వడం వల్ల పిల్లలు సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఎదుగుతారని అన్నారు. పిల్లలకు పాలు ఇవ్వడం వల్ల తల్లులు కూడా ఆరోగ్య సమస్యలు లేకుండా ఉంటారని ఆమె తెలిపారు. తల్లులందరూ పిల్లలకు పాలు ఇవ్వాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో పెనుబల్లి 8వ కేంద్రం టీచర్ విజయశాంతి తల్లులు, పిల్లలు పాల్గొన్నారు.

మొక్కలు నాటిన పర్యాటక అధికారులు



కల్లూరు, తల్లాడలో మొక్కలు నాటుతున్న అధికారులు, ప్రజాప్రతినిధులు

కల్లూరు: కల్లూరు పట్టణంలోని తిరువూరు క్రాస్‌రోడ్డు సమీపంలోని టూరిజం శాఖకు సంబంధించిన స్థలంలో హరితహార కార్యక్రమంలో భాగంగా మంగళవారం టూరిజం శాఖకు సంబంధించిన అధికారులు, సిబ్బంది మొక్కలు నాటారు. మండంలోని ముగ్గు వెంకటాపరం, నారాయణపురం గ్రామాల్లో మంగళవారం అధికారులు, సిబ్బంది మొక్కలు నాటారు. కల్లూరు మండలపరిధిలోని గ్రామాల్లో అయిదువేల మొక్కలు నాటినట్టు మండలపరిషత్ అధికారి శివకుమారి తెలిపారు. ఈకార్యక్రమంలో తహసీల్దార్ డి.నాగుబాయి, ఐకేపీ ఏపీఎం కల్పన, ఈజీఎస్ ఏపీవో హేమమాలిని, టూరింజం శాఖ సూపర్‌వైజర్ ఎస్‌కె రషీద్, కల్లూరు మండల ముస్లిం కమిటీ అధ్యక్షుడు సయ్యద్ అలీ, ఈజీఎస్ ఫీల్డ్ అసిస్టెంట్లు, గ్రామస్థులు పాల్గొన్నారు.

నారాయణపురంలో మొక్కల పంపిణీ

తల్లాడ: తల్లాడ మండలం నారాయణపురం గ్రామంలో మంగళవారం మొక్కలు పంపిణీ చేశారు. హరితహారం కార్యక్రమంలో భాగంగా ఎంపీపీ సరికొండ లక్ష్మీ పద్మావతి, జడ్పీటీసీ సభ్యురాలు మూకర ప్రసాద్, సర్పంచ్ కోట అరుణ మొక్కలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి శర్మ, ఎంపీడీవో శిరీష, ఈవోఆర్డీ సుందర్‌రెడ్డి, ఈవో సత్యనారాయణ పాల్గొన్నారు.

తాగునీటి పైప్‌లైన్ లీక్.. నీరంతా వృథా..



పైప్‌లైన్ లీకై వృథాగా పోతున్న నీరు

కల్లూరు: కల్లూరు పట్టణ శివారులోని ఖాన్‌ఖాన్‌పేట గ్రామంలో రాష్ట్రీయరహదారి పక్కన తాగునీటి సరఫరా పైప్‌లైన్ లీకవుతోంది. వారంరోజులనుంచి పైప్‌లైన్ లీక్‌వల్ల తాగునీరు కలుషితం అవుదోంది. లీకవుతున్న ప్రదేశం వరద కాలువను తలపిస్తోంది. ఈ ప్రదేశంలోనే ఆర్‌డబ్ల్యూఎస్, గ్రామపంచాయతీ పైప్‌లైన్ ద్వారా గ్రామప్రజలకు తాగునీరు సరఫరా అవుతోంది. ప్రధాన రహదారి పక్కనే తాగునీరు లీకవుతున్నప్పటికీ అధికారులు పట్టించుకోకపోవడం వారి నిర్లక్ష్యానికి నిదర్శనం. తాగునీరు రాష్ట్రీయ రహదారి పక్కన లీకవడంవల్ల ఆర్‌అండ్‌బీ శాఖకు సంబంధించిన సిబ్బంది నీటిని పక్కనే ఉన్న డ్రెయిన్‌లోనికి మళ్లించారు. ఇప్పటికైనా సంబంధిత శాఖాధికారులు వెంటనే స్పందించి లీకేజ్‌కు మరమ్మతులు చేయాలని పలువురు కోరుతున్నారు.

ప్రభుత్వ సంక్షేమ పథకాలను వినియోగించుకోవాలి



బాలరాజును సన్మానిస్తున్న ఏఐసీసీ సభ్యులు

కల్లూరు: తెలంగాణ రాష్ట్రప్రభుత్వం క్రైస్తవుల సంక్షేమానికి చేపడుతున్న సంక్షేమ పథకాలను వినియోగించుకోవాలని ఆలిండియా క్రిస్టియన్ కౌన్సిల్ రాష్ట్ర కార్యదర్శి పి.ఎనోష్‌కుమార్ కోరారు. కల్లూరులోని శాంతినగర్‌లో మంగళవారం ఇమానియల్ బాప్టిస్టు చర్చి ప్రాంగణంలో మండల సమావేశం జరిగింది. ఈసందర్భంగా ఎనోష్‌కుమార్‌తోపాటుగా జిల్లా అధ్యక్షుడు జె.జర్మియా బాబు ప్రసంగించారు. సెమీ క్రిస్మస్ వేడుకలను జిల్లావ్యాప్తంగా అత్యంత ఘనంగా నిర్వహించుకోవాలన్నారు. రష్యా పర్యటనను ముగించుకొని విచ్చేసిన ఏఐసీసీ జిల్లా కార్యదర్శి ధర్నాసి బాలరాజును ఈసందర్భంగా ఏఐసీసీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో ఫెయిర్‌సెల్ జిల్లా అధ్యక్షుడు నిర్మలకుమార్, పబ్లిసిటీ సెల్ అధ్యక్షుడు దాసరి శ్రీనివాసరావు,మీడియా సెల్ అధ్యక్షుడు డేవిడ్‌రాజు, ఏఐసీసీ మండల అధ్యక్షుడు పి.సంజీవరావు, ప్రధాన కార్యదర్శి దయాకర్, కోశాధికారి జాన్‌పరం జ్యోతి, సుధాకర్ పాల్గొన్నారు.

సినిమాలు

సత్తుపల్లి

● శ్రీనివాస	గౌతమ్‌నంద
● శ్రీబాలాజీ	ఫిదా
● సాయి బాలాజీ	దండుపాళ్యం-2
శ్రీకృష్ణ	వైశాఖం

రెవెన్యూ రికార్డుల్లో తప్పులు లేకుండా చూసుకోవాలి

● ఆర్డీవో పూర్ణచందర్‌రావు

ముదిగొండ: రెవెన్యూ రికార్డుల్లో తప్పులు లేకుండా చూడాలని ఖమ్మం ఆర్డీవో పూర్ణచందర్‌రావు అన్నారు. మంగళవారం స్థానిక రెవెన్యూ కార్యాలయాన్ని ఆయన తనిఖీ చేశారు. ఈసందర్భంగా రికార్డులను పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ రెవెన్యూ రికార్డుల ప్రక్షాళనలో భాగంగా వెంకటాపురం గ్రామానికి చెందిన రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించి వాటిని ఎలా పరిష్కరించాలో తహసీల్దార్‌కు, రెవెన్యూ సిబ్బంది పలు సూచనలు చేశారు. 1బీలో ఉన్న భూమి రిజిస్టర్లలో అలాగే ఉండాలని.. రీసర్వేలో భాగంగా ఐదురకాల పద్ధతులు ఉన్నాయని తెలిపారు. ఒకటి కోర్టు పరిష్కారం, రెండోది వారసత్వం, సాదాబైనామా అయితే సాదాబైనామా, రిజిస్ట్రేషన్ భూములు, చనిపోయిన వారి 1బీలోని భూమి వేరేవారి పేరుమారినప్పుడు ఎలా మారిందో రికార్డుల్లో నమోదు చేయాలని సూచించారు. ఒకవేళ ఖాతా నెంబర్ రద్దుచేయాల్సి వస్తే పూర్తిస్థాయిలో పరిశీలించిన తర్వాతే రద్దుచేయాలన్నారు. ఐదెకరాల్లోపు మాత్రమే పరిశీలించి సాదాబైనామా చేయాలని, ఎక్కడా తప్పులు దొర్లకుండా చూడాలన్నారు. ముఖ్యంగా 1బీ కాలమ్ డిజిటల్‌లో ఒకటే పేరు ఉండాలని, భూమి కూడా 1బీలో ఎవరి పేరు ఉంటే క్షేత్రస్థాయిలో కూడా అదే పేరు ఉండేలా చూసుకోవాలన్నారు. రిజిస్ట్రేషన్ చేయించుకున్న వివరాలను కూడా పరిశీలించి రికార్డులను సరిచేయాలన్నారు. ఎక్కడన్నా పొరపాట్లు జరిగితే వెంటనే పరిశీలించి తెలపాలన్నారు. తహసీల్దార్ రమాదేవి, వెంకటాపురం వీఆర్‌వో శ్రీనివాసరావు, డీటీ, వీఆర్‌వోలు పాల్గొన్నారు. సీపీఎం మండల సహాయ కార్యదర్శి బంకా మల్లయ్య ఆర్డీవోకు కట్టకూరు దారి వివాదాన్ని లిఖిత పూర్వకంగా గ్రామస్థులతో కలిసి వినతిపత్రం అందజేశారు.


రికార్డులను పరిశీలిస్తున్న ఆర్డీవో పూర్ణచందర్‌రావు

సమస్యలు పరిష్కరించాలని కోరుతూ విద్యార్థుల ధర్నా

ఏన్కూరు: మండలంలోని పాఠశాలలు, కళాశాలలు, హాస్టళ్లలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో మంగళవారం ప్రదర్శన, ధర్నా కార్యక్రమాలు జరిగాయి. కళాశాల విద్యార్థులకు మధ్యాహ్నభోజనం వెంటనే ఏర్పాటుచేయాలని, గురుకుల పాఠశాలలో రెగ్యులర్ ఉపాధ్యాయులను నియమించాలని, మెనూ ప్రకారం భోజనం పెట్టాలని విద్యార్థులు ధర్నా చేశారు. అనంతరం రెవెన్యూ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు జమ్మి అశోక్, మండల నాయకులు విశ్వతేజ, గణేష్, సాయికిరణ్, కల్పన పాల్గొన్నారు.



ధర్నా చేస్తున్న విద్యార్థులు

టీఆర్ఎస్వీ బలోపేతానికి కృషిచేయాలి: ఎమ్మెల్యే

వైరా: వైరా నియోజకవర్గంలో తెలంగాణ రాష్ట్రసమితి విద్యార్థి సంఘం బలోపేతానికి కృషిచేయాలని ఎమ్మెల్యే మదన్‌లాల్ కోరారు. వైరాలోని తన క్యాంపు కార్యాలయంలో మంగళవారం జరిగిన టీఆర్ఎస్వీ సమావేశంలో ఆయన మాట్లాడారు. పలు కళాశాలలకు చెందిన విద్యార్థులు ఎమ్మెల్యే సమక్షంలో టీఆర్ఎస్వీలో చేరారు. టీఆర్ఎస్ అనుబంధ సంఘమైన విద్యార్థిసంఘం కూడా పటిష్టంగా ఉండాలన్నారు. సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలు, విద్యాభివృద్ధికి చేస్తున్న కృషిని ప్రజల్లోకి విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. ఈకార్యక్రమంలో విద్యార్థి సంఘం నాయకులు శనగ ప్రమోద్‌కుమార్, కాకాటి వినోద్ కుమార్, సురేష్, నరేంద్ర, నరేష్, శ్రీకాంత్, హరీష్, రామకృష్ణ పాల్గొన్నారు.

వైరా, కొణిజర్ల మండలాల్లోని తొమ్మిది మందికి రూ.1.36లక్షల సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు.


సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే

సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్ పంపిణీ

కారేపల్లి: మండలపరిధిలోని కమలాపురం గ్రామానికి చెందిన శ్యామలాంబ అనే మహిళకు మంగళవారం సీఎం రిలీఫ్ ఫండ్ కింద మంజూరైన రూ.24వేల చెక్‌ను జడ్పీటీసీ సభ్యుడు ఉన్నం వీరేందర్, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రావురి శ్రీనివాస్‌రావు బాధిత కుటుంబసభ్యులకు చెక్‌ను అందచేశారు. ఈకార్యక్రమంలో గంగరబోయిన మురళి, సోమందుల నాగరాజు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

ప్రభుత్వ కార్యక్రమాలు ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ప్రణాళిక

కొణిజర్ల: ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకువెళ్లేందుకు ప్రణాళిక సిద్ధం చేస్తున్నట్టు టీఆర్ఎస్ జిల్లా నాయకులు బొర్రా రాజశేఖర్, పోట్ల శ్రీను, వైరా మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ రాయల పుల్లయ్య తెలిపారు. మంగళవారం జరిగిన సమావేశంలో వారు మాట్లాడారు. మండలకేంద్రం కొణిజర్లలో నాలుగున టీఆర్ఎస్ మండల కార్యాలయాన్ని ఎంపీ పొంగులేటి క్యాంపు కార్యాలయం ఇన్‌చార్జ్ దయాకర్‌రెడ్డిచేత ప్రారంభించనున్నట్టు తెలిపారు. ఈకార్యక్రమంలో మండలపరిష్ ఉపాధ్యక్షుడు తాళ్లూరి చిన్నపుల్లయ్య, ఏఎంసీ డైరక్టర్లు కోసూరి శ్రీను పాల్గొన్నారు.


మాట్లాడుతున్న రాజశేఖర్

మత్తుపదార్థాలకు దూరంగా ఉండాలి

డ్రగ్స్ వాడినా, అమ్మినా కఠిన చర్యలు: జిల్లా ప్రొబిషన్‌అండ్ ఎక్సైజ్ అధికారి సోమిరెడ్డి

మధిర: యువత ప్రమాదభరితమైన డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని జిల్లా ప్రొబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి వి.సోమిరెడ్డి సూచించారు. మంగళవారం స్థానిక సుశీల బీఈడీ కళాశాలలో ఎక్సైజ్ సీఐ కె.నాగేశ్వరరావు ఆధ్వర్యంలో డ్రగ్స్ వాడకం వల్ల కలిగే దుష్పరిణామాలు, సమాజంపై వాటి ప్రభావం అనే అంశంపై సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో జిల్లా అధికారి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ డ్రగ్స్ వినియోగించటం, అమ్మటం చట్టరీత్యా నేరమని, చట్టపరంగా కఠిన చర్యలు ఉంటాయని తెలిపారు. డ్రగ్స్‌కు యువకులు ఆకర్షితులు కాకుండా క్రమశిక్షణతో ఉండాలని సూచించారు. ముఖ్యంగా బీఈడీ కోర్సు చేస్తున్న భావి ఉపాధ్యాయులు ఇటువంటి మత్తుపదార్థాలకు దూరంగా ఉండి ఆదర్శంగా నిలవాలని కోరారు. తల్లిదండ్రులు మీమీద పెట్టుకున్న ఆశలను వమ్ము చేయకుండా మంచి అలవాట్లతో ఉన్నతంగా ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సీఐ కె.నాగేశ్వరరావు, ఎస్ఐ వి.కిషన్‌రావు, ప్రిన్సిపాల్ అశోక్, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.



అవగాహన సదస్సులో మాట్లాడుతున్న సోమిరెడ్డి, హాజరైన విద్యార్థులు

మృత్యువుతో పోరాడి ఓడిన వీరరాఘవయ్య

118 రోజులపాటు అపస్మారక స్థితిలో ఉండి మృతి

తల్లాడ: రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి 118రోజులపాటు మృత్యువుతో పోరాడిన రైతు మృతిచెందాడు. తల్లాడ మండలం మల్లవరం గ్రామానికి చెందిన కుప్పాల వీరరాఘవయ్య(35) మంగళవారం తుదిశ్వాస విడిచాడు. ఈఏడాది ఏప్రిల్ 5వతేదీన తల్లాడ మండలం అన్నారుగూడెం వద్దనున్న కోల్డ్‌స్టోరేజీ వద్దకు మిర్చి తరలిస్తున్న ట్రాక్టర్‌ను లారీ ఢీకొన్న ప్రమాదంలో మల్లవరానికి చెందిన ట్రాక్టర్ యజమాని చెరుకూరి రామారావు అక్కడికక్కడే మృతిచెందగా వీరరాఘవయ్య తీవ్రంగా గాయపడ్డాడు. అపస్మారక స్థితిలో ఉన్న వీరరాఘవయ్యను చికిత్స కోసం ఖమ్మంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చేర్చారు. అప్పటినుంచి మృత్యువుతో పోరాడుతున్న వీరరాఘవయ్య మంగళవారం మృతిచెందాడు. వీరరాఘవయ్యకు భార్య, ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. వీరరాఘవయ్య భార్య వెంకటనర్సమ్మ కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతోంది. కుటుంబాన్ని పోషించే వీరరాఘవయ్య మృతిచెందటంతోపాటు భార్య అనారోగ్యంపాలుకావడంతో కుటుంబం పరిస్థితి దయనీయంగా మారింది. వీరరాఘవయ్య మృతదేహాన్ని వందలాదిమంది ప్రజలు సందర్శించి నివాళులర్పించారు.


వీరరాఘవయ్య (ఫైల్) ఫొటో

బీజేపీ పాలిత రాష్ట్రాల్లోనే రైతు ఆత్మహత్యలు అధికం

సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు పోతినేని సుదర్శన్

బోనకల్: బీజేపీ పాలిత రాష్ట్రాలలోనే రైతు ఆత్మహత్యలు అధికంగా ఉన్నాయని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గసభ్యుడు పోతినేని సుదర్శన్ ఆరోపించారు. స్థానిక సీపీఎం కార్యాలయంలో మంగళవారం జరిగిన ఆ పార్టీ జిల్లా, టౌన్, మండలాల కార్యదర్శివర్గ సమావేశంలో ఆయన ప్రసంగించారు. గతేడాది దేశవ్యాప్తంగా 4291 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకోగా బీజేపీ పాలిత రాష్ట్రాలలో ఇవి ఎక్కువగా ఉన్నాయని విమర్శించారు. బీజేపీ గోరక్షక దళాల పేరుతో అమాయకులపై దాడులు చేయిస్తోందని వాపోయారు. ఆర్ఎస్ఎస్, బీజేపీ సీపీఎంను బలహీనపరిచే విధంగా చూస్తున్నప్పటికీ వాటి ప్రయత్నాలు ఎప్పటికీ ఫలించవన్నారు. జిల్లాలో 2.50 లక్షల సాగర్ ఆయకట్టు భూమి ఉండగా స్పష్టమైన నీటి కేటాయింపులు జరపకుండా భక్తరామాదాసు ప్రాజెక్టును నిర్మించారని విమర్శించారు. నేరెళ్ల గ్రామంలో పోలీసులు అమాయకులైన బీసీ, దళితులను చిత్రహింసలకు గురిచేయడం దారుణమన్నారు. మియాపూర్ భూ అక్రమణలలో టీఆర్ఎస్ పెద్దల హస్తం ఉందని ఆరోపించారు. ఈసమావేశంలో సీపీఎం నాయకులు ఎర్రా శ్రీకాంత్, పొన్నం వెంకటేశ్వరావు, బత్తుల లెనిన్, సామినేని రామారావు, దొండపాటి నాగేశ్వరావు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న పోతినేని సుదర్శన్

'పేద విద్యార్థులకు చేయూతనివ్వడమే బీవీకే లక్ష్యం'

బోనకల్: పేద విద్యార్థులకు చేయూతనివ్వడమే బోడేపుడి విజ్ఞాన కేంద్రం లక్ష్యమని బీవీకే సహాయ కార్యదర్శి పొన్నం వెంకటేశ్వరావు తెలిపారు. మండలంలోని గోవిందాపురం(ఎల్) ఉన్నత పాఠశాలలో మంగళవారం బీవీకే, అంకుర విద్యా వికాసం సంయుక్తంగా విద్యార్థులకు ఆయన నోటు పుస్తకాలను పంపిణీచేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో ఆర్థిక స్థోమత లేని విద్యార్థులు పలు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. వారికోసం దాతలు బీవీకే, అంకుర విద్యా వికాస కేంద్రాల ఆధ్వర్యంలో చేయూత కార్యక్రమాలు నిర్వహిస్తున్నారన్నారు. ఈకార్యక్రమంలో హెచ్ఎం చలపతిరావు, ఎస్ఎంసీ చైర్మన్ తమ్మారపు లక్ష్మణ్, సొసైటీ చైర్మన్ ఉమ్మినేని కోటయ్య, లక్ష్మీనర్సయ్య, శ్రీనివాసరావు, రాంచందర్, లక్ష్మి పాల్గొన్నారు.

రెండు లారీలు ఢీ: క్లీనర్ మృతి

పెనుబల్లి: తల్లాడ, దేవరపల్లి రహదారి పరిధిలో టేకులపల్లి గ్రామ సమీపంలో ఎదురెదురుగా వస్తున్న రెండు లారీలు ఢీ కొనడంతో లారీ క్లీనర్ అక్కడిక్కడే మృతి చెందిన సంఘటన సోమవారం జరిగింది. వీఎం.బంజరు ఎస్సై నరేష్ తెలిపపిన వివరాలప్రకారం.. నల్లగొండ జిల్లా గణేష్‌పాడు నుంచి విశాఖపట్నానికి సిమెంట్ లోడుతో వెళుతున్న లారీ ఎదురుగా వస్తున్న మరో లారీని ఢీకొనడంతో గుంటూరు జిల్లా మాచర్లకు చెందిన మహంకాళి నాగేంద్రబాబు(20) అక్కడిక్కడే మృతి చెందాడు. కల్లూరు వరకు డ్రైవర్ శ్రీహరి వాహనాన్ని నడిపాడు. అనంతరం క్లీనర్ నాగేంద్రబాబుకు అప్పగించాడు. లారీ టేకులపల్లి గ్రామ సమీపంలోకి రాగానే నాగేందబ్రాబు అదుపు చేయలేక ఎదురుగా వస్తున్న మరో లారీని ఢీకొట్టాడు. నాగేంద్రబాబు అక్కడికక్కడే మృతిచెందినట్టు ఎస్సై నరేష్ తెలిపారు. నిర్లక్ష్యంగా లారీ నడిపిన నాగేంద్రబాబు పై, లారీ నడిపేందరుకు ఇచ్చిన డ్రైవర్ శ్రీహరి పైనా కేసే నమోదు చేసినట్టు తెలలిపారు.

ఆటోల ఢీ: పలువురికి గాయాలు

సత్తుపల్లి రూరల్: సత్తుపల్లి పట్టణంలోని సిద్దారం రోడ్డులో రెండు ఆటోలు ఢీకొని మంగళవారం పలువురికి గాయాలయ్యాయి. వివరాలు ఇలా ఉన్నాయి. సదాశివునిపాలెం నుంచి సత్తుపల్లికి వస్తున్న ఆటోను, సత్తుపల్లి నుంచి సదాశివునిపాలెం వెళ్తున్న మరో ఆటోను పట్టణంలోని సిద్దారం రోడ్డు వాటర్‌ప్లాంట్ వద్ద ఎదురెదురుగా ఢీకొనడంతో ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో రెండు ఆటోల్లో ప్రయాణిస్తున్న వారికి గాయాలు కాగా, వారిని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

బరితెగింపు!

● వేళ్లూనుకున్న రుణమాయ ● పలు బ్యాంకుల్లో అక్రమాల ఆనవాళ్లు
● సత్తుపల్లి 'ఐవోబీ' ఉదంతంతో కదిలిన డొంక

సత్తుపల్లి: నకిలీ పాస్‌పుస్తకాలు, ఫోర్జరీ డాక్యుమెంట్లతో రుణాలు పొందిన వ్యవహారం... ఇప్పటిది కాదని... గతం నుంచే ఈ కుంభోకోణం సాగుతోందని తెలుస్తోంది. దీనిపై గతంలోనే కొందరు ఆధారాలతో సహా ఫిర్యాదు చేసినా ఎవరూ పట్టించుకోకపోవడంతో అక్రమార్కులు మరింత బరితెగించారని అర్థమవుతోంది. ఫలితంగా రుణమాయ విస్తరించి.. రూ.కోట్లకు చేరుకుంది. చివరకు అక్రమార్కులు... అడ్డదారుల్లో రుణం పొందినా ఏమీ కాదన్న ధీమాతో... సొంతంగానే పాస్‌పుస్తకాలు తయారు చేసుకున్నారన్న ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. 2014-15లో వేంసూరు మండలానికి చెందిన కొందరు నకిలీ పాస్‌పుస్తకాలతో రుణాలు తీసుకోవడంతో పాటు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన రుణమాఫీ కూడా పొందారన్న ఫిర్యాదులు ఉన్నాయి. వీటిపై అప్పట్లో అధికారులు సరైన చర్యలు తీసుకొని ఉంటే ఈ పరిస్థితి వచ్చేది కాదని అప్పట్లో ఫిర్యాదుచేసిన వారు అభిప్రాయపడుతున్నారు.

2014లో ఇలా..

వేంసూరు మండలం భీమవరం గ్రామానికి చెందిన నరేంద్ర, మధు, కళావతి, శ్రీను, ప్రవీణ, సత్యనారాయణ, సత్తుపల్లి మండలానికి చెందిన రాజేశ్వరి, ఇందిర, విజయలక్ష్మి, శకుంతల అనే వారి పేర్లతో 2014లో నకిలీ పాస్‌పుస్తకాలతో పలు బ్యాంకుల్లో రుణాలు పొందారని కొందరు రెవెన్యూ జిల్లా, మండల స్థాయి అధికారులకు లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశారు. భీమవరంలో 1385 సర్వేనెంబర్ ఉండగా దానికి బైనెంబర్లు వేసి నకిలీ పట్టాదారు పాస్‌పుస్తకాలు తయారు చేసుకొని తహసీల్దార్, ఆర్డీవో సంతకాలు లేకుండా స్టాంపులు వేసి రుణాలు పొందినట్లు లిఖిత పూర్వకంగా కే.దాసుతో పాటు మరికొందరు ఫిర్యాదు చేశారు. అయినా ఇన్ని ఏళ్లు గడిచినా ఇంత వరకూ ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఫిర్యాదుదారులు అంటున్నారు.

నోటీసులతోనే సరి..

అప్పట్లో లిఖిత పూర్వక ఫిర్యాదులు అందుకున్న అధికారులు విచారణకు అదేశించారు. అప్పట్లో తహసీల్దార్ కూడా విచారణ జరిపి వేంసూరు మండలం భీమవరం గ్రామానికి చెందిన వారి పాస్‌పుస్తకాలు నకలీవని తేల్చారు. ఈ మేరకు నివేదిక కూడా ఇచ్చారు. ఈ క్రమంలో ఆర్డీవో కార్యాలయం నుంచి సదరు వ్యక్తులకు నోటీసులు 10-06-2015న జారీ అయ్యాయి. కానీ ఆ తరు వాత ఏం జరిగిందో కానీ ఇంత వరకూ ఆ కేసు ముం దుకు సాగలేదు.



అక్రమానికి కేంద్రమైన సత్తుపల్లి ఐవోబీ కార్యాలయం

గత నెలలో ఒక కేసు..

సత్తుపల్లి మండలం యాతాలకుంటకు చెందిన పల్లె రామకృష్ణ అనే వ్యక్తి నకిలీ పాస్‌పుస్తకంతో సత్తుపల్లి డీసీసీబీ బ్యాంకులో రుణం కోసం ప్రయత్నించగా అక్కడి మేనేజర్ అనుమానంతో పాస్‌పుస్తకాన్ని పరిశీలన నిమిత్తం సత్తుపల్లి తహసీల్దార్ కార్యాలయానికి పంపారు. ఆ క్రమంలో ఆ పాస్‌పుస్తకం నకిలీదని తేలటంతో గత నెల 9వ తేదీన పల్లె రామకృష్ణపై కేసు నమోదైంది. కానీ అది కేసు వరకే పరిమితం కావటం, దీనిలో ఎవరినీ అరెస్టు చేయకపోవటంతో దీని వెనుక రాజకీయ ఒత్తిడులున్నాయన్న ప్రచారం జరిగింది. సదరు రామకృష్ణ సిండికేట్ బ్యాంకులో కూడా నకిలీ పాస్‌పుస్తకంతో రుణం పొందిన ట్లు అధికారులు పరిశీలనలో బయపడినట్లు తెలిసింది.

అధికారుల వైఫల్యం వల్లే..

వెలుగులోకి వచ్చిన, వస్తున్న నకిలీ పాస్‌పుస్తకాల వ్యవహారం కేసులు, సంఘటనలకు సంబంధించి అధికారుల చిత్తశుద్ధితో ముందుకు సాగకపోవటంతో ప్రస్తు తం సత్తుపల్లి, వేంసూరు మండలాల్లో మరికొందరు అక్రమాలకు తెరతీశారని తెలుస్తోంది. ప్రస్తుతం సిండికేట్ బ్యాంకు, ఐవోబీలో రెండింటిలోనూ అక్రమ పాస్‌పుస్తకాలతో రుణాలు పొందారని తెలుస్తోంది. నకిలీ పాస్‌పుస్తకాల వ్యవహారంపై అధికారులు ఎప్పటికప్పుడు చట్టపరమైన చర్యలు తీసుకొని ఉంటే ఈ రెండు మండలాల్లో ఇ లాంటి సంఘటన పునరావృతమయ్యేది కాదని పలువు రు అభిప్రాయపడుతున్నారు. అధికారులు ఉదాసీనత వల్లే ఈ దుస్థితి దాపురించిందని ఆరోపిస్తున్నారు.

ఇతర బ్యాంకుల్లోనూ పరిశీలించనున్న అధికారులు..

రుణమాయ.. వ్యవహారం రోజు రోజుకు జటిలమవుతున్న నేపథ్యంలో... మంగళవారం అధికారులు పరిశీలించిన నాలుగు బ్యాంకుల్లో సిండికేట్ బ్యాంకులో భారీమొత్తంలో అక్రమాలు వెలుగు చూశాయి. దీంతో మరిన్ని బ్యాంకుల్లో పరిశీలనలు జరపనున్నారనే ప్రచారం జరుగుతోంది. ఇతర మం డలాల్లోని బ్యాంకులతో పాటు సత్తుపల్లి పట్టణంలో మిగిలిన బ్యాంకులను కూడా తనిఖీ చేస్తారా? అనేది ప్రశ్నార్థకంగా మారింది. ఇప్పటికే పట్టణంలోని డీసీసీబీలోని డాక్యుమెంట్లు పరిశీలించగా... పంట రుణాలు ఇచ్చే ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలను కూడా పరిగణలోకి తీసుకుంటారా? అనే చర్చ జరుగుతోంది. బ్యాంకుల్లో నకిలీ, ఫోర్జరీ డాక్యుమెంట్లు పెట్టి రుణాలు పొందిన కేసు విచారణకు ప్రత్యేకంగా అధికారులను నియమించటంతో విచారణ ఇతర బ్యాంకులకు కూడా విస్తరించనున్నట్లు సమాచారం. ఇతర బ్యాంకుల్లో కూడా విచారణ జరిపే విషయం మరో రెండు రోజుల్లో తేలనుంది.

రుణాలు చెల్లిస్తున్న అక్రమార్కులు..

కొద్దిరోజులుగా పోలీసులు రంగంలోకి దిగడంతో అక్రమార్కుల్లో దడ మొదలైంది. అక్రమ పాస్‌పుస్తకాల వ్యవహారం నుంచి బయటపడొచ్చని భావిస్తున్న కొందరు.. వ్యవసాయ సీజన్ అయినా రుణాలను తిరిగి చెల్లిస్తున్నట్లు తెలిసింది. కానీ రెండు, మూడు రోజుల నుంచి రుణాలు చెల్లించిన వారి ఫైళ్లను కూడా పరిశీలిస్తామని ఇప్పటికే పోలీసులు ప్రకటించారు. అంతేకాక రుణాలు చెల్లించిన వారికి సంబంధించిన రెవెన్యూ రికార్డులు తిరిగి ఇవ్వవద్దని ఏసీపీ బ్యాంకు అధికారులకు సూచించారు. ఇతర బ్యాంకుల్లో కూడా తనిఖీలు కొనసాగుతాయనే సంకేతాలు కన్పిస్తున్నాయి.

కొనసాగుతున్న విచారణ

రంగంలోకి ప్రత్యేక అధికారుల బృందం
సిండికేట్ బ్యాంకులోనూ బయటపడిన అక్రమాలు

సత్తుపల్లి: సత్తుపల్లి పట్టణంలో వెలుగు చూస్తున్న అక్రమా రుణాల వ్యవహారంలో జిల్లా అధికారులు నియమించిన ప్రత్యేక విచారణ అధి కారుల బృందం మంగళవారం రంగంలోకి దిగారు. పట్టణంలోని మరో నాలుగు బ్యాంకుల్లో డాక్యుమెంట్లు పరిశీలించారు. రెవెన్యూ అధికారుల సహకారంతో సత్తుపల్లిలో ని డీసీసీబీ, ఐడీబీఐ, ఏపీజీవీబీ, సిండికేట్ బ్యాంకుల్లో డాక్యుమెం ట్లు పరిశీలించారు. ఈ సందర్భంగా సిండికేట్ బ్యాంకు ల్లో అక్రమ డాక్యుమెంట్లలో రుణాలిచ్చిన వ్యవహారం తాజా గా వెలుగులోకి వచ్చింది. డీసీసీబీలో 232 ఫైళ్లు పరిశీలించ గా మొత్తం సక్రమంగానే ఉన్నాయి. ఏపీజీవీబీలో 27 ఫైళ్లు పరిశీలించగా సక్రమంగానే ఉన్నాయి. ఐడీబీఐలో 60కిగాను రెండు పాస్‌పుస్తకాలు అనుమానంగా ఉండటంతో అధికారులు వీటి పై ఆరా తీస్తున్నారు.

సిండికేట్ బ్యాంకులో భారీగా..

సిండికేట్ బ్యాంకులో గతేడాది ఏప్రిల్ నుంచి ఇచ్చిన మొ త్తం 245 రుణాలకు సంబంధించిన ఫైళ్లను అధికారులు పరిశీలించారు. అనధికారిక సమాచారం మేరకు 127 ఫైళ్లలో నకిలీ, ఫోర్జరీ ఫైళ్లు బయటపడ్డాయి. దీంతో ఐవోబీతో పాటు పట్టణంలో సిండికేట్ బ్యాంకు ద్వారా అక్రమరుణాల పంపిణీ జరిగినట్లు స్పష్టం అయింది. ఐవోబీలో నకిలీ పాస్‌పుస్తకాలతో రుణం పొందిన వ్యక్తులే సిండికేట్ బ్యాంకులో పథకం ప్రకారం రుణాలు పొందినట్లు తెలిసింది. ఒక్కో వ్యక్తి రెండు మూడు బ్యాంకుల్లో నకిలీ డాక్యుమెంట్లు రుణాలు పొందారనే ఆరోపణలకు ఈ సంఘటన బలం చేకూరుస్తోంది.

డాక్యుమెంట్లు ఇచ్చేందుకు నిరాకరించిన బ్యాంకర్లు

నకిలీ, ఫోర్జరీ డాక్యుమెంట్లు సమర్పించి రుణాలు పొందిన ఫైళ్లను విచారణ అధికారులు స్వాధీనం చేసుకునేందుకు ప్రయత్నింగా సిండికేట్, ఐడీబీఐ అధికారులు తిరస్కరించారు. ఫైళ్లు బయటకు ఇవ్వటానికి నిబంధనలు లేవని, అవసరమైతే ప్రత్యేకంగా లాకర్ ఇస్తామని, లాకర్ లో పెట్టుకొని తాళం మీవద్ద ఉంచుకోండని సిండికేట్ బ్యాంకు అధికారులు పోలీసులకు స్పష్టం చేసారు. దీంతో పోలీసులు కూడా లాకర్‌లో పెట్టేందుకు అంగీకరించారు.

విచారణలో అధికారులు..

జిల్లా అధికారులు నియమించిన సీఐలు శ్రీనివాస రెడ్డి, ఆంజనేయులు, ఎస్సై కరుణాకర్‌లతో పాటు పెనుబల్లి ఎస్సై నరేష్, సత్తుపల్లి ఎస్సై వెంకటేశ్వర్లు మంగళవారం విచారణ చేపట్టారు. వీరికి సత్తుపల్లి, వేంసూరు తహసీల్దార్‌లు, సిబ్బంది సహకరించారు.

ఆరు తులాల బంగారం చోరీ

ఇల్లెందుటౌన్: ఇల్లెందులోని ఇందిరానగర్ కాలనీలో మంగళవారం చోరీ జరిగింది. పోలీసులు కథనం ప్రకారం.. కాలనీలోని నర్సయ్య ఇంట్లో మంగళవారం తెల్లవారుజామున అందరూ నిద్రిస్తున్న సమయంలో ఇంట్లోకి ప్రవేశించిన దొంగలు బీరువాను పగులగొట్టి అందులో ఉన్న ఆరు తులాల బంగారం, రూ. ఐదువేల నగదును ఎత్తుకెళ్లారు. ఇల్లెందు సీఐ వేణుచందర్ ఆధ్వర్యంలో కేసు నమోదుచేసి దర్యాప్తు ప్రారంభించారు.

తల్లి మందలించిందని
యువకుడి ఆత్మహత్య

దమ్మపేట: మద్యానికి బానిసై పెళ్లి కూడా చేసుకోకుండా తిరుగుతున్నావని తల్లి మందలించిందని పురుగుమందు తాగి చికి త్స పొందుతూ వ్యక్తి మృతిచెందాడు. ఎస్ఐ ప్రవీణ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మండల పరిధిలో చలమప్పగూడెనికి చెందిన దారబోయిన నాగరాజు(25) ఐదారేళ్లుగా మద్యానికి బానిసయ్యాడు. పెళ్లికూడా చేసుకోకుండా తిరుగుతున్నావని తల్లి అక్క మ్మ మద్యం సేవించి ఇంటికి వచ్చిన నాగరాజుకు జూలై 29న మందలించింది. దీంతో ఇంటి శివారున ఉన్న జామయిల్ తోటలోకి వెళ్లి పురుగు మందు తాగి ఇంటికి వచ్చా డు. దీన్ని గమనించిన కుటుంబీకులు సత్తుపల్లి ప్రభుత్వాసుపత్రి లో చేర్పించారు. చికిత్స పొందుతూ 31వ తేదీన మృతిచెందాడు. మృతుడి తమ్ముడు బాలమురళి ఫిర్యాదుతో ఎస్ కేసు నమోదు చేశారు.


నాగరాజు మృతదేహం

దురలవాట్లకు దూరమైతేనే బంగారు భవిత



మాట్లాడుతున్న సోమిరెడ్డి, సదస్సుకు హాజరైన విద్యార్థులు



విద్యార్థులకు డ్రగ్స్ వ్యతిరేక అవగాహన సదస్సులో
ఎక్సైజ్ సూపరింటెండెంట్ సోమిరెడ్డి

ఖమ్మం కమాన్‌బజార్: దురలవాట్లకు దూరంగా ఉండి విద్యార్థులు, యువత బంగారు భవిష్యత్‌ను నిర్మించుకోవాలని ఎక్సైజ్ సూపరింటెండెంట్ సోమిరెడ్డి , రూరల్‌ఏసీపీ సురేష్‌కుమార్ అన్నారు. మంగళవారం శ్రీకవిత మెమోరియల్ డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో డ్రగ్స్‌పై వ్యతిరేక సమరంపై అవగాహన సదస్సు జరిగింది. ఈసందర్భంగా వారు మాట్లాడారు. ఫ్యాషన్‌తో మార్చుకున్న చిన్నచిన్న అలవాట్లే పెద్దగా మారుతాయని వాటికి బానిసలై నిండు జీవితాలను బలిచేసుకుంటున్నారన్నారు. తల్లిదండ్రుల కలలన సాకారం చేసే విధంగా విద్యార్థులు నడుచుకోవాలన్నారు. డ్రగ్స్‌కు అలవాటుపడితే కెరీర్‌తోపాటు ఆరోగ్యం, సమాజంలో చులకన భావం పెరిగిపోతోందన్నారు. ప్రస్తుతం జరుగుతున్న కొన్ని నేరాలకు మద్యం, డ్రగ్స్ ఒక కారణమన్నారు. డ్రగ్స్, గంజాయి సమా చారం తెలిసిన వారు అధికారులకు సమాచారం అందించాలని తెలి పారు. ఈకార్యక్రమంలో ఏఈఎస్ కిరణ్‌కుమార్, మానిసక వైద్య నిపు ణుడు డాక్టర్ సతీష్‌కుమార్, టుటౌన్‌సీఐ రాజిరెడ్డి, ఎక్సైజ్ వన్‌టైన్ సీఐ రాజు, కరస్పాండెంట్ అప్పిరెడ్డి, ప్రిన్సిపాల్ రమణరావు, ఎస్ఐ ప్రసాద్, సిబ్బందినాయక్, బద్రం పాల్గొన్నారు.

దినఫలాలు

అదృష్టసంఖ్యలు : 2, 5

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): చిన్నారులు, ప్రియతముల విషయాల్లో ప్రోత్సాహకరం. ఉన్నత విద్యా విషయాలు, సమావేశాలు, చర్చల్లో సత్ఫలితాలు సాధిస్తారు. ప్రయాణాలు, వ్యూహరచనలకు అనుకూలం.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): కుటుంబ సభ్యుల ఆరోగ్యం మెరుగవుతుంది. ఆర్థిక విషయాల్లో సన్నిహితుల సహకారం లభిస్తుంది. ఇంటి అవసరాలకు సకాలంలో డబ్బు చేతికి అందుతుంది. ఇంటి కోసం విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు.

మిథునరాశి:(మే21-జూన్21): శ్రీవారు, శ్రీమతి వైఖరి ఉల్లాసం కలిగిస్తుంది. బంధుమిత్రులతో సమావేశాలు ఫలిస్తాయి. ప్రియతముల నుంచి కీలక సమాచారం అందుకుంటారు. సమావేశాల్లో, బృందకార్యక్రమాల్లో కీలకపాత్ర పోషిస్తారు.

కర్కాటకరాశి:(జూన్22-జూలై23): విందు వినోదాల్లో పాల్గొంటారు. ఆర్థిక విషయాల్లో సహోద్యోగులు సహకరిస్తారు. అదనపు ఆదాయం కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. క్యాటరింగ్, రిటైల్ రంగం, హోటల్, వైద్య రంగాల వారికి ప్రోత్సాహకరం.

సింహరాశి:(జూలై24-ఆగస్ట్23): పెట్టుబడులు, పొదుపు పథకాలు లాభిస్తాయి. విద్యార్థులకు ప్రోత్సాహకరంగా ఉంటుంది. సృజనాత్మక రంగాల వారికి ప్రోత్సాహకరం. చిన్నారుల విషయంలో శుభపరిణామాలు చోటుచేసుకుంటాయి.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): సోదరీసోదరుల విషయంలో శుభపరిణామాలు సంభవం. ప్రయాణాలు ఆనందం కలిగిస్తాయి. అగ్రిమెంట్లపై ఒక నిర్ణయానికి వస్తారు. విలువైన సమాచారం అందుకుంటారు. విద్యార్థులకు శుభప్రదం.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): రియల్ ఎస్టేట్, నిర్మాణ రంగాల వారికి శుభప్రదం. బదిలీలు, మార్పులకు సంబంధించి ముఖ్య సమాచారం అందుకుంటారు. సంస్మరణలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు సాంత్వన కలిగిస్తాయి.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): ఆర్థిక విషయాల్లో పెద్దల సహకారం లభిస్తుంది. వృత్తి, వ్యాపారాల్లో అదనపు ఆదాయం అందుకుంటారు. పెట్టుబడులు, పొదుపు పథకాల విషయంలో పెద్దల నుంచి మంచి సలహాలు లభిస్తాయి.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): అంచనాలు ఫలించడంతో మనసు ఉల్లాసంగా ఉంటుంది. కొత్త పనులు ప్రారంభిస్తాయి. సమావేశాల్లో కీలక పాత్ర పోషిస్తారు. ప్రణాళికాబద్ధంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. ప్రయాణాలు ఉల్లాసం కలిగిస్తాయి.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాల కోసం నిధుల సేకరణకు ప్రయత్నిస్తారు. ప్రయాణాలు, సమావేశాల్లో సత్ఫలితాలు సాధిస్తారు. విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): పందాలు, పోటీల్లో విజయం సాధిస్తారు. సమావేశాలు, వేడుకల్లో పాల్గొంటారు. పెట్టుబడులు ప్రోత్సాహకరం. బృందకార్యక్రమాల్లో పాల్గొంటారు. భాగస్వామి వైఖరి ఉల్లాసం కలిగిస్తుంది.

మీనరాశి: (ఫిబ్రవరి19మార్చి20): వృత్తిపరమైన సమావేశాలు, ప్రయాణాలకు అనుకూలం. సహోద్యోగులతో చర్చలు ఫలిస్తాయి. ఉద్యోగ, వ్యాపారాల్లో లక్ష్య సాధనకు వ్యూహాత్మకంగా అడుగులు వేస్తారు. సంకల్పం నెరవేరుతుంది.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

ఆలయ సమాచారం..

● జమలాపురం వెంకన్న



కాటేజీ/సదనం	మొత్తం	ఖాళీలు
టీటీడీ సత్రం	12	00
సీహెచ్ఎన్ఎన్	10	04


సంప్రదించాల్సిన ఫోన్ నెం: 08749-279855
ఈవో రమణమూర్తి: 94910 00705
ప్రధాన అర్చకుడు ఉప్పల శ్రీనివాసశర్మ : 99895 07300

- తెల్లవారుజామున 4.30గంటలకు ఆలయాన్ని తెరుస్తారు.
- 5గంటలకు తీర్థబిందెలు తెచ్చే కార్యక్రమం.
- 6.30కి మంగళహారతి, మంత్రపుష్పం సమర్పణ.
- ఉదయం 7.00గంటలకు బాలభోగ నివేదన.
- 7.10 నుంచి 12గంటల వరకు సర్వదర్శనం, ఆర్జిత సేవలు.
- 10.30 గంటలకు స్వామివారి నిత్య కల్యాణం.
- సాయంత్రం 3గంటల నుంచి తిరిగి ఆర్జిత సేవలు.

కాటేజీ/సదనం	మొత్తం	ఖాళీలు
కాటేజీలు	26	21
వందగదుల సదనం	62	45
శ్రీరామ సదనం	18	12
టీటీడీ సదనం	26	13
సౌమిత్రి సదనం	30	21

సంప్రదించండి..
దేవస్థానం కేంద్రీయ విచారణ కార్యాలయం : 08743-232467, 7660007671

● భద్రాచలం రామయ్య



తెల్లవారుజామున 4.30 నుంచి 5.30 వరకు, ఉదయం 7 గంటల నుంచి 1గంట వరకు, మధ్యాహ్నం 3 నుంచి 8.30 వరకు సర్వదర్శనం.

ప్రత్యేక దర్శనం టిక్కెట్టు ధర ఒకరికి : రూ.20

దివ్యాంగుల్లో ధైర్యం

స్వయం ఉపాధి రుణాల రాయితీ పెంపు
నిబంధనలు సడలిస్తూ ఉత్తర్వులు
వయో పరిమితిలోనూ మార్పు
ఇరు జిల్లాల్లో 35వేల మందికి లబ్ధి

(ఆంధ్రజ్యోతి- ఖమ్మం)

ప్రజాసంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతున్న రాష్ట్ర ప్రభుత్వం తాజాగా మరో నిర్ణయం తీసుకుంది. అధికారంలోకి వచ్చిన కొద్ది రోజులకే ఆసరా పింఛన్లను పెంచిన ప్రభుత్వం మళ్లీ అదేస్థాయిలో దివ్యాంగుల్లో ధైర్యం నింపేందుకు కృషి చేస్తోంది. వారి



కి స్వయం ఉపాధి కోసం ఇచ్చే రుణాల్లో రాయితీని పెంచింది. వారు తీసుకున్న రుణాల ఆధారంగా అందులో రాయితీని కల్పించాలని నిర్ణయించింది. గతంలో గరిష్ఠంగా రూ.30వేలున్న రాయితీని పెంచి 80శాతం వరకు రాయితీ కల్పించనుంది. గతంలో పలు స్వయం ఉపాధి పథకాల కింద రుణాలు పొందేందుకు ఉన్నటువంటి నిబంధనలను సడలిస్తూ ప్రభుత్వం ఇటీవల ఉత్తర్వులు జారీ చేసింది. కాగా ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై ఖమ్మం, భద్రాద్రి జిల్లాల్లోని దివ్యాంగులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

వయసు పరిమితిలో మార్పు...

రుణాలు పొందేందుకు కావాల్సిన వయస్సులో పరిమితిలో కూడా మార్పులు చేస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. గతంలో 18ఏళ్ల నుంచి 60ఏళ్ల వారికి స్వయం ఉపాధి రుణాలిచ్చేవారు. కాగా ప్రస్తుతం ఆ వయసును 21 నుంచి 55 సంవత్సరాల వారికి రుణా లు ఇచ్చేలా మార్పులు చేసింది. కాగా ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం వల్ల ఇరు జిల్లాలో 35 వేల మంది లబ్ధి పొందనున్నారు. ఖమ్మం జిల్లా లో 23,158 మంది, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 11,632 మంది దివ్యాంగులు ఉండగా ప్రస్తుతం ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో వారి లబ్ధి చేకూరనుంది.

పెంచిన రాయితీ ఇలా..

- రూ.లక్ష వరకు రుణం తీసుకుంటే 80శాతం రాయితీని కల్పిస్తుంది.
- రూ.2లక్షల వరకు రుణం తీసుకుంటే 70శాతం రాయితి ఇస్తుంది.
- రూ.2నుంచి రూ.10లక్షల వరకు రుణం తీసుకుంటే 60శాతం రాయితీ కల్పిస్తుంది.
- అయితే రాయితీ విలువను గరిష్ఠంగా రూ.5లక్షల వరకు పరిమితం చేసింది.

పామాయిల్ సాగు విస్తీర్ణం పెరగాలి

ఆయిల్‌ఫెడ్ సీనియర్ మేనేజర్ సుధాకర్‌రెడ్డి

అశ్వారావుపేట రూరల్: భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకుని పామాయిల్ సాగు పెంచాలని ఆయిల్‌ఫెడ్ సీనియర్ మేనేజర్ సుధాకరరెడ్డి అధికారులకు సూచించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండలంలోని నారంవారిగూడెంలో పామాయిల్ నర్సరీని మంగళవారం ఆయన సందర్శించారు. మొక్కలను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల్లో పామాయిల్ సాగు పట్ల పెరుగుతున్న ఆసక్తి నేపథ్యంలోనే అశ్వారావుపేట, దమ్మపేటలో పరిశ్రమలు నిర్మించారన్నారు. ప్రస్తుతం రెండు ప్యాక్టరీలకు 2.80లక్షల టన్నుల పామాయిల్ గెలలు దిగుబడి అవసరమని తెలిపారు. ప్రస్తుతం 1.50లక్షల టన్నుల పామాయిల్ గెలలు వస్తున్నట్లు తెలిపారు. రానున్న రోజుల్లో 1.30లక్షల టన్నుల గెలలు అవసరమని తెలిపారు. ప్రస్తుతం జామాయిల్ సాగు తగ్గినందున పామాయిల్ సాగు పెరిగే అవకాశం ఉందన్నారు. ఈఏడాది ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో సుమారు 1100 హెక్టార్లలో సాగు విస్తీర్ణం పెంపు లక్ష్యంగా నిర్ధేశించామని వివరించారు. జూన్ నెలాఖరు వరకు 253 హెక్టార్లలో ప్లాంటేషన్ పూర్తిచేసినట్లు తెలిపారు. ఆయన వెంట డీవో రాజశేఖర్‌రెడ్డి, శ్రావణ్, శంకర్ ఉన్నారు.

నేడు అథ్లెటిక్స్ పోటీలు

ఖమ్మం స్పోర్ట్స్: ఇరుజిల్లాల స్థాయి అథ్లెటిక్స్ పోటీలు బుధవారంకొత్తగూడెంలోని ప్రకాశం స్టేడియంలో నిర్వహించనున్నట్టు అథ్లెటిక్స్ అసోసియేషన్ బాధ్యులు మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. పోటీల్లో అండర్ - 10, 12, 14, 16, 18, 20 విభాగాల్లో బాలికలకు, బాలురకు 60 మీటర్లు, పరుగు పోటీ నుంచి ఐదువేల మీటర్ల పరుగు పోటీ వరకు నిర్వహించ నున్నట్టు తెలిపారు. పోటీల్లో ప్రతిభ చూపిన వారిని జిల్లా జట్లకు ఎంపిక చేసి ఈ నెల 12, 13 తేదీల్లో హైదరాబాద్‌లో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు పంపుతామని తెలిపారు.

5,6 తేదీల్లో జర్నలిస్టులకు శిక్షణ తరగతులు

మీడియా అకాడమీ కార్యదర్శి రాజమౌళి

ఖమ్మం కలెక్టరేట్: రాష్ట్ర మీడియా అకాడమీ ఆధ్వర్యంలో విలేకరులకు వృత్తి పరమైన శిక్షణ ఇచ్చేందుకు ఆగస్టు ఐదు, ఆరు తేదీల్లో భక్తరామదాసు కళాక్షేత్రంలో రెండు రోజుల పాటు శిక్షణ తరగతులను నిర్వహించనున్నట్లు మీడియా అకాడమీ కార్యదర్శి బి రాజమౌళి తెలిపారు. మంగళవారం టీటీడీసీ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మీడియా అకాడమీ ఒకవైపు శిక్షణ తరగతులు మరోవైపు సంక్షమ కార్యక్రమాలు అమలుచేస్తున్నట్లు తెలిపారు. 5,6 తేదీల్లో ఉమ్మడి ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల విలేకరులకు శిక్షణ తరగతులను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ శిక్షణ తరగతులకు మీడియా అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు చెప్పారు. సీఎం కేసీఆర్ జర్నలిస్టుల సంక్షేమానికి రూ.100 కోట్లు కేటాయించినట్లు తెలిపారు. ఈనెల5న నిర్వహించే శిక్షణ తరగతులను మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రారంభిస్తారని తెలిపారు. ఆరున ఖమ్మంఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి హాజరుకానున్నట్లు చెప్పారు. ఉదయం 10గంటలనుంచి సాయంత్రం ఐదు గంటల వరకు కొనసాగుతాయని తెలిపారు. శిక్షణ పూర్తిచేసిన జర్నలిస్టులకు సర్టిఫికేట్లు అందచేయనున్నట్లు తెలిపారు. సీనియర్ జర్నలిస్టులు, తెలంగాణ సంపాదకులు విలేకరులకు వృత్తిలో పలు అంశాలను బోధిస్తారని తెలిపారు. ప్రింటు, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పౌరసంబందాల శాఖ అధికారి కార్యాలయల్లో తమ పేర్లు నమోదు చేసుకోవాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో జిల్లా పౌరసంబందాల అధికారి శ్రీనివాసరావు, మేనేజర్ లక్ష్మణ్‌కుమార్, సీనియర్ జర్నలిస్టు ఆకుతోట ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మీడియా అకాడమీ కార్యదర్శి

సూక్తి

లక్ష్య సాధనలో ఎన్నిసార్లు ఓడినా సరే.. మరోసారి ప్రయత్నించు.



వావ్.. చార్లెస్ వంతెన



స్విట్జర్లాండ్‌లోని ఆల్ప్స్ పర్వతాల్లో పచ్చదనం పరుచుకున్న అందాలతో, ప్రకృతి శోభతో అలరారే రెండు కొండ ప్రాంత గ్రామాలే.. జెర్మట్, గ్రెచెన్. వాటి మధ్యలో లోతైన గ్రాబెంగూఫర్ లోయ. గ్రెచెన్ నుంచి జెర్మట్‌కు చేరుకోవాలంటే ఆ లోయతో పాటు, చిన్న చిన్న కొండలూ ఎక్కి దిగాల్సిందే. మొత్తంగా మూడు గంటల సమయం పడుతుంది. అక్కడి ప్రజలకు ఇప్పుడు ఆ సమస్య తీరిపోయింది. కేవలం పది నిముషాల్లోనే ఇరు గ్రామాలకు చకచకా వెళ్లిపోవచ్చు. ఎలానో తెలుసా? ప్రపంచంలోనే అతి పొడవైన పాదచారుల వంతెన అక్కడ ప్రారంభించారు.

ఆల్ప్‌పర్వతాల్లోని రెండు కొండల మధ్య ఓ పొడవాటి వంతెన నిర్మించారు. దాని పేరు "చార్లెస్ కువోనెన్'. గాలికి ఊగుతూ, తూగుతూ ఉండే ఆ వంతెనను చూస్తుంటే.. కొందరికి కొండల మధ్య వెండి ఊయల్లా తోస్తుంది. ఇంకొందరికి నడిచే రోలర్ కోస్టర్‌లా కనిపిస్తుంది. ఇది సస్పెన్షన్ మోడల్ బ్రిడ్జి. వంతెనపై నడుస్తుంటే కాస్త ఊగుతూ ఉంటుంది.

జూలై 29న ప్రారంభమైన ఈ వంతేన ప్రపంచంలోనే అతి పొడవైన పాదచారుల వంతెనగా రికార్డుల్లోకి ఎక్కింది. దీని పొడవు 494 మీటర్లు.

ఈ వంతెన భూ ఉపరితలానికి 85 మీటర్ల ఎత్తులో ఉంది.


ఇప్పటివరకు జర్మనీలోని 'టైటాన్-ఆర్‌టీ' వంతెనను అతి పొడవైనదిగా పేర్కొనేవారు.

ప్రపంచంలోనే అతి పొడవైన పాదచారుల వంతెనల్లో రష్యాలోని 'స్కైపార్క్ బ్రిడ్జ్' మూడో స్థానంలో ఉంది. 2016 సోచి ఒలింపిక్స్ సందర్భంగా దీన్ని నిర్మించారు.

ఎత్తయిన ప్రదేశాలను చూసి భయపడేవారు, 'చార్లెస్ కువోనెన్' వంతెన దాటాలంటే కళ్లు మూసుకోవాల్సిందేనని జెర్మట్ ట్రావెల్ బోర్డు ప్రతినిధి అంటున్నారు.

రోడ్డు మార్గంలో వంతెన కట్టాలంటేనే ఓ నెల రోజుల సమయం పడుతుంది. కానీ రెండు కొండల మధ్యలో నిర్మించిన ఈ బ్రిడ్జిని కేవలం 10 వారాల్లోనే పూర్తి చేయడం విశేషం.

రంగులు వేయండి



బొమ్మ గీయండి



టంగ్ ట్విస్టర్స్

1. I would if I could, and if I couldn't, how could I? You couldn't, unless you could, could you?
2. The crow flew over the river with a lump of raw liver.
3. National Sheepshire Sheep Association



ఒకే అక్షరం

1. TOTAL	మొ
2. BUD	మొ
3. PLANT	మొ


నవ్వుల్ నవ్వుల్

రాహుల్ : కుట్టేముందు దోమలు ఎందుకు శబ్దం చేస్తాయి?

రోహిత్ : దాడి చేయబోతున్నాను అని వర్తమానం ఇవ్వడం యుద్ధనీతిలో భాగం.



చుక్కలు కలపండి



దారి కనుక్కోండి



చెప్పగలరా?

జాలిలో ఉన్నా కానీ గాలిలో లేను
బిరుదులో ఉన్నా కానీ అరుదులో లేను
లిపిలో ఉన్నా కానీ తాపిలో లేను
అయితే ఇంతకీ నేనెవర్నో చెప్పగలరా?

ఔనా!



వందలో డెబ్బై శాతం మంది 'హైపనిక్ జెర్క్' ఎదుర్కొన్నవారే. ఇదేదో కొత్త వ్యాధి అని అనుకుంటున్నారా? అదేం కాదు. మాంచి నిద్రలో ఉన్నప్పుడు ఎక్కడ నుంచో కింద పడుతున్నట్లు అనిపించి చటుక్కున మెలకువ వస్తుంది. అదే 'హైపనిక్ జెర్క్'.

మీకుతెలుసా?

మీకు చెట్లతో కూడిన అరణ్యాలే తెలుసు.. మరి శిలలతో ఉన్న అడవి తెలుసా? చైనాలోని యునాన్ ప్రావిన్స్‌లో ఉన్న పొడవైన శిలల సముదాయాన్నే 'స్టోన్ ఫారెస్ట్' అని పిలుస్తారు.



జంతర్‌మంతర్

ఈ కింది పదాలను సరిచేయండి

1. ఐత్యంకమ ▸ ....
2. సందనపా ▸ ....
3. పిగూడుట్ట ▸ ....

- పత్తిపాక అంకిత, కోరుట్ల

జంబ్లింగ్ వర్డ్స్

ఈ కింది పదాలను సరిచేయండి

1. IRAN ▸ ....
2. IDWE ▸ ....
3. DMBU ▸ ....

- గుర్రాల సాయిసుధ, మెట్‌పల్లి

జవాబులు

జంబ్లింగ్ వర్డ్స్ : 1.RAIN 2.WIDE 3.DUMB
జంతర్‌మంతర్ : 1. ఐకమత్యం 2. సంపాదన 3. పిట్టగూడు
చెప్పగలరా? : జాబిలి
ఒకే అక్షరం : 1. మొత్తం 2. మొగ్గ 3. మొక్క

కాంట్రాక్టు వైద్యులే గతి

జిల్లా ఆసుపత్రిలో గైనకాలజిస్టుల కొరత

ఇద్దరు రెగ్యులర్ వైద్యులకు ఉద్యోగోన్నతితో ఖాళీలు

సరైన వైద్య సేవలందక గర్భిణులు, బాలింతల అవస్థలు



ఖమ్మం ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్న బాలింతలు

ఖమ్మంటౌన్: మాతాశిశుమరణాలను అరికట్టడం.. ప్రభుత్వాసుపత్రుల్లో కాన్పుల సంఖ్య పెంచడమే లక్ష్యంగా ప్రభుత్వం రూ.కోట్లు ఖర్చుచేస్తోంది. ఆసుపత్రుల్లో అధునాతన సౌకర్యాలను కల్పిస్తోంది. అయినా గర్భిణులు, బాలింతలకు మాత్రం సరైన సేవలు అందడం లేదన్న వాదనలు వినిపిస్తున్నాయి. వైద్యుల సంఖ్య తక్కువగా ఉండటం.. ఖాళీపోస్టులను భర్తీచేయకపోవడంతో కాంట్రాక్టు వైద్యులే సేవలందించాల్సి వస్తోంది. ఖమ్మం ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో ఉన్న ఇద్దరు రెగ్యులర్ గైనకాలజిస్టులకు ఉద్యోగోన్నతి రావడంతో ఈ ఆసుపత్రిలో కాంట్రాక్టు గైనకాలజిస్టులే మహిళలకు సేవలందిస్తున్నారు.

ఇద్దరికి ఉద్యోగోన్నతితో ఖాళీలు..

ఖమ్మం ప్రభుత్వాసుపత్రిలో ఇద్దరు గైనకాలజిస్టులకు ఉద్యోగోన్నతిపై బదిలీచేస్తూ ప్రభుత్వ స్పెషల్‌చీఫ్ సెక్రటరీ రాజేశ్వర తివారీ ఉత్తర్వులు జారీచేశారు. ఖమ్మం ప్రభుత్వాసుపత్రిలో గైనకాలజిస్టుగా పనిచేస్తున్న డాక్టర్ ఎస్.మంగళను కొత్తగూడెం ఏరియాఆసుపత్రిలో సివిల్ సర్జన్ స్పెషలిస్టుగా (గైనకాలజీ) ఉద్యోగోన్నతి కల్పిస్తూ బదిలీచేశారు. అలాగేమరో వైద్యురాలు డాక్టర్ కె.ప్రసన్నజ్యోతి నిర్మల్ జిల్లా భైంసా ఏరియా ఆసుపత్రికి సివిల్‌సర్జన్ స్పెషలిస్టుగా (గైనకాలజీ) ఉద్యోగోన్నతి కల్పిస్తూ బదిలీ ఉత్తర్వులు జారీచేశారు.

కాంట్రాక్టు గైనకాలజిస్టులే..

ఖమ్మం ప్రభుత్వాసుపత్రిలో 250పడకలున్నాయి. ఆసుపత్రి ఆవరణలో నూతనంగా 150పడకల మాతాశిశసంరక్షణ కేంద్రాన్ని నిర్మించారు. రూ.14కోట్లతో భవనం నిర్మించగా రూ.6కోట్లతో అత్యాధునిక పరికరాలు కొనుగోలు చేశారు. అయితే ప్రస్తుతం నలుగురు కాంట్రాక్టు గైనకాలజిస్టులు పనిచేస్తున్నారు. రెగ్యులర్ గైనకాలజిస్టులు లేకపోవడంతో కాంట్రాక్టు పద్ధతిలోనే నియమించారు.

రోజుకు సుమారు 20 ప్రసవాలు..

ఖమ్మం ప్రభుత్వాసుపత్రిలో ఆధునిక సౌకర్యాలు కల్పించడం, అలాగే బాలింతలకు కేసీఆర్‌కిట్లు, కాన్పు అయిన మహిళలకు నగదు వెరసి కాన్పులు సంఖ్య పెరుగుతోంది. ప్రస్తుతం రోజూ ఖమ్మం ఆసుపత్రిలో సుమారు 20కాన్పులు జరుగుతున్నాయి. నూతనంగా 150పడకల మాతాశిశు సంరక్షణ కేంద్ర నిర్మించడంతో కాన్పులసంఖ్య పెరిగే అవకాశం ఉంది. రోజూ జరిగే కాన్పుల్లో సాధారణమే కాకుండా సిజేరియన్ కూడా ఉంటాయి. అయితే రెగ్యులర్ గైనకాలజి స్టులు లేకపోవడంతో గర్భిణులు, కాన్పులకు వచ్చేవారు ఇబ్బందులు పడుతున్నారు. సరిపడా గైనకాలజిస్టులు లేకపోవడంతో ఉన్న కాంట్రాక్టు గైనకాలిస్టులపై విపరీతమైన భారంపడే అవకాశం ఉంది.

గైనకాలజిస్టులను నియమిస్తున్నాం...

డాక్టర్ మదన్‌సింగ్, జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్

ఖమ్మం ప్రభుత్వాసుపత్రిలో కాన్పులకు వచ్చే మహిళలకు ఇబ్బంది కలగకుండా సరిపడా గైనకాలజిస్టులను కాంట్రాక్టు పద్ధతిలో నియమిస్తున్నాం. ఇప్పటికే ఆరుగురు కాంట్రాక్టు గైనకాలజిస్టులున్నారు. అవసరమైతే కాంట్రాక్టు పద్ధతిలో మరో ఇద్దరు గైనకాలజిస్టులను నియమిస్తాం.

తూతూ మంత్రంగా తల్లిపాల వారోత్సవాలు ప్రారంభం

అధికారుల పర్యవేక్షణాలోపంతో మొదటిరోజు మమ అనిపించిన వైనం

ఖమ్మం కమాన్‌బజార్: తల్లిపాల వారోత్సవాలపై అధికారులకు పట్టింపులేకుండా పోయిందనే విమర్శలు వస్తున్నాయి. మంగళవారం నుంచి ఏడురోజులపాటు జరగాల్సిన తల్లిపాలవారోత్సవాలు మొదటి రోజే తేలిపోయాయని, అధికారుల పర్యవేక్షణ లేకుం డానే అంగన్‌వాడీ టీచర్లు మమ అనిపించారని విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రతీరోజు పౌష్టికాహారం కోసం వచ్చే తల్లులను నిలుచోబెట్టి ఫోటోలు దించారనే అపవాదు వినిపిస్తుంది. ప్రతిఏడాది ఆగస్టు1 నుంచి 7వతేదీవరకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుని ఏడు రోజుల షెడ్యూల్‌ను డైరెక్టరేట్‌లో రూపొందించి పంపుతారు. కానీ జిల్లా, కిందిస్థాయి అధికారులు ఆవైపుగా అడుగులు వేయడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. కంప్యూటర్ యుగంలో కొంత మంది పిల్లలకు పాలు పటటడం లేదనే అంశం తెలిసిందే. అలాంటి అవగాహన కలిపించేందుకు అధికారులు సన్నద్ధంకావాల్సి ఉంది. వారోత్సవాల సందర్భంగా కూడా నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నారనే విమర్శలున్నాయి. ఇకనైనా ఈ దుస్థితి నివారించాలని కోరుతున్నారు.

దళారులను ఆశ్రయించొద్దు

ఏ సమాచారం ఉన్నా తెలపండి..

దోషులెవ్వరినీ వదలం

రుణం చెల్లించినా రెవెన్యూ

రికార్డులు వెనక్కి ఇవ్వొద్దు

కల్లూరు ఏసీపీ బల్లా రాజేష్



సమావేశంలో మాట్లాడుతున్న రాజేష్

సత్తుపల్లి రూరల్: నకిలీ, ఫోర్జరీ డాక్యుమెంట్లతో రుణాలు పొందిన కేసును పూర్తిస్థాయిలో దర్యాప్తు చేస్తున్నామని, దీనిని సంబంధించిన సమాచారం ఎవరి వద్ద ఉన్నా పోలీసులకు అందించాలని కల్లూరు ఏసీపీ రాజేష్ అన్నారు. మంగళవారం ఆయన సత్తుపల్లిలో విలేకర్లతో మాట్లాడుతూ నకిలీ పాస్‌పుస్తకాలతో రుణాలు పొందిన వ్యక్తులు, నకిలీ డాక్యుమెంట్లు తయారు చేసిన వారు దీనిని సహకరించిన వ్యక్తులందరినీ అరెస్టు చేస్తామని అన్నారు. కేసులు మాఫీ చేస్తామంటూ ఎవరైనా నమ్మించే ప్రయత్నం చేస్తే అలాంటి వారిని నమ్మవద్దని ఈ కేసులో లభిస్తున్న ఆధారాలతో దర్యాప్తు వేగవంతం చేసామన్నారు. కేసు దర్యాప్తునకు ప్రత్యేక పోలీసు బృందాన్ని ఏర్పాటుచేసామని చెప్పారు.

రెవెన్యూ రికార్డులు ఇవ్వవద్దు

రుణగ్రహీతలు ఎవరైనా బ్యాంకు రుణాలు చెల్లించనప్పటికీ వారికి సంబంధించిన డాక్యుమెంట్లు ఏవీ కూడా పోలీసు విచారణ పూర్తి అయ్యేవరకూ వెనక్కి ఇవ్వవద్దని ఏసీపీ కోరారు. బ్యాంకు అధికారులు పోలీసు లకు సహకరించాలని అన్నారు. బ్యాంకుల ద్వారా పొందిన రుణాలను ఖచ్చితంగా రికవరీ చేసుకుంటామన్నారు. రుణాలు పొందిన భయపడి తమ వద్ద నున్న ఒరిజనల్ డాక్యూమెంట్లు, బ్యాంక్‌కు సంభందించిన ఖాతా పుస్తకాలను మధ్యవర్తులకు ఇవ్వదని సూచించారు. ఇప్పటికే నకిలీ, ఫోర్జరీ డాక్యూమెంట్ల ద్వారా రుణాలు పొందిన వారిని చాలా వరకు గుర్తించామన్నారు. రాజకీయ నాయకులు, మధ్యవర్తులను అశ్రయించి వారు చెప్పిన మాటలు విని మరో నేరానికి పాల్పడొద్దని హెచ్చరించారు.

పోలీసులకు సహకరించండి

రుణాలు తీసుకున్న వారు మరోసారి మోసపోకుండా నేరుగా పోలీసులను అశ్రయించాలని, సరైన పద్ధతిలో రుణాలు పొందిన వారు కలత చెందాల్సిన అవసరం లేదన్నారు. రుణాలు పొందిన వారికి ఏమైన సందేహాలు ఉంటే పోలీసులను సంప్రదించాలని ఏసీపీ రాజేష్ కోరారు. నకిలీ పాస్‌పుస్తకాలను, ఫోర్జరీ డాక్యుమెంట్ల ద్వారా రుణాలు ఇప్పించిన వారు తమ వద్దకు వచ్చి మరలా మోసం చేసే అవకాశం ఉందని అలా ఎవరైన తమ వద్దకు వస్తే వారి వివరాలను పోలీసులకు తెలియచేయాలన్నారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని హామీఇచ్చారు. సెల్‌నం బర్లు 9440795330, 9440904263, 9701572975, 9849026585లను సంప్రదించాలని కోరారు.

ప్రొఫెసర్ జయశంకర్ జయంతిని

ఘనంగా నిర్వహించాలి

● అధికారులకు కలెక్టర్ లోకేష్‌కుమార్ ఆదేశం





సమావేశానికి హాజరైన జిల్లా అధికారులు, మాట్లాడుతున్న కలెక్టర్ లోకేష్‌కుమార్

ఖమ్మం కలెక్టరేట్: తెలంగాణ సిద్ధాంత కర్త ప్రొఫెసర్ జయశంకర్ జయంతి కార్యక్రమాలను ఈనెల 6న జిల్లా వ్యాప్తం గా నిర్వహించాలని కలెక్టర్ డీఎస్ లోకేష్‌కుమార్ అధికారులను ఆదేశించారు. మంగళవారం ప్రజ్ఞసమావేశమందిరంలో జిల్లా స్థాయి అధికారులతో నిర్వహించిన సమీక్షలో ఆయన మాట్లాడారు. 6న జయశంకర్ జయంతిని అధికారికంగా నిర్వహిం చాలని ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసిన నేపథ్యంలో అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించాలని సూచించారు. జిల్లా స్థాయితో పాటు డివిజన్, మండల, గ్రామ పంచాయతీల స్థాయిలో అధికారులు కార్య క్రమాలను నిర్వహించేలా చర్యలు తీసుకో వాలని ఆదేశాలిచ్చారు.

చేనేత వస్త్రాలు ధరించాలి : కలెక్టర్

ఖమ్మం కలెక్టరేట్: జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా ఈనెల 7న ప్రభుత్వ అధికారులు, ఉద్యోగులు విధిగా చేనేత వస్త్రాలను ధరించాలని కలెక్టర్ డీఎస్ లోకేష్ కుమార్ అధికారులకు సూచించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆ రోజున జిల్లాలో అనేక కార్యక్రమాలను చేపట్టేలా ఏర్పాట్లుచేయాలని ఆదేశించారు. చేనేత దినోత్సవంపై పాఠశాలల స్థాయిలో విద్యార్థులకు వక్తృత్వ, వ్యాసరచన పోటీలను నిర్వహించాలని జిల్లా విద్యాశాఖ అధికారిని ఆదేశించారు. జిల్లాపరిషత్, రైల్వే, బస్టాండు సమీపంలో చేనేతవస్త్ర ప్రదర్శనలను ఏర్పాటు చేయాలని చేనేత జౌళిశాఖ అధికారులకు ఆదేశాలిచ్చారు. జిల్లాపరిషత్ సమావేశంలో చేనేత రంగంలో ప్రసిద్ధి గాంచిన కార్మికులను సన్మానించేందుకు ఏర్పాట్లుచేయాలని ఆదేశించారు. చేనేత కార్మిక దినోత్సవం రోజు చేనేత వస్త్రాలు, పరిశ్రమలపై అవగాహన కల్పించేలా అధికారులు, ఉద్యోగులు నగరంలో బైక్ ర్యాలీ, పాదయాత్ర నిర్వహించాలని వస్త్ర వ్యాపారులను చేనేత కార్మికులను భాగస్వామ్యం చేయాలని సూచించారు. గ్రామపంచాయతీల స్థాయిలో కూడా కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు.

'స్వాతంత్ర్య' వేడుకలకు తగిన ఏర్పాట్లు చేయండి

ఖమ్మం కలెక్టరేట్: స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డీఎస్ లోకేష్‌కుమార్ అధికారులను ఆదేశించారు. 15న పోలీస్ పేరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించే కార్యక్రమాల ఏర్పాట్లను సకాలంలో పూర్తిచేయాల న్నారు. వివిధ శాఖలకు సంబంధించిన శకటాలను ఏర్పాటు చేయాలని అన్ని శాఖల ఆధ్వర్యంలో ఆస్తుల పంపి ణీ కార్యక్రమం, స్టాళ్ల ఏర్పాట్లపై ముందస్తు చర్యలు తీసుకోవాలని సంబందిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

రాష్ట్ర రోడ్లుభవనాలశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సందేశం కోసం తమ శాఖల ప్రగతికి సంబం ధించి న నివేధికలను ఈనెల 5లోగా జిల్లా పౌర సరఫరాల అధికారి కార్యాలయానికి పంపించాలని కలెక్టర్ ఆదేశించారు.

'కారుణ్య' దరఖాస్తులు సమర్పించండి'

జిల్లాలో వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో కారుణ్యనియామకాల కింద పెండింగులో ఉన్న దరఖాస్తులను వెంటనే సమర్పించాలని జిల్లా కలెక్టర్ డీఎస్ లోకేష్‌కుమార్ అధికారులను ఆదేశించారు. మంగళవారం తన ఛాంబర్‌లో జిల్లా అధికారులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూనియర్ అసిస్టెంట్, టైపిస్టు క్యాడర్లకు సంబందించిన కారుణ్య నియామకపు పెండింగ్ దరఖాస్తులను సమగ్ర పరిశీలనచేసి కలెక్టర్ కార్యాలయానికి పంపించాలని కోరారు. కారుణ్య నియామకాలను సత్వరమే చేపట్టాలని ప్రభుత్వ ఆదేశించిన నేపథ్యంలో రెవెన్యూ శాఖలో ఇటీవలె పదోన్నతుల వలన కిందిస్థాయి పోస్టులు ఖాళీ అయ్యాయని వీటిని భర్తీ చేసేందుకు కారుణ్య నియామకాల దరఖాస్తులు పెండింగ్ ఉన్నటైతే పరిగణలోకి తీసుకోనున్నట్లు కలెక్టర్ తెలిపారు. బ్యాక్‌లాగ్ ఖాళీలు, వికలాగుల ఖాళీలకు సంబంధించిన వివరాలను వెంటనే పంపించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జేసీ వినయ్‌కృష్ణారెడ్డి డీఆర్వో శివశ్రీనివాస్, జడ్పీ సీఈవో మారుపాక నాగేశ్, జిల్లా వైద్యఆరోగ్య శాఖఅధికారి డాక్టర్ కొండల్‌రావు పాల్గొన్నారు.

ఖాళీప్రదేశాల్లో మొక్కలు నాటాలి: కలెక్టర్

ఖమ్మం కలెక్టరేట్: జిల్లాలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో ఖాళీ ప్రదేశాల్లో విరివిగా మొక్కలు నాటాలని జిల్లా కలెక్టర్ డీఎస్ లోకేష్‌కుమార్ అధికారులను ఆదేశించారు. మంగళవారం ప్రజ్ఞ సమావేశ మందిరంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన జిల్లాలో జరుగుతున్న హరితహారం కార్యక్రమం ప్రగతిపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడో విడత హరితహారంలో భాగంగా జిల్లాలో పెద్దఎత్తున మొక్కలు నాటినట్లు తెలిపారు. నిర్ధేశించిన లక్ష్మాన్ని పూర్తిస్థాయిలో చేరుకోనున్నట్లు తెలిపారు. ఇప్పటికే ప్రభుత్వ అధికారులు, ఉద్యోగులు, పోలీసులు అటవీశాఖ అధికారులు భాగస్వామ్యంతో హరిత హారాన్ని విజయవంతం చేశామని ఇదే స్ఫూర్తితో లక్ష్యాన్ని సాధించాలని సూచించారు. గృహావసరాలకు పంపిణీచేసిన మెక్కలను నాటే విధంగా పర్యవేక్షించాలని కోరారు.

మైనారిటీ గురుకుల పాఠశాలలో ఖాళీల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

మధిర: ప్రభుత్వ మైనారిటీ గురుకుల పాఠశాలలో ఈఏడాది 5, 6, 7 తరగతులను ప్రారంభించామని, ఈ తరగతుల్లో 34ఖాళీలు ఉన్నాయని... విద్యార్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్టు ప్రిన్సిపాల్ యాకుబ్ పాషా తెలిపారు. ఐదోతరగతిలో 12, ఆరోతరగతిలో ఏడు, ఏడోతరగతిలో 15ఖాళీలు ఉన్నాయని ఏడోతేదీన పాఠశాలలో జరిగే సమావేశంలో భర్తీ చేస్తామన్నారు. కావున ముస్లిం మైనారిటీ విద్యార్థులు(బాలురు) మాత్రమే ఈ అవకాశాన్ని వినియోగించుకొని దరఖాస్తు చేసుకోవాల్సిందిగా ఆయన కోరారు.

బోనకల్ కళాశాలలో అన్నీ సమస్యలే..

- దెబ్బతిన్న ఫ్లోరింగ్ ● స్లాబ్ నుంచి లీకవుతున్న నీరు
- మరమ్మతులకు నిధుల కొరత ● పట్టించుకొనేవారు కరవు

బోనకల్: మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల సమస్యలతో సతమతమవుతోంది. మరమ్మతులకు నిధుల లేమి సమస్యగా మారింది. కళాశాలలో ఇంటర్మీడియట్ విద్యార్థులు 281మంది చదువుతున్నారు. ఏడు తరగతి గదులుండగా 19 మంది అధ్యాపకులు బోధన చేస్తున్నారు. 15సంవత్సరాల క్రితం కళాశాలలో గదులను నిర్మించడంతో నేడు అవి మరమ్మతులకు గురయ్యాయి. వర్షం వస్తే స్లాబ్ నుంచి నీరు లీకవుతోంది. అన్ని గదులలో ఫ్లోరింగ్ దెబ్బతిని కిందకు కుంగింది. కొన్నిచోట్ల నాపరాళ్లు పైకి లేవడంతో విద్యార్థులు అసౌకర్యానికి గురవుతున్నారు. తరగతిగదుల కిటికీలకు తలుపులు లేకపోవడంతో రోడ్డుపై వెళ్లే వాహనాల శబ్దాలతో విద్యార్థుల బోధనకు ఆటంకం ఏర్పడుతున్నది. ప్రహరీ లేనందున రాత్రివేళల్లో యాచకులకు నిలయంగా మారింది. కళాశాలకు సువిశాలమైన స్థలం ఉన్నప్పటికీ దట్టమైన ముళ్లకంప పెరగడంతో ఆటలాడించే పరిస్థితి లేదు. బాలికలకు టాయ్‌లెట్ల సౌకర్యం లేకపోవడంతో వారు అవస్థలు పడుతున్నారు. విద్యాపరంగా సరిపడ అధ్యాపకులు, ప్రయోగశాల, గ్రంథాలయం ఉన్నప్పటికీ మౌలిక వసతుల కల్పన పూర్తిస్థాయిలో లేక విద్యార్థులు ఇబ్బందిపడుతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పంది ంచి గదుల మరమ్మతులకు నిధులు మంజూరు చేయడంతోపాటు ప్రహరీ నిర్మించేలా చూడాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.


గదులలో రాళ్లు లేచిన దృశ్యం, కురుస్తున్న శ్లాబ్, తలుపులు లేని కిటికీలు



బోనకల్ ప్రభుత్వ కళాశాల ఇదే.., కుంగిపోయిన ఫ్లోరింగ్

సుశీలలో లైఫ్ స్కిల్ సర్టిఫికెట్ కోర్సుకు దరఖాస్తుల ఆహ్వానం

మధిర: సుశీల డిగ్రీ, పీజీ కళాశాలలో లైఫ్ స్కిల్స్(జీవన నైపుణ్యం) సర్టిఫికెట్ కోర్సును ప్రారంభించినట్టు కరస్పాండెంట్ కరివేద వెంకటేశ్వరరావు తెలిపారు. ఆరునెలల కాలవ్యవధి ఉండే ఈకోర్సుకు కనీస విద్యార్హత పదోతరగతి అని తెలిపారు. ఇతర వివరాల కోసం 9963274349లో సంప్రదించాల్సిందిగా సూచించారు.

డ్రైవర్ల సంక్షేమబోర్డు అమలుచేయాలి

మధిర: ఆటోడ్రైవర్లను ఆదుకొనేవిధంగా ప్రభుత్వం సంక్షేమబోర్డును అమలుచేయాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు శీలం నర్సింహారావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం మధిరలో ఎన్నెస్పీ గెస్ట్‌హౌస్‌లో జరిగిన సంఘ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకుడు ప్రసాద్, ఆటోయూనియన్ నాయకులు చౌటపల్లి సునంద, రమేష్, షేక్.సోందు, మోహిద్దీన్, నాగూర్, జార్జిప్రభు పాల్గొన్నారు.

'ప్రభుత్వాలు ప్రజావ్యతిరేక విధానాలను అవలంభిస్తున్నాయి'

బోనకల్: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజావ్యతిరేక విధానాలను అవలంభిస్తున్నాయని సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా నాయకుడు ఎం.గిరి ఆరోపించారు. బోనకల్‌లో మంగళవారం జరిగిన ఆపార్టీ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పాలకవర్గాలు పేదలను మభ్యపెడుతూ కార్పొరేట్ శక్తులకు కొమ్ము కాస్తున్నాయని విమర్శించారు. ఈకార్యక్రమంలో ఎన్‌డీ నాయకులు వెంకటేశ్వర్లు, నాగరాజు, పుల్లారావు, కొండలరావు, కృష్ణ,సందీప్ పాల్గొన్నారు.

కృష్ణమూర్తి పోరాటాలు ఆదర్శప్రాయం

బోనకల్: వ్యవసాయ కార్మికసంఘ రాష్ట్ర మాజీ అధ్యక్షుడు కాశం కృష్ణమూర్తి పోరాటాలు ఆదర్శప్రాయమని సీపీఎం జిల్లా కార్యదర్శి పొన్నం వెంకటేశ్వరావు కొనియాడారు. మండలంలోని రావినూతల, గోవిందాపురం, బోనకల్ గ్రామాలలో మంగళవారం కృష్ణమూర్తి వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో వ్య.కా.సం నాయకులు బత్తుల లెనిన్, వేదగిరి శ్రీనివాసరావు, గుగులోతు నరేష్ పాల్గొన్నారు.

విద్యార్థి అదృశ్యం

కేసు నమోదు


గోపీచంద్ (ఫైల్)ఫొటో

చింతకాని: మండల పరిధిలోని లచ్చగూడెం గ్రామానికి చెందిన ఉప్పగుండ్ల గోపీచంద్(17) అదృశ్యమైనట్టు స్థానిక పోలీసు స్టేషన్‌ల్లో మంగళవారం కేసు నమోదైంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం లచ్చగూడెం గ్రామానికి చెందిన గోపిచంద్ ఖమ్మంలోని ఓ ప్రైవేట్ కళాశాలలో హస్టల్‌లో ఉంటూ ఇంటర్ చదువుతున్నాడు. గత నెల 26న ఇంటి నుంచి కాలేజీకి వెళ్లిన గోపీచంద్ కాలేజీకి వెళ్లలేదు. ఇంటికి కూడా రాకపోవడంతో తల్లిదండ్రులు అతని అచూకీ కోసం వెతికినా దొరక్కపోవడంతో మంగళవారం స్థానిక పోలీసుస్టేషన్‌ల్లో తండ్రి రవి ఫిర్యాదుమేరకు ఎస్సై పి.సురేష్ కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.

పంచాయతీ భవన స్థల వివాదం 'రాజకీయం'

- దేశినేనిపాలెం గ్రామ సభలో అధికారుల సమక్షంలో ఇరువర్గాల వాగ్వాదం

మధిర రూరల్: మండలపరిధిలోని దేశినేనిపాలెంలో పంచాయతీ భవనం నిర్మించేందుకు స్థలాన్ని ఎంపిక చేసేవిషయంలో గ్రామస్తులు వర్గాలుగా విడిపోయి ఎవరి వాదనను వారే బలంగా వినిపించడంతో చివరికి స్థలం ఎంపిక వివాదంగా మారింది. స్థలాన్ని ఎంపిక చేసేందుకు కలెక్టర్ ఆదేశాల మేరకు మంగళవారం మధిర ఎంపీడీవో ఆల్బర్ట్, తహసీల్దార్ మంగీలాల్ ఆధ్వర్యంలో సర్పంచ్ అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. అధికారుల సమక్షంలోనే అధికార టీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకులు స్థలం ఎంపిక విషయమై గొడవకు దిగారు. ఒకరినొకరు దూషించుకున్నారు. దీంతో గ్రామసభ రసాభాసగా మారింది. ఎవరివాదనలు వారే వినిపించారు. వాగ్వాదం తీవ్రం కావడంతో అధికారులు గ్రామసభను వాయిదా వేశారు. అయితే అందరికీ ఆమోదయోగ్యమైన స్థలంలో పంచాయతీ భవనాన్ని నిర్మించాలని గ్రామస్థులు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మందలపు మోహన్‌రావు, ఎంపీటీసీ పరిటాల పూర్ణచందర్‌రావు, టౌన్ ఎస్ఐ తిరుపతిరెడ్డి, పీఆర్ డీఈ కోటేశ్వరరావు, గ్రామంలోని రాజకీయపక్షాల నాయకులు, వార్డుమెంబర్లు పాల్గొన్నారు.


గ్రామసభలో మాట్లాడుతున్న ఎంపీడీవో, హాజరైన ప్రజలు

గతంలో ఏంజరిగిందంటే..

గ్రామపంచాయతీ భవనాన్ని నిర్మించేందుకు ప్రభుత్వ భూమిలో రెండు, మూడు సంవత్సరాల క్రితం శంకుస్థాపన చేశారు. ఆతర్వాత దళితులు తమ శ్మశానవాటిక స్థలంలో పంచాయతీ భవనం నిర్మించటానికి వీల్లేదని జిల్లా అధికారులకు ఫిర్యాదు చేయటంతో నిలిచిపోయింది. ఆతర్వాత గ్రామంలో సొంత స్థలాన్ని ఇచ్చేందుకు దాత ఒకరు ముందుకొచ్చారు. ఆస్థలంలో పంచాయతీ భవన నిర్మాణానికి శంకుస్థాపన కూడా చేశారు. అయితే ఆస్థలంలో పంచాయతీ భవన నిర్మాణం చేపట్టడానికి వీల్లేదని జిల్లా అధికారులకు ఫిర్యాదుచేశారు. దీంతో స్థలం ఎంపిక వివాదాస్పదంగా మారింది.

ప్రతిఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటాలి

మధిర: ప్రతిఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటాలని టీఆర్ఎస్ మహిళావిభాగం మధిర మండల అధ్యక్షురాలు భోగ్యం ఇందిర తెలిపారు. మంగళవారం నగర పంచాయతీ ఆధ్వర్యంలో టీఆర్ఎస్ మహిళా విభాగం ఆధ్వర్యంలో హరితహారం కార్యక్రమాన్ని నిర్వహించారు. పట్టణ అధ్యక్షురాలు ఉషారాణి, కౌన్సిలర్ కోనా సుచరిత, రాణి, రమణమ్మ, బేగం, నాగమణి, మరియమ్మ, కోటమ్మ, మెహబూబ్ పాల్గొన్నారు. అలాగే నగర పంచాయతీ ఆధ్వర్యంలో ఛైర్‌పర్సన్ నాగరాణి, ఎస్ఐ తిరుపతిరెడ్డి, టీఆర్ఎస్ నాయకులు వార్డుల్లో మొక్కలు నాటారు. ఈకార్యక్రమంలో మండల, పట్టణ టీఆర్ఎస్ అధ్యక్షుడు దొండపాటి వెంకటేశ్వరరావు, దేవిశెట్టి రంగారావు, నాయకులు మొండితోక జయాకర్, అరిగె శ్రీను, మొండితోక సుధాకర్, యర్రగుంట రమేష్, వాల్మీకి పవన్‌కుమార్, అప్పారావు పాల్గొన్నారు.

బోనకల్‌లో: ప్రజలందరూ మొక్కల సంరక్షణ చేపట్టాలని జడ్పీటీసీ సభ్యుడు బాణోతు కొండ కోరారు. మండలంలోని రావినూతల గ్రామంలో మంగళవారం ఇంటింటికీ మొక్కల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో విద్యాలత, ఇవోఆర్డీ గీతాశ్రీ, ఏపీవో అప్పారావు, సర్పంచ్ షేక్ వజీర్, కార్యదర్శి నాగేశ్వరావు, ఎంపీటీసీ సభ్యుడు తాళ్లూరి బాబు పాల్గొన్నారు.

మండలంలోని సిరిపురం, దేశినేనిపాలెం, వెంకటాపురం గ్రామాల్లో హరితహార కార్యక్రమాన్ని మండల అధికారులు మంగళవారం ముమ్మరంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వెంకట్రావమ్మ, తహసీల్దార్ మంగీలాల్, ఎంపీడీవో ఆల్బర్ట్, ఈవోఆర్డీ రాంబాబు, ఉపాధి హామీ సిబ్బంది, పోలీసు శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

ముదిగొండలో: నాటిన ప్రతి మొక్కనూ సంరక్షించే బాధ్యత వారే తీసుకొని పర్యావరణానికి దోహదపడాలని ఎంపీడీవో నర్మద అన్నారు. మంగళవారం వెంకటాపురం రెవెన్యూ పరిధిలోని గుడిపూడి బుచ్చయ్య రైతు పొలం గట్లపై టేకుమొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో వెంకటాపురం సర్పంచి ఉరిమెళ్ల అరవింద, ఈవోఆర్డీ శ్రీనివాసరావు, ఏపీవో అజయ్, గ్రామకార్యదర్శి మణి, ఫిల్డ్ అసిస్టెంట్ నిర్మల, రైతులు కందుల దేవేంద్రం పాల్గొన్నారు.


మధిరలో మహిళా సంఘం ఆధ్వర్యంలో, నగర పంచాయతీ ఆధ్వర్యంలో మొక్కలు నాటుతున్న దృశ్యం, రావినూతల, వెంకటాపురంలో మొక్కలు నాటుతున్న దృశ్యం

మీ సేవలో 'ఆంధ్రజ్యోతి'

పాఠకులకు 'ఆంధ్రజ్యోతి'ని మరింత చే రువ చేయడానికి స్థానిక విలేకరుల ఫోన్ నంబర్లను ఇస్తున్నాం.. అవినీతి, అక్రమాల సమాచారాన్ని అందించండి. మీ వివరాలు గోప్యంగా ఉంచుతాం

మధిర	9985411342
మధిర టౌన్	9491890567
మధిర రూరల్	9963852263
బోనకల్	9908461709
ఎర్రుపాలెం	9492104750
వైరా	9866316711
చింతకాని	9492104828
ముదిగొండ	9866492332

సినిమాలు

మధిర

● శాంతి	ఫిదా
● శ్రీలక్ష్మి శ్రీనివాస	గౌతమ్‌నంద
● వాసవి	మాయామాల్

నేడు విప్పలమడకలో గొర్రెల పంపిణీ

వైరా: మండలంలోని విప్పలమడక గ్రామంలో 12గొర్రెల యూనిట్లను బుధవారం ఎమ్మెల్యే బాణోతు మదన్‌లాల్ పంపిణీ చేస్తారని టీఆర్ఎస్ మండలకమిటీ అధ్యక్ష, కార్యదర్శులు ఇరుపార్యపు భాస్కర్‌రావు, కస్తాల నాగకోటేశ్వరరావు తెలిపారు. ఒక్కో లబ్ధిదారుడికి రూ.1.25లక్షల ఖర్చుతో ఈ గొర్రెల యూనిట్లు అందించటం జరుగుతుందని పేర్కొన్నారు. ఉదయం 9.30గంటలకు జరిగే ఈ కార్యక్రమంలో అన్నివర్గాల వారు పాల్గొని విజయవంతం చేయాలని మండల ప్రచార కార్యదర్శి గుజ్జర్లపూడి దేవరాజు విజ్ఞప్తి చేశారు.

రోడ్డు ప్రమాదాల్లో పదిమందికి గాయాలు

వైరా: వైరా మండలంలో మంగళవారం రాత్రి ఒకే ప్రదేశంలో రెండు ప్రమాదాల్లో పదిమందికి గాయాలయ్యాయి. వారిలో ఆరుగురు పదోతరగతి విద్యార్థులుకూడ ఉన్నారు. వైరానుంచి సోమవరం వైపు వెళ్తన్న ఆటోను సోమవరం గ్రామ సమీపంలో ఎదురుగా వచ్చిన ట్యాంకర్ ఢీకొట్టింది. ఈ ఘటనలో నలుగురు గాయపడ్డారు. సోమవరం గ్రామానికి చెందిన బుద్ద పద్మ, నాగయ్య, కొణిజర్ల మండలం పాతకాచారానికి చెందిన సత్యనారాయణ, చిన్నమునగాలకు చెందిన మోదుగు సురేష్ గాయపడ్డారు. వీరిలో పద్మ పరిస్థితి విషమంగా ఉండటంతో ఖమ్మం తరలించారు. అదే సమయంలో వైరానుంచి ఓ ప్రైవేటు పాఠశాలలో పదోతరగతి చదువుతున్న విద్యార్థులు ప్రయాణిస్తున్న ఆటో డ్రైవర్ ఘటన స్థలం వద్ద సడన్ బ్రేక్ వేయడంతో ఆటో పల్టీకొట్టింది. ఆటోలో ఉన్న ఆరుగురు విద్యార్థులు స్వలంగా గాయపడ్డారు. వైరా పోలీసులు ఘటన స్థలాన్ని పరిశీలించారు.

మొక్కలను సంరక్షించాలి

• ఎమ్మెల్యే మదన్‌లాల్

వైరా: వైరాలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయ ఆవరణంలో హరితహారం కార్యక్రమంలో భాగంగా మదన్‌లాల్ మొక్కలు నాటారు. వీటిని సంరక్షించాలని కార్యకర్తలకు సూచించారు. కార్యక్రమంలో వైరా మార్కెట్‌కమిటీ ఛైర్మన్ బాణోతు నర్సింహారావు, ఆత్మ ఛైర్మన్ బోడెపోతుల వెంకటేశ్వరరావు(బాబు), వైస్‌ఎంపీపీ తన్నీరు జ్యోతి, ఎంపీటీసీ సభ్యుడు మచ్చా వెంకటేశ్వరరావు, వైరా వర్తకసంఘం అధ్యక్షుడు వనమా విశ్వేశ్వరరావు, టీఆర్ఎస్ మండల అధ్యక్ష, కార్యదర్శులు ఇరుపార్యపు భాస్కర్‌రావు, కస్తాల నాగకోటేశ్వరరావు, తన్నీరు నాగేశ్వరరావు పాల్గొన్నారు.

గొల్లపూడిలో పోలీసులు..

వైరా: మండలంలోని గొల్లపూడి గ్రామంలో పోలీసుశాఖ ఆధ్వర్యంలో మంగళవారం మూడోవిడత హరితహార కార్యక్రమాన్ని నిర్వహించారు. వైరా ఎస్ఐ అలుబోజు ఆంజనేయులు హరితహార లక్ష్యం గురించి విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా హైస్కూల్ ఆవరణలో ఎస్ఐ ఆంజనేయులు, సర్పంచ్ ముత్తారపు కళావతి, ఎంపీటీసీ సభ్యురాలు బంకా లేయమ్మ, ప్రధానోపాధ్యాయుడు విజయబాబు, గ్రామస్తులు, విద్యార్థులు మొక్కలు నాటారు.

కారేపల్లి: మండల పరిధిలోని దుబ్బతండలో మంగళవారం హరితహారం కార్యక్ర మం నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఎస్ఐ కిరణ్ కుమార్ మొక్కలు నాటారు. ఈసందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు మొక్కలునాటడంతో పాటు వాటిని సంరక్షించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ మత్రు, టీఆర్ఎస్ మండల కార్యదర్శిఅడ్డగోడ అయిలయ్య కబీర్ తదితరులు పాల్గొన్నారు.

ఏన్కూరు: మొక్కల పండుగ కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండల వ్యాప్తంగా అధికారులు ఇంటింటికి మొక్కలు పంపిణీ చేశారు. జన్నారంలో టేకు, కర్జూరా, నేరెడు మొక్కలను అందజేశారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ప్రజలందరూ తమ ఇళ్లలో మొక్కలు నాటాలని, నాటడమేకాకుండా వాటిని సంరక్షించుకోవాలని కోరారు. కార్యక్రమంలో తహసీల్దార్ అరుణ, ఎంపీడీవో పాపారాణి, ఈవోఆర్‌డీ పుల్లారావు పాల్గొన్నారు.





వైరా, కారేపల్లి మండలాల్లో మొక్కలు నాటుతున్న పోలీసులు

సినిమాలు

వైరా- వాసవీ
గౌతమ్‌నందా
ఏన్కూరు- లక్ష్మీనరసింహా
గౌతమ్‌నందా

'బైపాస్‌రోడ్డు ఏర్పాటు చేయాలి'

కొణిజర్ల: మండలంలోని తనికెళ్ల నుంచి కొణిజర్ల, పల్లిపాడు మీదగా బైపాస్‌రోడ్డును ఏర్పాటు చేయాలని సీపీఐ జిల్లా నాయకులు దొండపాటి రమేష్, అడపా రామకోటయ్య ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం కొణిజర్ల పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడారు. ఖమ్మం నుంచి అశ్వారావుపేట వరకు రహదారి విస్తరణలో ఆయా గ్రామాల మెయిన్‌రోడ్డు పక్కన గల పాఠశాలలు, చిరువ్యాపారులకు నష్టం జరుగనున్నందున బైపాస్‌రోడ్డును ఏర్పాటు చేయాలని కోరారు. ముఖ్యమంత్రికి కూడ పార్టీ ద్వారా వినతిని అందజేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు స్వర్ణ రమేష్, బండారు హనుమంతు, బండారు వెంకన్న, బండారు సత్యనారాయణ, సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్వ్యూ



మొదటివిడత 737 గొర్రెల యూనిట్ల ఎంపిక

డాక్టర్ పండరీబాబు, పశువైద్యాధికారి

వైరా: వైరా మండలంలో మొదటి విడతలో 737 గొర్రెల యూనిట్లకు లబ్ధిదారులు ఎంపిచేశామని వైరా మండల పశువైద్యాధికారి డాక్టర్ ఎస్.పండరీబాబు తెలిపారు. బుధవారం విప్పలమడకలో ఎమ్మెల్యే గొర్రెల పంపిణీని ప్రారంభిస్తున్నామన్నారు.

ఆంధ్రజ్యోతి: ఒక్కో యూనిట్ గొర్రెలకు లబ్ధిదారుడి వాటాగా ఎంత చెల్లించాలి, మొత్తం ఎన్నిగొర్రెలు అందిస్తున్నారు?

వైద్యాధికారి: రూ. 1.25లక్షలతో ఒక్కో గొర్రెయూనిట్ రూ.1.11లక్షలతో 20గొర్రెలు, ఒక పొటేలు యూనిట్‌గా అందిస్తాం. లబ్ధిదారుడు రూ.31,250 చెల్లించాలి.

ఆంధ్రజ్యోతి: ఇప్పటివరకు ఎన్ని గొర్రెల యూనిట్లు పంపిణీ చేశారు?

వైద్యాధికారి: మొదటి విడతలో వైరా మండలానికి 52గొర్రెల యూనిట్లు వచ్చాయి. బుధవారం విప్పలమడక గ్రామంలో 12యూనిట్లను ఎమ్మెల్యే మదన్‌లాల్ పంపిణీ చేస్తారు. ఆతర్వాత కొండకొడిమలో 40యూని ట్లు పంపిణీ చేస్తాము.

ఆంధ్రజ్యోతి: మండలంలో ఎన్ని గ్రామాల్లో లబ్ధిదారులను ఎంపిక చేశారు?

వైద్యాధికారి: మండలంలోని 17గ్రామాల్లో గొర్రెల యూనిట్ల లబ్ధిదారుల ఎంపిక జరిగింది. డ్రా పద్ధతిలో గ్రామాలను గొర్రెల యూనిట్ల పంపిణీకి ఎంపిక చేశాం.

ఆంధ్రజ్యోతి: సీజనల్ వ్యాధులకు సంబంధించి తీసుకుంటున్న చర్యలేమిటి?

వైద్యాధికారి: చీడపారుడు, గురక, చిటుక వ్యాధులకు సంబంధించి గేదెలకు వ్యాక్సిన్ వేశాం. గొర్రెలు, మేకలకు వ్యాక్సిన్ వేయాల్సి ఉంది.

ఇందిరమ్మ బిల్లులు చెల్లించాలి: సీపీఐ

కారేపల్లి: మండలంలో పెడింగ్‌లో ఉన్న ఇందిరమ్మ బిల్లులను చెల్లించాలని సీపీఐ మండల కమిటీ డిమాండ్ చేసింది. మంగళవారం తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ తేళ్ల శ్రీనివాస్‌రావుకు వినతిపత్రాన్ని అందచేశారు. ఈసందర్భంగా మండల నాయకుడు బోళ్ల వీరస్వామి మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్లు నిర్మించుకొని పేదలు అప్పులపాలయ్యారన్నారు. వెంటనే బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో వడ్డె వెంకటయ్య, సుధాకర్, నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

సీసీరోడ్డు పనులకు శంకుస్థాపన

వైరా: మండలంలోని ఖానాపురం గ్రామంలో సిమెంట్ కాంక్రీట్ రోడ్డు నిర్మాణానికి మంగళవారం జడ్పీటీసీ సభ్యురాలు బొర్రా ఉమాదేవి, ఎంపీపీ బొంతు సమత శంకుస్థాపన చేశారు. ఎంపీ పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఎంపీ ల్యాడ్స్ నుంచి కేటాయించి రూ.మూడులక్షలతో ఈ సీసీ రోడ్డు నిర్మిస్తున్నారు. ఎంపీ పొంగులేటికి జడ్పీటీసీ కృతజ్ఞతలు తెలిపారు. ఆగ్రామసర్పంచ్ మారబోయిన ఏడుకొండలు, ఎంపీడీవో బి.మల్లీశ్వరి, పంచాయతీ కార్యదర్శి చిట్టి మోతు వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీపీ కట్టా కృష్ణార్జునరావు, పలుపార్టీలకు చెందిన బొర్రా రాజశేఖర్, శీలం శ్రీనివాసరెడ్డి, షేక్‌అఫ్జల్, మౌలాలి, రహీం, దస్తగిరి, జగ్గా, బుడాన్‌సాహెబ్, అయిలూరి కృష్ణారెడ్డి, ముత్తినేని రామారావు పాల్గొన్నారు.



రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న దృశ్యం

రుణాల కుంభకోణంలో రైతులను బలిచేయొద్దు: ఎన్డీ

వైరా: సత్తుపల్లి ఐవోబీలో జరిగిన రుణాల కుంభకోణంలో అమాయక రైతులను బలిపశువులను చేయవద్దని న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి గోకినేపల్లి వెంకటేశ్వరరావు డిమాండ్ చేశారు. ఆపార్టీకి చెందిన పలువురు నాయకులతో కలిసి మంగళవారం వైరాలో ఆయన విలేకరులతో మాట్లాడారు. సత్తుపల్లి ప్రాంతంలో దళారులు, రెవెన్యూ, బ్యాంకు అధికారులు కుమ్మక్కై రైతుల పేరుతో నకిలీ పాస్‌పుస్తకాలు సృష్టించి కోట్లాదిరూపాయలు బ్యాంకురుణాల పేరిట స్వాహా చేశారని విమర్శించారు. ఆకుంభకోణం బయటపడటంతో కొందరు తెరమరుగయ్యారని అధికారులు అధికారవర్గాల పలుకుబడితో కేసుల నుంచి తప్పించుకుంటున్నారని ఆరోపించారు. బ్యాంకుల్లో రైతుల పేరుమీద అప్పు మిగిలి ఉందని, నకిలీ పాస్‌పుస్తకాలకు కూడా వారినే బాధ్యులను చేస్తున్నారని ఇది సరైంది కాదని స్పష్టం చేశారు. దళారులు, రెవెన్యూ, బ్యాంకు అధికారులనే ప్రధాన బాధ్యుల్ని చేసి శిక్షించాలని డిమాండ్ చేశారు. జిల్లాలో కల్తీ వ్యాపారం యథేచ్ఛగా సాగుతుందని విమర్శించారు. సమావేశంలో ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మలీదు నాగేశ్వరరావు, ఆవుల వెంకటేశ్వర్లు, ఎన్డీ జిల్లా నాయకులు కె.అర్జున్‌రావు, యలదండి బాబు, సహదేవ పాల్గొన్నారు.

ముర్రుపాలతో బిడ్డలకు ఆరోగ్యం

• ఏ సీడీపీవో సంధ్యాకుమారి

వైరా: మండలంలోని పలు గ్రామాల్లోని అం గన్‌వాడీ కేంద్రాల్లో మంగళవారం తల్లిపాల వారోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. కొండకొడిమ గ్రామంలో జడ్పీటీసీ సభ్యురాలు బొర్రా ఉమాదేవి, ఎంపీడీవో బి.మల్లీశ్వరి తల్లిపాల వారోత్సవాలను ప్రారంభించారు. గర్భిణీ, బాలింత మహిళలతో ర్యాలీ నిర్వహించారు. తల్లిపాల ప్రాధాన్యం గురించి వివరించారు. ముఖ్యంగా ముర్రుపాలు పిల్లలకు తాగించటం వలన ఆరోగ్యంగా ఉంటారని వివరించారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్ పి.మాలతి, కొండకొడిమ సర్పంచ్ పగడవరపు విజయలక్ష్మీ, ఎంపీటీసీ సభ్యురాలు కరిశ రూతమ్మ, అంగన్‌వాడీ టీచర్లు సునీత, రమణ, ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసరావు పాల్గొన్నారు.

విప్పలమడకలో....

విప్పలమడకలోని అంగన్‌వాడీ కేంద్రంలో కూడా తల్లిపాల వారోత్సవాలు జరిపారు. ఐసీడీఎస్ ఏసీడీపీవో కె.సంధ్యాకుమారి, సూపర్‌వైజర్ పి.నాగమణి, అంగన్‌వాడీ టీచర్లు వి.విజయకుమారి, బి.శైలజా పాల్గొన్నారు. అలాగే పాలడుగు గ్రామంలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు.



ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

ఆలోచన విధానం, సునిశిత దృష్టి.. ప్రధానం

పోలిక పరీక్ష

ఈ విభాగానికి సంబంధించిన ప్రశ్నల్లో పదం, దానికి ఒక సంబంధం ఇస్తారు. మరో పదం ఇచ్చి ఆ పదానికి కూడా అలాంటి సంబంధాన్నే తెలపమని అడుగుతారు. ఈ విభాగంలోని ప్రశ్నల్లో జనరల్ నాలెడ్జ్ ప్రశ్నలు కూడా ఉంటాయి. అభ్యర్థి ఆలోచన విధానం, విజ్ఞానం, సునిశిత దృష్టి, పరిశీలనాత్మకతను అంచనా వేయడమే ఈ పరీక్ష ముఖ్యోద్దేశం. ఇందులో మూడు రకాల ప్రశ్నలు ఉంటాయి. అవి..

1. పదాల పోలిక పరీక్ష
2. వర్ణమాల అక్షరాల పోలిక పరీక్ష
3. సంఖ్యలతో పోలిక పరీక్ష

మోడల్ - 1

1. చాక్‌పీస్: నల్లబల్ల:: ---- : పలక
ఎ) కలం బి) పెన్సిల్ సి) బలపం డి) ఏదీకాదు
సమాధానం: **సి**
వివరణ: నల్లబల్లపై చాక్ పీస్‌తో రాస్తారు. అదేవిధంగా పలకపై బలపంతో రాస్తారు.

2. విటమిన్ ఎ : రేచీకటి :: ----- : రికెట్స్
ఎ) విటమిన్ బి బి) విటమిన్ సి
సి) విటమిన్ డి డి) ఏదీకాదు
సమాధానం: **సి**
వివరణ: విటమిన్ ఎ లోపంతో వచ్చే వ్యాధి రేచీకటి. అదేవిధంగా విటమిన్ డి లోపంతో వచ్చే వ్యాధి రికెట్స్

3. పత్రం: క్లోరోఫిల్ :: రక్తం : -----
ఎ) కెరొటిన్ బి) జాంథోఫిల్
సి) హిమోగ్లోబిన్ డి) ఏదీకాదు
సమాధానం: **సి**
వివరణ: పత్రాల ఆకులు పచ్చగా ఉండటానికి కారణం క్లోరోఫిల్. అదేవిధంగా రక్తం ఎర్రగా ఉండడానికి కారణం హిమోగ్లోబిన్

4. ధర్మామీటర్: ఉష్ణోగ్రత :: అమ్మీటర్ : --------
ఎ) విద్యుత్ బి) ఉష్ణం సి) తేమ డి) వేగం
సమాధానం : **ఎ**
వివరణ: ఉష్ణోగ్రతను కొలిచే సాధనం ధర్మామీటర్. అలాగే విద్యుత్‌ను కొలిచేది అమ్మీటర్

5. రైతు : పొలం :: శాస్త్రజ్ఞుడు: --------
ఎ) కర్మాగారం బి) పాఠశాల
సి) ప్రయోగశాల డి) రంగస్థలం
సమాధానం: **సి**
వివరణ: రైతు పనిచేసే ప్రదేశం పొలం. అదేవిధంగా శాస్త్రవేత్త పనిచేసే ప్రదేశం ప్రయోగశాల

6. పక్షులు : ఆర్నిథాలజీ::గుండె: ------
ఎ) హెమటాలజీ బి) కార్డియాలజీ
సి) సెమన్‌టిక్స్ డి) ఏదీకాదు
సమాధానం: **బి**
వివరణ: పక్షులను గురించి వివరించే శాస్త్రం ఆర్నిథాలజీ. అదేవిధంగా హృదయ స్పందన గురించి వివరించే శాస్త్రం కార్డియాలజీ

7. రైతు : నాగలి :: సైనికుడు: ---------
ఎ) తుపాకి బి) కత్తి సి) సూది డి) ఏదీకాదు
సమాధానం: **ఎ**
వివరణ: నాగలిని ఉపయోగించే వ్యక్తి రైతు. అదేవిధంగా తుపాకిని ఉపయోగించే వ్యక్తి సైనికుడు

8. పాల స్వచ్ఛత: లాక్టోమీటర్ :: భూకంపాలు: ---
ఎ) బారోమీటర్ బి) అనిమోమీటర్
సి) ఆడో మీటర్ డి) సిస్మోగ్రాఫ్
సమాధానం: **డి**
వివరణ: పాల స్వచ్ఛతను కొలిచే పరికరం లాక్టోమీటర్. అలాగే భూకంప తీవ్రతను కొలిచే సాధనం సిస్మోగ్రాఫ్

9. బలం: వాట్ :: విద్యుత్ : --------
ఎ) జౌల్ బి) డిగ్రీ సి) ఆంపియర్ డి) సెకండ్స్
సమాధానం: **సి**
వివరణ: బలానికి ప్రమాణం వాట్ అలాగే విద్యుత్‌కు ప్రమాణం ఆంపియర్

10. ముఖేష్: హాకీ :: చెస్ : -------
ఎ) గగన్ నారంగ్ బి) హరి కృష్ణ
సి) లక్ష్మణ్ డి) ఎవరూకాదు
సమాధానం: **బి**



Panditi Meenakshi Pavan
Senior Faculty

Competitive Exams Special

వివరణ: ముఖేష్ హాకీ క్రీడాకారుడు. అలాగే హరికృష్ణ చెస్ క్రీడాకారుడు

11. కొలంబో : శ్రీలంక :: ------ : ఆఫ్ఘనిస్థాన్
ఎ) ఇస్లామాబాద్ బి) కాబూల్ సి) తింపు డి) ఏదీకాదు
సమాధానం: **బి**
వివరణ: శ్రీలంక రాజధాని కొలంబో. అలాగే ఆఫ్ఘనిస్థాన్ రాజధాని కాబూల్

12. హస్తినాపురం : న్యూఢిల్లీ :: మద్రాస్ : -----
ఎ) చెన్నై బి) పనాజి సి) కోల్‌కతా డి) ముంబై
సమాధానం: **ఎ**
వివరణ: హస్తినాపురానికి కొత్త పేరు న్యూఢిల్లీ, అలాగే మద్రాస్‌కు కొత్త పేరు చెన్నై

13. భరతనాట్యం: తమిళనాడు :: యక్షగానం: -------
ఎ) కేరళ బి) మహారాష్ట్ర సి) కర్ణాటక డి) ఏదీకాదు
సమాధానం: **సి**
వివరణ: తమిళనాడు శాస్త్రీయ నృత్యం భరత నాట్యం. కర్ణాటక శాస్త్రీయ నృత్యం యక్షగానం

14. న్యూజిలాండ్ జాతీయ పక్షి : కివి :: మన జాతీయ పక్షి : --------
ఎ) నెమలి బి) పావురం సి) చిలుక డి) ఏదీకాదు
సమాధానం: **ఎ**
వివరణ: న్యూజిలాండ్ జాతీయ పక్షి కివి అదేవిధంగా మన జాతీయ పక్షి నెమలి.

15. చార్మినార్: హైదరాబాద్ :: తాజ్‌మహల్:-------
ఎ) న్యూఢిల్లీ బి) ఆగ్రా సి) మీరట్ డి) ఔరంగాబాద్
సమాధానం: **బి**
వివరణ: చార్మినార్ హైదరాబాద్‌లో ఉంది. తాజ్‌మహల్ ఆగ్రాలో ఉంది.

16. ఇండియా : రూపాయి :: జపాన్ : -------
ఎ) డాలర్ బి) ఫ్రాంక్ సి) యన్ డి) దీనార్
సమాధానం: **సి**
వివరణ: ఇండియా కరెన్సీ రూపాయి. జపాన్ కరెన్సీ యన్

17. గ్రహాలు : ఖగోళ శాస్త్రం :: నాణేలు : -----------
ఎ) సిస్మోగ్రాఫ్ బి) పేలియోగ్రఫీ
సి) పాథాలజీ డి) న్యూమిస్‌మాటిక్స్
సమాధానం: **డి**
వివరణ: గ్రహాల గురించి వివరించే శాస్త్రం ఖగోళశాస్త్రం. అలాగే నాణేల గురించి వివరించే శాస్త్రం న్యూమిస్‌మాటిక్స్

18. ఆర్య సమాజం: దయానంద సరస్వతి:: రామకృష్ణ మిషన్: --------
ఎ) అనిబిసెంట్ బి) స్వామి వివేకానంద
సి) నివేదిత డి) ఎవరూకాదు
సమాధానం: **బి**
వివరణ: ఆర్య సమాజ స్థాపకుడు దయానంద సరస్వతి. అదేవిధంగా రామకృష్ణ మిషన్ స్థాపకుడు స్వామి వివేకానంద

19. స్వామి వివేకానంద: నరేంద్రదత్:: దయానంద సరస్వతి: -------
ఎ) గదాధరుడు బి) మూల శంకర్
సి) రామచందర్ డి) ఏదీకాదు
సమాధానం: **బి**
వివరణ: స్వామి వివేకానంద అసలు పేరు నరేంద్ర దత్. దయానంద సరస్వతి అసలు పేరు మూల్ శంకర్

20. మెగస్తనీస్: ఇండికా:: పాణిని: -----------
ఎ) అష్టాధ్యాయి బి) హర్ష చరిత్ర
సి) చరక సంహిత డి) ఏదీకాదు
సమాధానం: **ఎ**
వివరణ: మెగస్తనీస్ రచించిన గ్రంథం ఇండికా, అదేవిధంగా పాణిని రచించిన గ్రంథం అష్టాధ్యాయి.

21. పాస్కల్: ఒత్తిడి:: ఆంపియర్: -------
ఎ) విద్యుత్ బి) బలం సి) శక్తి డి) స్వచ్ఛత
సమాధానం: **ఎ**
వివరణ: పాస్కల్ అనేది ఒత్తిడికి ప్రమాణం. అలాగే ఆంపియర్ అనేది విద్యుత్‌కు ప్రమాణం

22. కన్నడం: కర్ణాటక:: మరాఠీ: -------
ఎ) మధ్యప్రదేశ్ బి) మహారాష్ట్ర
సి) గుజరాత్ డి) రాజస్థాన్

23. హాంకాంగ్: చైనా:: వాటికన్: --------
ఎ) నార్వే బి) డెన్మార్క్
సి) నెదర్‌లాండ్ డి) రోమ్
సమాధానం: **డి**
వివరణ: చైనాలోని ఒక నగరం హాంకాంగ్. అలాగే రోమ్‌లోని నగరం వాటికన్ సిటీ

24. ఇన్సులిన్: హార్మోన్::ట్రిప్సిన్: -------
ఎ) ఎంజైమ్ బి) విటమిన్ సి) హార్మోన్ డి) గ్రంధి
సమాధానం: **ఎ**
వివరణ: ఇన్సులిన్ అనేది హార్మోన్. అలాగే ట్రిప్సిన్ అనేది ఒక ఎంజైమ్

25. వినడం: చెముడు:: మాట్లాడడం: --------
ఎ) నిశ్శబ్దం బి) మూగ సి) శాంతి డి) ఏదీకాదు
సమాధానం: **బి**
వివరణ: వినలేకపోవడం చెముడు అలాగే మాట్లాడలేకపోవడం మూగ

26. భాక్రానంగల్: సట్లైజ్:: హీరాకుడ్ : -------
ఎ) గోదావరి బి) కృష్ణ సి) కావేరి డి) మహానది
సమాధానం: **డి**
వివరణ: భాక్రానంగల్ డ్యామ్ సట్లైజ్ నదిపై ఉంది అలాగే హీరాకుడ్ డ్యామ్ మహానదిపై ఉంది.

27. హరిత విప్లవం: మొక్కలు:: నీలి విప్లవం: ------
ఎ) చేపలు బి) పాలు సి) నూనె గింజలు డి) ఏదీకాదు
సమాధానం: **ఎ**
వివరణ: మొక్కల అధికోత్పత్తికి చేపట్టిన కార్యక్రమం హరిత విప్లవం. అలాగే చేపల అధిక దిగుబడికి చేపట్టిన కార్యక్రమం నీలి విప్లవం

28. తూర్పు: వాయవ్యం:: నైరుతి: ----
ఎ) ఈశాన్యం బి) తూర్పు సి) ఆగ్నేయం డి) ఉత్తరం
సమాధానం: **బి**
వివరణ: తూర్పునకు 135 డిగ్రీల అపసవ్యదిశ వాయవ్యం. నైరుతికి 135 డిగ్రీల అపసవ్య దిశ తూర్పు

29. సత్యజిత్ రే: సినిమా:: పికాసో: ------
ఎ) రచయిత బి) నాటక కర్త
సి) చిత్రకారుడు డి) ఏదీకాదు
సమాధానం: **సి**
వివరణ: సినిమా రంగానికి చెందిన ప్రముఖుడు సత్యజిత్ రే. అలాగే సుప్రసిద్ధ చిత్రకారుడు పికాసో

30. రెస్టారెంట్: మెను:: లైబ్రరీ: -----
ఎ) చదువు బి) పుస్తకాలు సి) విద్య డి) క్యాటలాగ్
సమాధానం: **డి**
వివరణ: మెను అనేది ఐటెమ్స్ లిస్ట్. కేటలాగ్ అనేది బుక్స్ లిస్ట్

31. ఓనం: కేరళ:: బిహు: ------
ఎ) కర్ణాటక బి) మిజోరాం సి) అసోం డి) ఒడిశా
సమాధానం: **సి**
వివరణ: కేరళ ప్రజలు చేసుకొనే పండుగ ఓనం. అసోం ప్రజలు చేసుకొనే పండుగ బిహు

32. ప్రమాదం: అజాగ్రత:: వ్యాధులు: -------
ఎ) అపరిశుభ్రత బి) వైద్యుడు
సి) మందులు డి) వైద్యం సమాధానం: **ఎ**
వివరణ: అజాగ్రత్తతో ప్రమాదం లభిస్తుంది. అలాగే అపరిశుభ్రత వల్ల వ్యాధులు ప్రబలుతాయి.

33. శిల్పం: రూపం:: పాట ------
ఎ) సంగీతం బి) గానం సి) చెప్పలేం డి) ఏదీకాదు
సమాధానం: **బి**
వివరణ: శిల్పానికి మంచి రూపం ఉండాలి. అలాగే పాటకు మంచి గానం ఉండాలి.

అడ్మిషన్స్

ఐఎన్ఎటి 2017

పుణెలోని ఇంటర్ యూనివర్సిటీ సెంటర్ ఫర్ ఆస్ట్రానమీ అండ్ ఆస్ట్రో ఫిజిక్స్ (ఐయుసిఏఏ), నేషనల్ సెంటర్ ఫర్ రేడియో ఆస్ట్రో ఫిజిక్స్ (ఎన్‌సిఆర్ఏ) సంస్థల్లో పిహెచ్‌డి చేసే వారికి ఉద్దేశించిన రీసెర్చ్ స్కాలర్‌షిప్‌నకు ప్రకటన విడుదలైంది.
విభాగాలు: ఆస్ట్రానమీ, ఆస్ట్రో ఫిజిక్స్, ఫిజిక్స్
అర్హత: ఆగస్టు నాటికి 55 శాతం మార్కులతో (బిఎస్సీ/ ఎమ్మెస్సీ/ ఇంటిగ్రేటెడ్ ఎమ్మెస్సీ)(ఫిజిక్స్/ ఎలక్ట్రానిక్స్/ ఆస్ట్రానమీ/ అప్లయిడ్ మేథమెటిక్స్) లేదా బిఇ/ బిటెక్/ ఎంఇ/ ఎంటెక్ పూర్తి.
ఎంపిక: ఐయుసిఏఏ - ఎన్‌సిఆర్ఏ అడ్మిషన్ టెస్ట్(ఐఎన్ఎటి 2017), ఇంటర్వ్యూ ద్వారా
పరీక్ష కేంద్రం: ఐయుసిఏఏ, పుణె
ఇంటర్వ్యూ: డిసెంబరు 7, 8
వేదిక: ఎన్‌సిఆర్ఏ - టిఐఎఫ్ఆర్, పుణె
దరఖాస్తుకు చివరి తేదీ: సెప్టెంబరు 15, 2017
వెబ్‌సైట్: http://inat.ncra.tifr.res.in/inat

పుణె పాలిటెక్నిక్

పుణెలోని గవర్నమెంట్ పాలిటెక్నిక్ - **అడ్వాన్స్‌డ్ డిప్లొమా(ఆటోమోటివ్ మెకట్రానిక్స్)** ప్రోగ్రామ్‌లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది. ఈ స్కిల్ బేస్డ్ జాబ్ ఓరియంటెడ్ కోర్సును **'మెర్సిడెజ్ - బెంజ్'** సహకారంతో నిర్వహిస్తున్నారు.
కోర్సు వ్యవధి: ఏడాది
అర్హత: డిప్లొమా/ డిగ్రీ (ఇంజనీరింగ్)
ఎంపిక: ఎంట్రెన్స్ ఎగ్జామ్ ద్వారా
ఎంట్రెన్స్ ఎగ్జామ్: ఆగస్టు 18
పూర్తి వివరాలకు వెబ్‌సైట్ చూడవచ్చు.
వెబ్‌సైట్: www.gppuneamc.org

ఎయిమ్స్

న్యూఢిల్లీలోని ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్(ఎయిమ్స్)- పిహెచ్‌డి ప్రోగ్రామ్‌లో ప్రవేశానికి ఉద్దేశించిన **'ఆన్‌లైన్ ఎంట్రెన్స్ ఎగ్జామినేషన్'**కు దరఖాస్తులు కోరుతోంది.
ఎగ్జామినేషన్ తేదీ: సెప్టెంబరు 8
పరీక్ష కేంద్రం: ఢిల్లీ/ ఎన్‌సిఆర్
ఆన్‌లైన్ ప్రక్రియ ప్రారంభం: ఆగస్టు 3, 2017
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 17, 2017
వెబ్‌సైట్: www.aiimsexams.org

డిఎస్‌సి

ద ఢిల్లీ స్కూల్ ఆఫ్ కమ్యూనికేషన్(డిఎస్‌సి)- పీజీ(కమ్యూనికేషన్) ప్రోగ్రామ్‌లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.
అర్హత: డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి. మ్యాట్/ క్యాట్ అర్హత పొంది ఉండాలి. లేదా డిఎస్‌సి ఇంటర్నల్ అడ్మిషన్ టెస్ట్‌లో అర్హత పొంది ఉండాలి.
దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 7, 2017
వెబ్‌సైట్: www.dsc.edu.in/

డిఐఎంహెచ్

చెన్నైలోని డైరెక్టరేట్ ఆఫ్ ఇండియన్ మెడిసిన్ అండ్ హోమియోపతి (డిఐఎంహెచ్)- బిఎస్ఎంఎస్/ బిఏఎంఎస్/ బిఎన్‌వైఎస్/ బియుఎంఎస్/ బిహెచ్ఎంఎస్ కోర్సుల్లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.
అర్హత: హయ్యర్ సెకండరీ
క్యాంపస్‌లు: తిరునల్వేలి. చెన్నై, మధురై, కన్యాకుమారి **దరఖాస్తు ఫీజు:** రూ.500
అప్లికేషన్ డౌన్‌లోడింగ్‌కు చివరి తేదీ: ఆగస్టు 30, 2017
హార్డు కాపీ చేరేందుకు ఆఖరు తేదీ: ఆగస్టు 31, 2017
చిరునామా: The Secretary, Selection Committee, Directorate of Indian Medicine and Homoeopathy, Arignar Anna Govt.Hospital of Indian Medicine Campus, Arumbakkam, Chennai-600106
వెబ్‌సైట్: www.tnhealth.org

‘ద లైఫ్ డివైన్’ గ్రంథ రచయిత ఎవరు?

హోంరూల్ ఉద్యమం

1. భారతదేశం బ్రిటిష్ సామ్రాజ్యంలో అంతర్భాగంగా ఉంటూ స్వయంపాలన సాగించుకొనే స్థితిని సాధించే లక్ష్యంతో ప్రారంభమైన ఉద్యమం?
ఎ) సహాయనిరాకరణ ఉద్యమం
బి) హోంరూల్ ఉద్యమం
సి) క్విట్ ఇండియా ఉద్యమం డి) ఉప్పుసత్యాగ్రహం
2. హోంరూల్ లీగ్‌ను 1916 ఏప్రిల్‌లో స్థాపించింది?
ఎ) బాలగంగాధర్ తిలక్ బి) సుబ్రమణ్య అయ్యర్
సి) సి.పి.రామస్వామి అయ్యర్ డి) పి.కె.తెలాంగ్
3. హోంరూల్ అనే పదాన్ని ఏ ఉద్యమం నుంచి స్వీకరించారు?
ఎ) గ్రీక్ ఉద్యమం బి) లాటిన్ ఉద్యమం
సి) ఐరిష్ ఉద్యమం డి) గ్రీన్‌పీస్ ఉద్యమం
4. 1916 సెప్టెంబరులో హోంరూల్ లీగ్‌ను స్థాపించింది?
ఎ) మోతీలాల్ నెహ్రూ బి) అనిబిసెంట్
సి) పి.కె.తెలాంగ్ డి) ఎస్.సుబ్రమణ్య అయ్యర్
5. 1897లో హోంరూల్ లీగ్ అనే పదాన్ని మొట్టమొదట ఉపయోగించింది?
ఎ) శ్యాంజీ కృష్ణవర్మ బి) శ్రీకృష్ణ కార్పడే
సి) నరసింహచింతామన్ కేల్కర్
డి) మోతీలాల్ నెహ్రూ
6. ‘న్యూ ఇండియా’ పత్రికను స్థాపించింది?
ఎ) శ్యాంజీ కృష్ణవర్మ బి) బి.పి.వాడియా
సి) జె.ఎస్.అరుండేల్ డి) అనిబిసెంట్
7. ‘ఇండియన్ ఉమెన్స్ అసోసియేషన్’ అనే సంస్థను స్థాపించింది?
ఎ) మహమ్మద్ అలీ జిన్నా
బి) అంబికా చరణ్ మజుందర్
సి) అనిబిసెంట్ డి) సురేంద్రనాథ్ బెనర్జీ
8. 1885లో Fabian societyలో చేరి Fabian Essays అనే పత్రికలో సోషలిజం మీద వ్యాసాలు రాసింది?
ఎ) అనిబిసెంట్ బి) భగవాన్‌దాస్
సి) బి.పి.వాడియా డి) జె.ఎస్.అరుండేల్
9. అనిబిసెంట్ దివ్యజ్ఞాన సమాజంలో ఎప్పుడు చేరారు?
ఎ) 1885 బి) 1889 సి) 1895 డి) 1899
10. బెనారస్‌లో ‘కేంద్రీయ హిందూ కళాశాల’ను స్థాపించింది?
ఎ) గాంధీ బి) రాస్‌బిహారి ఘోష్
సి) అనిబిసెంట్ డి) బాలగంగాధర్ తిలక్
11. ‘భగవద్గీత’ను అనిబిసెంట్ ఎవరి సహకారంతో ఆంగ్లంలోకి అనువదించారు?
ఎ) రాస్‌బిహారి ఘోష్ బి) బి.పి.వాడియా
సి) సురేంద్రనాథ్ బెనర్జీ డి) డాక్టర్ భగవాన్ దాస్
12. భారతీయులు పాశ్చాత్య సంప్రదాయాల పట్ల ఆకర్షితులు కావడాన్ని వ్యతిరేకించింది?
ఎ) సాండర్స్ బి) అనిబిసెంట్
సి) చెమ్స్‌ఫర్డ్ డి) మాంటేగ్
13. 1907లో కల్నల్ ఆల్కాట్ మరణం తరవాత దివ్యజ్ఞాన సమాజ బాధ్యతలు చేపట్టింది?
ఎ) అనిబిసెంట్ బి) బాలగంగాధర్ తిలక్
సి) సురేంద్రనాథ్ బెనర్జీ డి) జె.ఎస్.అరుండేల్
14. ‘ద లైఫ్ డివైన్’ అనే గ్రంథాన్ని రచించింది?
ఎ) అరవింద్‌ఘోష్ బి) తిలక్
సి) లాలాలజపతిరాయ్ డి) బిపిన్ చంద్రపాల్
15. 1895-1907 మధ్య బెనారస్ కేంద్రంగా హిందూ మతం గురించి ఉపన్యాసాలు చేసింది?
ఎ) పి.కె.తెలాంగ్ బి) ఎస్.సుబ్రమణ్య అయ్యర్
సి) సి.పి.రామస్వామి అయ్యర్ డి) అనిబిసెంట్
16. 1916 లక్నో సమావేశంలో అతివాదులు తిరిగి కాంగ్రెస్ చేరడంలో కీలక పాత్ర పోషించింది?
ఎ) అనిబిసెంట్ బి) సురేంద్రనాథ్ బెనర్జీ
సి) రాస్‌బిహారి ఘోష్
డి) బాలకృష్ణ శివరాం మోహన్‌జీ
17. 'Englands difficulty is Indian opportunity' అనే నినాదాన్ని ఇచ్చింది?
ఎ) చాంబర్లీన్ బి) అనిబిసెంట్
సి) బి.పి.వాడియా డి) మహమ్మద్ అలీ జిన్నా
18. కాంగ్రెస్, ముస్లిం లీగ్ మధ్య 1916లో లక్నో ఒడంబడిక జరగడంలో కీలక పాత్ర పోషించింది?
ఎ) సి.పి.రామస్వామి అయ్యర్
బి) పి.కె.తెలాంగ్
సి) అనిబిసెంట్ డి) బి.పి.వాడియా
19. ‘న్యూ ఇండియా’ డైలీ ఎప్పుడు ధరావతును కోల్పోయింది?
ఎ) 1914 బి) 1912 సి) 1915 డి) 1916
20. హోంరూల్ ఉద్యమానికి ప్రతిస్పందిస్తూ ఆగస్టు ప్రకటన చేసింది?
ఎ) చాంబర్లీన్ బి) మాంటేగ్
సి) హార్డింజ్ డి) పాల్ రిచర్డ్


కె. చెంచుకుమార్
సీనియర్ ఫ్యాకల్టీ

21. ఏ సంవత్సరంలో అనిబిసెంట్ రాజకీయ రంగప్రవేశం చేస్తూ భారతదేశానికి హోంరూల్ ఇవ్వాలని కోరారు?
ఎ) 1911 బి) 1912 సి) 1913 డి) 1914
22. 1917లో ఏ ఐఎన్‌సి సమావేశానికి అనిబిసెంట్ నాయకత్వం వహించారు?
ఎ) కలకత్తా బి) బొంబాయి సి) మద్రాసు డి) గౌహతి
23. ఐఎన్‌సికి అధ్యక్షత వహించిన తొలి మహిళ?
ఎ) దుర్గాభాయి దేశ్‌ముఖ్ బి) విజయలక్ష్మి పండిట్
సి) నిర్మలాదేశ్ పాండే డి) అనిబిసెంట్

పోటీ పరీక్షల ప్రత్యేకం-ఇండియన్ హిస్టరీ


బాలగంగాధర్ తిలక్


అనిబిసెంట్

24. ‘బాయ్ స్కౌట్ అసోసియేషన్’ అనే సంస్థను స్థాపించింది?
ఎ) మహత్మాగాంధీ బి) అనిబిసెంట్
సి) మోతీలాల్ నెహ్రూ
డి) వినాయక దామోదర్ సావర్కర్
25. మద్రాసులోని అడయార్‌లో అనిబిసెంట్ స్థాపించిన జాతీయ విశ్వవిద్యాలయానికి చాన్సలర్‌గా వ్యవహరించింది?
ఎ) రవీంద్రనాథ్ ఠాగూర్ బి) శ్యాంజీ కృష్ణవర్మ
సి) విజయలక్ష్మి పండిట్ డి) బి.పి.వాడియా
26. 1916 మేలో చిత్తూరు జిల్లాలోని మదనపల్లిలో ‘థియోసాపికల్ కళాశాల’ను స్థాపించింది?
ఎ) జె.ఎం.చటర్జీ బి) చాంబర్లీన్
సి) అనిబిసెంట్ డి) దుగ్గిరాల గోపాలకృష్ణయ్య
27. అనిబిసెంట్ ముఖ్య శిష్యుడు?
ఎ) కొండా వెంకటప్పయ్య
బి) పర్వతనేని వీరయ్య చౌదరి
సి) దుగ్గిరాల గోపాలకృష్ణయ్య డి) జిడ్డు కృష్ణమూర్తి
28. 'At the feet of master' గ్రంథ రచయిత?
ఎ) జిడ్డు కృష్ణమూర్తి బి) నీలకంఠ బ్రహ్మచారి
సి) అనిబిసెంట్ డి) విజయలక్ష్మి పండిట్
29. బ్రిటిష్ సారథ్యం కింద ఉంచుతూనే భారతీయులకు క్రమానుగతంగా స్వయం పరిపాలన ఇస్తామని ప్రకటన చేసిన భారత రాజ్య కార్యదర్శి?
ఎ) మింటో బి) మాంటేగ్ సి) మార్లే డి) హార్డింజ్
30. తిలక్ ఏర్పాటు చేసిన హోంరూల్ లీగ్‌లో ముఖ్యపాత్ర పోషించింది?
ఎ) గణేష్ శ్రీకృష్ణ కార్పడే
బి) నరసింహ చింతామన్ కేల్కర్
సి) బాలకృష్ణ శివరాం మోహన్‌జీ డి) పైవారందరూ
31. తిలక్ ఏర్పాటు చేసిన హోంరూల్ లీగ్‌కు అధ్యక్షుడిగా పని చేసింది?
ఎ) చాంబర్లీన్ బి) మార్లే
సి) జోసెఫ్ బాప్టిస్టా డి) పి.కె.తెలాంగ్
32. తిలక్ ఏర్పాటు చేసిన హోంరూల్ లీగ్‌కు కార్యదర్శి?
ఎ) పాల్ రిచర్ట్ బి) కేల్కర్
సి) మీరా రిచర్డ్ డి) ఎస్.పి.సిన్హా
33. తిలక్ ఏర్పాటు చేసిన హోంరూల్ ఉద్యమం ఏయే ప్రాంతాలకు పరిమితం అయింది?
ఎ) ఉత్తరప్రదేశ్ బి) మహారాష్ట్ర
సి) కర్ణాటక డి) బి, సి
34. అనిబిసెంట్ ఏర్పాటు చేసిన హోంరూల్ లీగ్‌కు గౌరవ అధ్యక్షుడిగా వ్యవహరించింది?
ఎ) సర్ ఎస్.సుబ్రమణ్య అయ్యర్
బి) కేల్కర్ సి) జోసెఫ్ బాప్టిస్టా
డి) బాలగంగాధర్ తిలక్
35. అనిబిసెంట్ ఏర్పాటు చేసిన హోంరూల్ లీగ్‌కు ప్రధాన కార్యదర్శులుగా వ్యవహరించింది?
ఎ) జోసెఫ్ బాప్టిస్టా బి) సి.పి.రామస్వామి అయ్యర్
సి) పి.కె.తెలాంగ్ డి) బి, సి
36. అనిబిసెంట్ ఏర్పాటు చేసిన హోంరూల్ ఉద్యమం ఏయే ప్రాంతాలకు విస్తరించింది?
ఎ) దక్షిణ భారతదేశం బి) బీహార్, బెంగాల్
సి) యునైటెడ్ ప్రావిన్స్, సింధు డి) పైవన్నీ
37. అనిబిసెంట్ కృషి ఫలితంగా ఏ ఐఎన్‌సి సమావేశంలో బాలగంగాధర్ తిలక్ కాంగ్రెస్‌లో చేరారు?
ఎ) కలకత్తా బి) బొంబాయి సి) లక్నో డి) పూనా
38. 1916లో జరిగిన లక్నో కాంగ్రెస్ సమావేశానికి అధ్యక్షత వహించింది?
ఎ) రాస్‌బిహారి ఘోష్
బి) అంబికా చరణ్ మజుందర్
సి) అరుండేల్ డి) వాడియా
39. భారతదేశానికి స్వపరిపాలన ఇవ్వాలని ఏ ఐఎన్‌సి సమావేశం తీర్మానించింది?
ఎ) లక్నో బి) భోపాల్ సి) అమృత్‌సర్ డి) లాహోర్
40. కాంగ్రెస్, ముస్లింలీగ్ మధ్య రాజ్యాంగ సంస్కరణల విషయమై కుదిరిన ఒడంబడిక ఎప్పుడు జరిగింది?
ఎ) 1915 బి) 1916 సి) 1917 డి) 1918
41. Common Schemeను రూపొందించడంలో ముఖ్యపాత్ర వహించింది?
ఎ) మహాత్మాగాంధీ బి) బాలగంగాధర్ తిలక్
సి) సురేంద్రనాథ్ బెనర్జీ డి) మోతీలాల్ నెహ్రూ
42. 1916 డిసెంబర్‌లో ఏ ప్రాంతంలో సమావేశమై కాంగ్రెస్, ముస్లింలీగ్‌లు ఒక సామన్య ప్రణాళిక కోసం చెరొక కమిటీని నియమించాయి?
ఎ) మద్రాస్ బి) తిరువనంతపురం
సి) లక్నో డి) బెంగళూరు
43. హోంరూల్ ఉద్యమ కాలం?
ఎ) 1916-18 బి) 1920-22 సి) 1930-32 డి) 1940-42
44. భారతదేశ వైస్రాయిగా 1916లో నియమితులైనది?
ఎ) మార్లే బి) లార్డ్ చెమ్స్‌ఫర్డ్
సి) మింటో డి) లార్డ్ కర్జన్
45. శాడ్లర్ కమిషన్‌ను ఎప్పుడు ఏర్పాటు చేశారు?
ఎ) 1914 బి) 1915 సి) 1916 డి) 1917
46. ‘వందేమాతరం’ అనే పత్రికను నడిపిన అతివాద నాయకుడు?
ఎ) మహాత్మాగాంధీ బి) అరవింద్ ఘోష్
సి) తిలక్ డి) లాలాలజపతి రాయ్
47. మితవాద రాజకీయాలను Policy of prayer, petition and protestగా అభివర్ణించింది?
ఎ) తిలక్ బి) లాలాలజపతిరాయ్
సి) అరవింద్ ఘోష్ డి) బిపిన్ చంద్రపాల్
48. ‘సావిత్రి’ అనే గ్రంథం రచించింది?
ఎ) మదన్ మోహన్ మాలవ్యా
బి) లాలాలజపతిరాయ్
సి) బాలగంగాధర్ తిలక్ డి) అరవింద్ ఘోష్
49. అరవింద్ ఘోష్ జన్మస్థలం?
ఎ) గౌహతి బి) కలకత్తా
సి) భువనేశ్వర్ డి) మద్రాసు

సమాధానాలు

1) బి	8) ఎ	15) డి	24) బి	33) డి	42) సి
2) ఎ	9) బి	16) ఎ	25) ఎ	34) ఎ	43) ఎ
3) సి	10) సి	17) బి	26) సి	35) డి	44) బి
4) బి	11) డి	18) సి	27) డి	36) డి	45) సి
5) ఎ	12) బి	19) డి	28) ఎ	37) సి	46) బి
6) డి	13) ఎ	20) బి	29) బి	38) బి	47) సి
7) సి	14) ఎ	21) సి	30) డి	39) ఎ	48) డి
		22) ఎ	31) సి	40) బి	49) బి
		23) డి	32) బి	41) డి	

JOBS ఉద్యోగాలు

నీతి ఆయోగ్

నేషనల్ ఇన్‌స్టిట్యూషన్ ఫర్ ట్రాన్స్‌ఫార్మింగ్ ఇండియా ఆయోగ్ (నీతి ఆయోగ్)- కింది పోస్టుల భర్తీకోసం దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 173
పోస్టులు - ఖాళీలు: అడ్వైజర్/ సీనియర్ అడ్వైజర్ 7, జాయింట్ అడ్వైజర్(ఫ్లెక్సీ పూల్) 19, డిప్యూటీ అడ్వైజర్(ఫ్లెక్సీ పూల్) 19, సీనియర్ రీసెర్చ్ ఆఫీసర్ 28, రీసెర్చ్ ఆఫీసర్(ఫ్లెక్సీ పూల్) 28, ఎకనామిక్ ఆఫీసర్ (ఫ్లెక్సీ పూల్)28, ఎకనామిక్ ఆఫీసర్ 44
అర్హత: పోస్టును అనుసరించి పీజీ/ ఎంబిబిఎస్
వయసు: 26 నుంచి 50 ఏళ్ల మధ్య ఉండాలి
ఎంపిక: రాత పరీక్ష, ఇంటర్వ్యూ ద్వారా
దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 25, 2017
వెబ్‌సైట్: www.niti.gov.in

సఫ్దర్‌జంగ్ హాస్పిటల్

ఢిల్లీలోని సఫ్దర్‌జంగ్ హాస్పిటల్- జూనియర్ రెసిడెంట్ (నాన్ పీజీ) పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 58
కాంట్రాక్ట్ వ్యవధి: ఏడాది
అర్హత: ఎంబిబిఎస్ డిగ్రీ ఉత్తీర్ణత + ఢిల్లీ మెడికల్ కౌన్సిల్ గుర్తింపు పొంది ఉండాలి. అభ్యర్థులు 2015 జూలై 1 తరవాతనే ఇంటర్న్‌షిప్ పూర్తిచేసి ఉండాలి.
ఎంపిక: రాత పరీక్ష, కౌన్సెలింగ్ ద్వారా
దరఖాస్తు ఫీజు: రూ.500 (ఒబిసిలకు రూ.250 కాగా ఎస్సీ/ ఎస్టీ/ దివ్యాంగులకు మినహాయింపు వర్తిస్తుంది).
ఆసక్తిగల అభ్యర్థులు తమ దరఖాస్తును నిర్దేశిత చిరునామాకు పంపాలి
దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 10, 2017
చిరునామా: The Medical Superintendent, Safdarjung Hospital & VMMC, New Delhi- 110029
వెబ్‌సైట్: www.vmmc.sjh.nic.in/

ఇండియన్ ఆర్మీ

ఇండియన్ ఆర్మీ కింది పోస్టుల భర్తీకోసం విడివిడిగా దరఖాస్తులు కోరుతోంది.
లా గ్రాడ్యుయేట్స్
ఖాళీలు: 14 (పురుషులకు 10, మహిళలకు 4 పోస్టులు కేటాయించారు)
అర్హత: 55 శాతం మార్కులతో లా డిగ్రీ ఉత్తీర్ణతతో పాటు మూడేళ్ల అనుభవం ఉండాలి. బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా/ స్టేట్‌లో రిజిస్ట్రేషన్‌కు అర్హత పొంది ఉండాలి.
వయసు: 21 నుంచి 27 ఏళ్ల మధ్య ఉండాలి
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 23, 2017
ఎన్‌సిసి స్పెషల్ ఎంట్రీ (43 కోర్స్)
ఖాళీలు: 54 (పురుషులకు 50, మహిళలకు 4 పోస్టులు కేటాయించారు)
అర్హత: ఎన్‌సిసి సర్టిఫికెట్‌తోపాటు 50 శాతం మార్కులతో డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి. బ్యాటిల్ క్యాజువాలిటీస్/ ఆర్మీ పర్సనల్ పిల్లలకైతే ఎన్‌సిసి సర్టిఫికెట్ అవసరం లేదు.
వయసు: 19 నుంచి 25 ఏళ్లు
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 23, 2017
కంబైన్డ్ రిక్రూట్‌మెంట్ **ఖాళీలు:** 142
ట్రేడ్స్ వారీ ఖాళీలు: మెటీరియల్ అసిస్టెంట్ 6, ఎల్‌డిసి 1, ఫార్మసిస్ట్ 1, టెలీ ఆపరేటర్ 1, ఫైర్‌మన్ 36, ట్రేడ్స్‌మన్(మేట్) 94, ఎంటిఎస్ 1, దోబి 1, టైలర్ 1
అర్హత: పోస్టును అనుసరించి బిఇ/ బిటెక్/ డిఫార్మసీ/ డిప్లొమా / ఇంటర్/ 10వ తరగతి
వయసు: పోస్టును అనుసరించి 18 నుంచి 27 ఏళ్లు
ఎంపిక: ఫిజికల్ ఎండ్యూరెన్స్ టెస్ట్, స్కిల్ టెస్ట్, రాత పరీక్ష ఆధారంగా.
ఆసక్తిగల అభ్యర్థులు తమ దరఖాస్తును స్పీడ్ / రిజిస్టర్డ్/ ఆర్డినరీ పోస్టుద్వారా నిర్దేశిత చిరునామాకు పంపాలి.
దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 16, 2017
చిరునామా: Commandant 21 Field Ammunition Depot - 909721
వెబ్‌సైట్: https://joinindianarmy.nic.in

ఖమ్మంలో 17న పైసా వసూల్ పాటల వేడుక

తరలిరానున్న తారాగణం



ఖమ్మం సాంస్కృతికం: ఖమ్మంలో 17న భవ్య క్రియేషన్స్ నిర్మించిన హీరో నందమూరి బాలకృష్ణ 101వ చిత్రం పైసా వసూల్ పాటల వేడుక జరుపుతున్నట్టు ఆ చిత్ర నిర్మాత ఆనంద్ ప్రసాద్ వెనిగళ్ల తెలిపారు. మంగళవారం ఖమ్మంలోని ఆదిత్య థియేటర్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఖమ్మంలోని ఎస్ఆర్అండ్‌బీజీఎన్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల గ్రౌండ్స్‌లో 17 సాయంత్రం ఈ వేడుక జరుగుతుందన్నారు. హీరో నందమూరి బాలకృష్ణ, హీరోయిన్లు శ్రీయ, కేథరిన్, ముస్తాకౌర్, దర్శకుడు పూరీ జగన్నాథ్, సంగీత దర్శకుడు అనూప్ రూబెన్స్, నటీనటులు ఆలీ, పృధ్వీతోపాటు, సాంకేతికవర్గం హాజరవుతారన్నారు. ఖమ్మంలో తొలిసారిగా పెద్దఎత్తున ఆడియో ఆవిష్కరణ జరుగుతుందని ప్రేక్షకులు, జిల్లావాసులు అందరూ ఫంక్షన్‌లకు స్ఫూర్తినివ్వాలని కోరారు. చిత్రాన్ని సెప్టెంబర్ 1న విడుదల చేస్తామన్నారు. బాలకృష్ణ 101వ చిత్రం సందర్భంగా 23 జిల్లాలో ఎస్ఎస్‌సీ, ఇంటర్‌లో అధిక మార్కులు సాధించిన బాలకృష్ణ అభిమానుల పిల్లలకు 101మందికి ఒక్కొక్కరికి రూ.10వేల స్కాలర్‌షిప్ అందించనున్నట్టు తెలిపారు. బాలకృష్ణ అభిమాన సంఘాల జిల్లా అధ్యక్షుడ్ని సంప్రదించాలన్నారు. ఖమ్మం జిల్లా అభిమానులు టి.శ్రీనివాస్ 9059393778 నెంబర్‌లో సంప్రదించాలన్నారు. విలేకరుల సమావేశంలో ఆదిత్య థియేటర్ యజమాన్యం కాంపాటి పిచ్చయ్య, బాలకృష్ణ అభిమానుల సంఘం టి. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న నిర్మాత ఆనంద్ ప్రసాద్

ప్రాథమిక పాఠశాలలో 'ఏకలవ్య' ఏర్పాటు

15న ప్రారంభించనున్న మంత్రి తుమ్మల, ఎంపీ, ఎమ్మెల్యేలు

దమ్మపేట: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం గండుగులపల్లిలో మంజూరైన ఏకలవ్య పాఠశాల ఆ గ్రామంలోని ప్రాథమిక పాఠశాల భవనంలో తాత్కాలికంగా ఏర్పాటు చేయనున్నట్టు గురుకులాల రీజినల్ కో-ఆర్డినేటర్ బురాన్ తెలిపారు. ఆయన గండుగులపల్లిలోని ప్రాథమిక పాఠశాల భవనాలను మంగళవారం పరిశీలించారు. భవనాల నిర్మాణం పూర్తయ్యేవరకు ఈ భవనంలోనే పాఠశాల కొనసాగుతుందన్నారు. 15న మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ట్రైకార్ ఛైర్మన్, ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు ప్రారంభించనున్నట్టు బురాన్ తెలిపారు. రీజినల్ కోర్డినేటర్ వెంట ప్రిన్సిపాల్ సీతామహాలక్ష్మి, ఏఈ ప్రసాద్, వెంకటేశ్వరరావు, తుమ్మల శేషు, కాసాని నాగ ప్రసాద్‌లు వున్నారు.



ప్రాథమిక పాఠశాల పరిసరాలను పరిశీలిస్తున్న రీజినల్ కో-ఆర్డినేటర్



గతంలో నిత్య కల్యాణంలో పుష్పాలు ఇలా..



సోమవారం ఇలా...

పూజకు పూలేవీ?


- భద్రాద్రి రామయ్య నిత్యకల్యాణానికి పుష్పాల కరవు
- రూ.కోట్ల ఆదాయమున్నా.. అలంకరణలో కోత
- పొదుపు మంత్రమే కారణమా?
- నాలుగు నెలల నుంచి డబ్బులు చెల్లించని దేవస్థానం
- పలుమార్లు పూల సరఫరా నిలిపివేసిన కాంట్రాక్టర్?
- విషయాన్ని గోప్యంగా ఉంచిన అధికారులు

భద్రాచలం: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలంలో సోమవారం నిర్వహించిన నిత్యకల్యాణంలో శ్రీసీతారామలక్ష్మణస్వాములను మూడు మూరల పుష్పాలతో అలంకరించారు. రూ.కోట్లఆదాయం గడిస్తున్న భద్రాద్రి దేవస్థానం చివరకు రాముడికి అలంకరించేపుష్పాలలోనూ కోత విధించడం ఏమిటని భక్తులు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. దీనికి కారణం రామాలయంలో ఇటీవల పొదుపు మంత్రం పేరుతో అన్ని విభాగాలపై ఆర్థికభారాన్ని తగ్గిస్తూ వస్తున్నారు. చివరకు రామయ్యకు సైతం ఆర్థిక ఆంక్షలు విధిస్తున్నారు. గతంలో వివిధ రకాల పుష్పాలతో భారీ దండలతో స్వామిని అలంకరించేవారు. ప్రస్తుతం వ్యాపార కోణంలో రామాలయంలో ఆర్థిక ఆంక్షలు అమలు చేస్తుండటంతో రాముడి పూజకు పూలు అవసరం లేదా అనే స్థాయిలో ఆలోచించేలా అధికారులు వ్యవహరిస్తున్న తీరు పట్ల భక్తులు మనోవేదనకు గురవుతున్నారు. ఈ క్రమంలో నిత్య పూజలకు వాడే పుష్పాలను సైతం తగ్గిస్తున్నారు. పూలు సరఫరా చేసే కాంట్రాక్టర్‌కు ఏప్రిల్‌నెల నుంచి బిల్లుల చెల్లింపులు నిలిపివేశారు. రెండునెలల్లో పలుమార్లు స్వామివారికి పూజలు నిర్వహించే సమయానికి సైతం పూలు అందలేదు. దీంతో దేవస్థానం అధికారులు అప్పటికప్పుడు భక్తుల సహకారంతో పూలను సమకూర్చుకొని పూజలు నిర్వహించారు. స్వామి వారి నిత్యపూజలకు పూలు అందని విషయాన్ని సైతం దేవస్థానం అధికారులు బయటకు రాకుండా జాగ్రత్త వహించినట్లు సమాచారం. ఈ సమస్యకు కారణం దేవస్థానం పూల కాంట్రాక్టర్‌కు నిర్ణీత సమయంలో బిల్లులు ఇవ్వకపోవడమని తెలుస్తోంది. జూన్, జూలై నెలల్లో కొన్ని రోజుల పాటు కాంట్రాక్టర్ పూలను సరఫరా చేయలేదు. దీంతో దేవస్థానం అధికారులు అతనికి మెమో జారీ చేశారు. అతడికి చెల్లించాల్సిన బిల్లులను సైతం నిలిపివేసినట్టు సమాచారం. ఏప్రిల్‌లో శ్రీరామనవమికి సంబంధించిన పూల బిల్లులు సైతం నేటికి చెల్లించలేదని విశ్వసనీయంగా తెలుస్తోంది. కాగా అధికారులు మాత్రం కాంట్రాక్టర్ బిల్లును సకాలంలో దాఖలు చేయకపోవడమే కారణమంటున్నారు. అయితే ఒకవేళ అధికారులు పేర్కొన్నదే వాస్తవ మనుకున్నా నేటికీ ఆ బిల్లుచెల్లింపులు చేయకపోవడంలో ఆంతర్యం ఏమిటో అధికారులకే తెలియాలనే వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి. పూలు సరఫరా చేసే కాంట్రాక్టర్‌కు ఏప్రిల్, మే, సంబంధించిన బిల్లులు చెల్లించలేదు. జూన్ నెలలో పూలు సరిగా సరఫరా చేయకపోవడంతో జూలై నెలలో ఇవ్వాల్సిన జూన్ నెల బిల్లు సైతం నిలిపివేశారు. దీంతో దేవ స్థానంలో నిత్య పూజలకు పూల సరఫరా అంతా అస్తవ్యస్తంగా తయారైంది. వాస్తవానికి ఏప్రిల్ నుంచి మార్చి వరకు పూల సరఫరాకు టెండరు నిర్వహించాల్సి ఉంది. టెండరులో పాల్గొనేందుకు ఎవరూ రాకపోవడంతో కొటేషన్ పద్ధతిపై పూల సరఫరా కాంట్రాక్టర్‌ను నియమించుకున్నారు. ప్రతి నెలా పూల కాంట్రాక్టర్‌కు నెలకు రూ.1.80 లక్షలు చెల్లిస్తారు. ముఖ్య మైన రోజుల్లో పూలు సరఫరా చేస్తే రూ.2.50 లక్షల వరకు బిల్లులు చెల్లిస్తున్నారు. ఇటీవల కాలంలో నాలుగు నెలల బిల్లుల చెల్లింపులు వివిధ కారణాలు చూపుతూ దేవస్థానం అధికారులు నిలిపేశారు. దేవస్థానంలో స్వామివారికి నిర్వహించే నిత్య పూజలకు పలుమార్లు పూలు సరఫరాలో ఇబ్బందులు తలెత్తాయని సాక్షాత్తు దేవస్థానం ఉద్యోగ వర్గాలే అంగీకరిస్తున్నాయి.

నేటి నుంచి భద్రాద్రిలో పవిత్రోత్సవాలు

భద్రాచలం: భద్రాచల శ్రీసీతారామచంద్రస్వామి ఆలయంలో బుధవారంనుంచి పవిత్రోత్సవాలను నిర్వహించనున్నారు. సాయంత్రం పవిత్ర గోదావరి నదీ జలాలనుంచి తీసుకొచ్చిన తీర్ధ బిందెతో పవిత్రోత్సవాలకు అంకురార్పణ గావించనున్నారు. ఈ సమయంలో ఆచార్య బ్రహ్మ రుత్వికులకు, వేద పారాయణదారులకు దీక్షా వస్త్రాలను అందచేయనున్నారు. 3న అష్టోత్తర శత కలశావాహన, అగ్ని ప్రతిష్టాపన, సాయంకాలం పవిత్రాదివాసం నిర్వహించనున్నారు. పవిత్రోత్సవాలను పురస్కరించుకొని ఆగస్టు 3 నుంచి 7 వరకు ఆలయంలో నిర్వహించే నిత్య కల్యాణాలను నిలిపివేయనున్నారు.

ఆకాశమెందుకో పచ్చబడ్డది...



మంగళవారం సాయంత్రం 6.50గంటల సమయంలో ఏన్కూరు ప్రాంతంలో పసుపు వర్ణంలో మెరిసిన ఆకాశం

చిత్రం: రామకృష్ణాచారి, ఏన్కూరు



వ్యసనమే ఉచ్చు!

- అదనపు 'నిషా' కోసం ఇంజక్షన్లు, టానిక్‌లు
- విచ్చలవిడిగా నిద్రమాత్రల వినియోగం
- బానిసవుతున్న ఇరు జిల్లాల యువత
- కొన్ని మెడికల్ షాపులే మత్తు కేంద్రాలు
- తల్లిదండ్రులకు అనుమానం రాకుండా..
- ప్రిస్క్రిప్షన్ లేకుండా అమ్మకాలు
- యువత భవితను బలిగొంటున్న మహమ్మారి

పండుగలు, శుభకార్యాల సందర్భంలో 'బంధుమిత్రులు' సరదాగా పార్టీలు చేసుకోవడం సర్వసాధారణం. ప్రస్తుతం డోస్ పెరిగి మద్యం మత్తు సరిపోక.. అదనపు కిక్కు కోసం గంజాయితో ఎంజాయ్ చేయడం ప్రారంభించారు. అది కూడా సరిపోక సరికొత్త వ్యసనాలకు బానిసవుతున్నారు. నిద్ర పట్టని కొందరు వ్యక్తులు ఉపశమనం కోసం వాడే నిద్రమాత్రలను వాడుతున్నారు. పిప్పరమెంట్లలా ఎక్కువ మోతాదులో పిల్స్ వేసుకుంటూ మత్తులో తూలుతున్నారు. గతంలో మద్యం, మాదక ద్రవ్యాలకు అలవాటుపడిన వారు అదేస్థాయిలో మత్తును పొందేందుకు మెడికల్ షాపుల్లో లభించే స్లీపింగ్ పిల్స్‌ను, ఇంజక్షన్లను అలవాటు చేసుకుంటున్నారు.

ఆంధ్రజ్యోతి, కొత్తగూడెం

మోతాదు దాటితే ముప్పే

కొన్ని రకాల మాత్రలు నిద్రపట్టడానికి వాడే తాత్కాలిక మార్గాలు. వైద్యుల సలహా మేరకు తీసుకుంటే పర్వాలేదు.. కాని మోతాదు దాటిందా ముప్పు వాటిల్లినట్లే. ఒక్కోసారి ప్రాణనష్టం కూడా జరగొచ్చు. అయితే కొందరి యువతకు ప్రస్తుతం అది వ్యసనంగా మారుతోంది. గతంలో గంజాయి దమ్ము కొట్టినవారు, మద్యం తాగి ఊగిసలాడినవారు, మాదక ద్రవ్యాల మత్తులో మునిగిపోయినవారు ఆయా అలవాట్లను మానుకోలేకపోతున్నారు. అయితే ప్రస్తుతం ఆయా అలవాట్లను మానుకోలేక అదేస్థాయిలో మత్తును పొందడానికి ఆరాటపడుతున్నారు. అందుకోసం కొత్త కొత్త అంశాలను అన్వేషిస్తున్నారు. అందులో భాగంగానే నిద్రమాత్రల మత్తుకు అలవాటుపడిపోతున్నారు. వాటితోపాటుగా ఫోర్టవిన్, మెడిజోలమ్, కెటమింగ్, ప్రొపటల్ వంటి ఇంజక్షన్లు వేసుకుంటున్నారు. వాటిని కొద్ది రోజులపాటు నిరంతరంగా వాడి వ్యసనంగా మార్చుకుంటున్నారు. వైద్యుల నుంచి ఎలాంటి సలహాలు లేకుండానే ఇష్టారీతిన మోతాదుకు మించిన మాత్రలు వేసుకుని అనారోగ్యం బారిన పడుతున్నారు. వాస్తవానికి వైద్యులు సలహా ఇచ్చేది ఒకటి లేదా రెండు మాత్రమే.. కాగా మత్తు కోసం యువత నాలుగు నుంచి ఆరు మాత్రలు వరకు వేసుకుని దానికి అదనంగా మత్తు నిచ్చే పలు రకాల టానిక్‌లను బాటిళ్ల కొద్ది తాగుతున్నట్టు సమాచారం.

ప్రిస్క్రిప్షన్ లేకుండానే అమ్మకాలు

నిద్రమాత్రలను వైద్యుల ప్రిస్క్రిప్షన్ ప్రకారమే విక్రయించాలి. వైద్యులు సూచించిన మేరకే మాత్రలు ఇవ్వాలి. ఒక్క నిద్రమాత్రలే కాదు అసలు ఎలాంటి మందుల అమ్మకాలైనా డాక్టరు ప్రిస్క్రిప్షన్ లేకుండా అమ్మకాలు చేయకూడదని ప్రభుత్వ ఆదేశాలు కూడా ఉన్నాయి. ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో సుమారు ఐదువేల మెడికల్ షాపులు ఉండగా... అందులో సగానికి పైగా షాపుల వారు డాక్టర్ల నుంచి నిద్రమాత్రలకు సంబంధించి ఎలాంటి ప్రిస్క్రిప్షన్ లేకుండానే అమ్మకాలు సాగిస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. కొందరు మెడికల్ షాపుల యజమానులు అధికారులకు తెలియకుండా ఉండేలా కేవలం మత్తుకోసం మాత్రలు తీసుకునే వారికంటూ ప్రత్యేకంగా సమయం కేటాయిస్తున్నారన్న వాదనలు వినిపిస్తున్నాయి. దీనిపై అధికారులు పూర్తిస్థాయిలో దృష్టిసారించకపోవడం వల్లనే యువత ఈ రకమైన ధోరణిలో కొత్తగా మత్తుకోసం ఆరాటపడుతున్నట్టు తెలుస్తోంది.





దుష్ప్రభావాలు ఇలా..

కొన్ని సైడ్ ఎఫెక్ట్స్ వస్తాయి. ఈ నిద్రమాత్రల ప్రభావం ఉదయం వరకు ఉన్నట్లైతే అది దినచర్య మీద ప్రభావం చూపుతుంది.

- దీర్ఘకాలంగా నిద్రమాత్రలు తరచూ తీసుకుంటుంటే దాని అవశ్యం మరింత పెరుగుతుంది. కాబట్టి ప్రతిసారి ఎక్కువ మోతాదులో తీసుకోవాల్సి ఉంటుంది. కాబట్టి ఇలాంటి మాత్రలు ఒక వారంకు మించి ఎక్కువగా తీసుకోకూడదు.
- నిద్ర మాత్రలు తినడం వల్ల నిదానంగా
- ప్రవర్తనలో మార్పులు వస్తుంటాయి. నిద్రమాత్రలు ఎక్కువగా తీసుకోవడం వల్ల ప్రమాదకరమైన అమ్నీషియా జబ్బుకు దారితీస్తుంది.
- స్లీపింగ్‌పిల్స్ వల్ల కళ్లు తిరగడం, కింద పడిపోవడం జరుగుతుంది. ఈ పరిస్థితుల్లో వెంటనే ఆసుపత్రిలో చేర్చకపోతే చాలా ప్రమాదం.
- నిద్రమాత్రలు వేసుకోవడం వల్ల మోతాదు ఎక్కువైతే కోమాలోకి వెళ్లడం లేదా మరణం పొందవచ్చు. నిద్రమాత్రలు వల్ల శ్వాసలో ఇబ్బందులు కలుగుతాయి.
- నిద్రమాత్రలు శ్వాసను నెమ్మదిస్తాయి. గాఢశ్వాస లేకుండా చేస్తాయి. అస్తమా రోగులకు ఈ మందులుమంచివి కావు.
- ఇవి నిరంతరం వాడితే ఆకలిని చంపేస్తాయి. జీవక్రియ మందగిస్తుంది.
- కొంతమంది నిద్రమాత్రలు ఆల్కహాల్‌తో కలిపి తీసుకుంటారు. ఇది ప్రమాదకరం.. మరణానికి దారితీస్తుంది.
- గర్భిణులు, బాలింతలు వీటిని వాడటం వల్ల ఆ ప్రభావం శిశువుపై పడుతుంది.



తల్లిదండ్రులు జాగ్రత్తగా ఉండాలి
డాక్టర్ ఎం.నాగేశ్వరరావు ఎండీ, ఖమ్మం



ఎవరైనా మత్తుకు అలవాటు పడితే మానడం కష్టమే. యువత మత్తుకోసం ఎక్కువ మోతాదులో తీసుకుంటే అదే వ్యసనంగా మారే అవకాశాలున్నాయి. అల్కహాల్ తీసుకునేవారు అది లేకపోతే ఎలా ఆవేదన చెందుతారో, నిద్రమాత్రలకు అలవాటుపడిన వారు కూడా అలాగే వ్యవహరిస్తారు. వీటిని ప్రిస్క్రిప్షన్ లేకుండా విక్రయాలు చేయకూడదు. పిల్లల పట్ల తల్లిదండ్రులు జాగ్రత్తగా ఉండాలి.



తొలగించనున్న చిత్రకూట మండపం ఇదే

ముఖ్యమంత్రి ఆమోదిస్తే..

- మారనున్న భద్రాద్రి రామాలయ రూపు రేఖలు
- చుట్టూ ఆలయాలకు మార్పులు, చేర్పులు
- చిత్రకూట మండపాన్ని తొలగించే అవకాశం

భద్రాచలం: రామ భక్తులు ఎదురు చూస్తున్న సమయం రానే వచ్చింది. దక్షిణ అయోధ్యగా విరాజిల్లుతున్న భద్రాచల రామక్షేత్రం అభివృద్ధికి ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు, రహదారులు భవనాల శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, దేవాదాయ శాఖ మంత్రి ఎ.ఇంద్రకరణ్‌రెడ్డి ప్రత్యేకంగా దృష్టిసారించారు. ఫలితంగా భద్రాద్రి రూపు రేఖలు మారే అవకాశం కన్పిస్తోంది. ఇప్పటికే చిన జీయర్‌స్వామి మాస్టర్ ప్లాన్‌కు పచ్చజెండా ఊపారు. ఇక సీఎం కేసీఆర్ ఆమోదమే తరువాయి.. ఏడాదిగా ఇందుకు సంబంధించిన ప్రక్రియ సాగుతోంది. పనులకు సీఎం ఆమోదముద్ర వేసిన తరువాత టెండర్లను ఆహ్వానించనున్నారు. గతంలో సీఎం చంద్రశేఖర్ రావు పలుమార్లు భద్రాద్రి అభివృద్ధికి రూ.100 కోట్లు కేటాయిస్తున్నట్లు ప్రకటించారు. అవసరమైతే భద్రాద్రిని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సైతం పేర్కొన్నారు. దీనికోసం ఎన్ని నిధులైనా ఖర్చు చేస్తామని ప్రకటించారు. అభివృద్ధికి చకచకా అడుగులు పడుతుంటంతో భద్రాద్రి వాసుల్లో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. మాస్టర్ ప్లాన్‌లో భాగంగా రెండు ప్రాకారాలతో సువిశాలంగా ఆలయాన్ని విస్తరించనున్నారు. ఫలితంగా రాబోయే కాలంలో భద్రాద్రి రామాలయం మరింత శోభాయమానంగా భక్తులకు కనిపించనుంది.

రెండు ప్రాకారాలతో ఎన్నో సొబగులు

మాస్టర్‌ప్లాన్‌లో అత్యంత ప్రధానమైన అంశం ఆలయానికి రెండు ప్రాకారాలు నిర్మించడం. ఇందులో తొలి ప్రాకారంలో స్వామి వారి కైంకర్యాలకు ప్రాధాన్యమిచ్చారు. ప్రధాన ఆలయం, లక్ష్మీతాయారు ఆలయం, భద్రుడి కోవెల, చుట్టూ ఆలయాలు, చిన్న యాగశాల, కనకసీతమ్మవారి కోవెల ఉంటాయి.. ఉత్తరం కంటే దక్షిణం తక్కువగా ఉంది. ఉత్తరం ఎంత వెడల్పు ఉందో అంతే వైశాల్యంతో దక్షిణ భాగాన్ని విస్తరింపజేయనున్నారు. దక్షిణం వైపు 35 అడుగుల వెడల్పుతో మొదటి ప్రాకారం నిర్మించినున్నారు. ఈక్రమంలో కొన్ని దశాబ్దాలు గా ఉన్న చిత్రకూట మండపాన్ని సైతం తొలగించనున్నట్టు తెలుస్తోంది. రెండో ప్రాకారం 50 అడుగుల వెడల్పుతో నిర్మించనున్నారు. ఇందులో నిత్య కల్యాణాలు, దర్బారు మండపం, భక్తులు వేచి ఉండేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తారని సమాచారం.

ఆలయాలకు మార్పులు, చేర్పులు

రామాలయంలో దక్షిణం వైపు ఉన్న చుట్టూ ఆలయాల్లో మార్పులు, చేర్పులకు శ్రీకారం చుడతారు. కామన్ గుడ్ ఫండ్ నుంచి రూ.30 లక్షలతో 1993-95లో చుట్టూ ఆలయాలను నిర్మించారు. అప్పటి ఈవో సోమ శేఖర్ ఇందుకు శ్రీకారం చుట్టగా 1995-97లో ఈవోగా పని చేసిన రఘునాథ్ సమయంలో నిర్మాణం పూర్తయ్యింది.. చుట్టూ ఆలయాల్లో భగవంతులు, భాగవతుల కోవెలలున్నాయి. పరవాసు దేవులు, కనక సీతమ్మ, వేణుగోపాలస్వామి, వేంకటేశ్వరస్వామి, వరాహ స్వామి, హయగ్రీవస్వామి, చెన్నకేశవ స్వామి ఆలయాలున్నాయి. భాగవతుల్లో మనవాల మహాముడి, రామానుజలవారు, తిరుమంగై ఆళ్వార్, నమ్మాల్వార్, విశ్వక్సేనుల వారి సన్నిధి, సత్యనారాయణస్వామి, గోదాదేవి అమ్మవారి ఆలయాలు సైతం ఉన్నాయి. ఇవన్నీ ప్రస్తుతం ఉన్న చిత్రకూట మండపం ప్రాంతంలో ఏర్పాటు చేయనున్నారు. ఈసారి వీటిని పూర్తిగా రాతితో నిర్మించేందుకు అధికారులు నిర్ణయించారు.

తొలగించనున్న చిత్రకూట మండపం

రామాలయానికి దక్షిణం వైపున ఉన్న చిత్రకూట మండపానికి 1967 జూలై 15న అప్పటి ఉప ప్రధాని మొరార్జీ దేశాయ్ శంకుస్థాపన చేశారు. 1982 ఏప్రిల్ 3న అప్పటి ఉమ్మడి రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి పీవీ చౌదరి ప్రారంభించారు. చిత్రకూట మండపం నిర్మాణం విడతలవారీగా చేపట్టారు. చివరల్లో చిత్రకూట మండపం అభివృద్ధికి ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రి జలగం వెంగళరావు కామన్‌గుడ్ ఫండ్ నుంచి రూ.10 లక్షలను అభివృద్ధి పనులకు కేటాయించారు. ఆరంభంలో ఇక్కడ సంగీత సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం లడ్డూ ప్రసాదం తయారీకి వినియోగించారు. భద్రాద్రి దేవస్థానం ఈవోగా ఎస్ఎస్ చంద్రశేఖర్ ఆజాద్ బాధ్యతలు చేపట్టిన అనంతరం 2010-11 నుంచి భక్తరామదాసు జయంతి ప్రయుక్త వాగ్గేయకారోత్సవాల సాంస్కృతిక కార్యక్రమాలకు వేదికగా వినియోగిస్తున్నారు. ముఖ్య ఉత్సవాల సమయంలో లడ్డూ ప్రసాదం తయారీకి సైతం వినియోగిస్తున్నారు. చిత్రకూట మండపాన్ని ప్రస్తుతం ఉన్న చోట నుంచి తొలగించి మరో ప్రాంతంలో నిర్మించనున్నట్లు అధికారులు పేర్కొంటున్నారు.



వెనక్కి జరగనున్న ఆళ్వార్ల ఆలయాలు



మరింత విస్తరించనున్న మాడ వీధులు

చుంచుపల్లికి శుద్ధజలం

- నవభారత్ చొరవతో ఏర్పాటు
- ఆనందం వ్యక్తం చేస్తున్న గిరిజనులు
- గరళజలం నుంచి విముక్తి



చుంచుపల్లితండాలో ఏర్పాటు చేసిన సురక్షిత నీటి కేంద్రం



తాగునీటిని తీసుకెళ్తున్న చుంచుపల్లి తండా గిరిజనులు

పోస్టాఫీస్ సెంటరు: ఒకరు కాదు ఇద్దరు కాదు పదుల సంఖ్య లో ప్రజలు మృత్యువాతపడ్డారు. మరికొందరు మంచానికి పరిమితమయ్యారు. ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రుల్లో వైద్యచికిత్సలు చేయించుకున్నారు. అయినప్పటికీ ఫలితం లేకుండాపోయింది. అధికారులు పర్యవేక్షించారు. తాగేనీటిలో ప్రమాదకర ఖనిజాలు ఉన్నాయని తేల్చారు. చర్యల్లో మాత్రం నిర్లక్ష్యం వహించారు. ఇదేం తెలియని గిరిజనులు అదే నీటిని తాగారు. ఫలితంగా గ్రామంలో మరణమృందం నిరాటంకంగా మోగింది. ఇన్నాళ్లకు నవభారత్ రూపంలో వారి కష్టాలకు చెక్ పడింది.

నవభారత్ చొరవతో..

భద్రాద్రి జిల్లా కొత్తగూడెం పంచాయతీ పరిధి చుంచుపల్లితండాలో 20నుంచి 30మంది కిడ్నీ వ్యాధితో బాధపడుతూ మృత్యువాత పడ్డారు. దీన్ని గమనించిన నవభారత్ ఎనర్జీ ఇండియా లిమిటెడ్ పాల్వంచ సహకారంతో రూ. 17లక్షల వ్యయంతో చుంచుపల్లితండాలో శుద్ధజల కేంద్రం ఏర్పాటు చేశారు. నీటిని శుద్ధి చేసేందుకు అధునాతనయంత్రాలను ఉపయోగిస్తున్నారు. ఫలితంగా గ్రామప్రజలకు గరళ జలం నుంచి విముక్తి లభించింది. 20 లీటర్ల తాగు నీటిని కేవలం రూ. ఐదుకే అందచేస్తున్నారు. దీంతో గిరిజనులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. గతంలో తమ కష్టాలను 'ఆంధ్రజ్యోతి' వెలుగులోకి తెచ్చిం దని ఈ సందర్భంగా గిరిజనులు పేర్కొనడం గమనార్హం.

ఇబ్బందులు తొలగుతాయి
సర్పంచ్ బాణోత్ లక్ష్మి




గ్రామంలో పంచాయతీ నుంచి వచ్చే నీటి ద్వారా వ్యాధు లు వస్తున్నాయని గిరిజనులు ఆందోళన చెందారు. చుంచుపల్లితండాల్లో రూ. 17లక్షలతో నవభారత్ ఎనర్జీ ఇండియా లిమిటెడ్ ఆర్థిక సహాయంతో శుద్ధజలకేంద్రం ఏర్పాటు చేశారు. దీనివల్ల గ్రామస్థుల ఇబ్బందులు తొలగుతాయి.

సురక్షిత తాగునీరు అందించడం అదృష్టం
భూక్యా భీముడు, చుంచుపల్లితండా



చుంచుపల్లితండాలో సురక్షిత తాగునీరు అందించడం ఎంతో ఆనందంగా ఉంది. కిడ్నీ వ్యాధితో మా అమ్మన్నన్న చందూలాల్, జాంకే చనిపోయారు. ఫ్లోరైడ్ నీరే ఇందుకు కారణమని వైద్యులు తేల్చారు. ప్రస్తుతం శుద్ధజల కేంద్రం ఏర్పాటు చేయడం హర్షణీయం.



గతంలో ఈ ట్యాంకు ద్వారానే కలుషిత నీరు సరఫరా అయి ప్రజలకు కిడ్నీ వ్యాధులు ప్రబలాయన్న వార్తలొచ్చాయి.

ఓటు నమోదుపై అవగాహన సదస్సు

ఎడ్యుకేషన్: ఓటు నమోదు ఆవశ్యకతపై నగరంలో ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో కళాశాల ప్రిన్సిపాల్ మాధురి మాట్లాడారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతీ ఒక్కరు విధిగా ఓటు నమోదు చేయించుకోవాలని ఆమె సూచించారు.

సినిమాలు

● ఆదిత్య	బాహుబలి -2
● వినోద	ఫిదా
● సుందర్‌మ్యాక్స్	వాసుకి
● నర్తకి	డీజే(దువ్వాడ జగన్నాథమ్)
● తిరుమల	గౌతమ్‌నందా
● కిన్నెరసాని	దండుపాళ్యం 2
● శ్రీనివాస	నిన్నుకోరి

బస్సుల వేళలు



ఖమ్మం నుంచి హైదరాబాద్

● ఇంద్ర

- ఉదయం : 5.00, 6.00, 10.30, 1.00 (బీహెచ్‌ఈఎల్)
- మధ్యాహ్నం : 12.00, 1.00, 2.30 (బెంగళూరు)
- సాయంత్రం : 4.30, 6.00
- రాత్రి : 11.30, 12.30

● సూపర్ లగ్జరీ

- ఉదయం 4.00, 6.00, 9.30, 10.30, 11.30, 12.30, 1.00, 1.30, 1.45, 2.15, 2.30, 4.00, 4.15, 4.30, 5.15, 6.10
- విచారణ : 9959225979

-సాంస్కృతికం

ప్రధాన ఆసుపత్రి

ఆర్ఎంవో	8008553182
సూపరింటెండెంట్	8008553185

పోలీస్ సమాచారం

●డీఎస్పీ	9440795303
● వన్‌టౌన్	
ల్యాండ్	228333
సీఐ	9440795317
● టు టౌన్	
ల్యాండ్	224302
సీఐ	9440904888
● త్రీ టౌన్	
ల్యాండ్	223190
సీఐ	9440795339
● అర్బన్	
ల్యాండ్	223663
సీఐ	9440795309

దేవాదాయశాఖ పరిధిలోకి 'కట్టమైసమ్మ'..

● ఉద్రిక్తతల మధ్య స్వాధీనం చేసుకున్న అధికారులు





స్థానికులతో మాట్లాడుతున్న దేవాదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ సమత, ఆలయ స్వాధీనంపై చర్చిస్తున్న దృశ్యం

సాంస్కృతికం: నగరంలోని రాఘవయ్యనగర్‌లో గల కట్టమైసమ్మ తల్లి (సమ్మక్క - సారలమ్మ) ఆలయం వద్ద మంగళవారం ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఆలయాన్ని నిర్మించి ప్రజలను మూఢ నమ్మకాల బారిన పడేస్తున్నారని స్థానికులు అర్బన్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దీంతో అర్బన్ సీఐ నాగేంద్రాచారి, దేవాదాయశాఖ ఇన్‌స్పెక్టర్ రెంటాల సమత, అర్చక సంఘం జిల్లా అధ్యక్షుడు దాములూరి వీరభద్ర శర్మ, స్తంభాద్రి లక్ష్మీ నర్సింహస్వామి గుట్ట ఆలయం ఈవో జగన్మోహన్‌రావు అక్కడికి చేరుకుని విచారించారు. రాత్రివేళలో ఏవేవో పూజలు చేస్తున్నారని, కేకలు వేయడంతోపాటు ఇళ్లముంగిట పసుపు,కుంకుమలు వేస్తున్నట్టు కొందరు వారికి వివరించారు. ఆలయానికి సంబంధం లేని కొందరు అక్కడ చేరుకుని ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారు. గతంలో ఈ ప్రాంతంలో గుడిసెలు వేసుకుని శివాయిగూడెం వెళ్లిన వారు కూడా వచ్చి మాట్లాడడంతో ఉద్రిక్తతకు దారి తీసింది. అర్బన్ సీఐ అందర్నీ వారించి ఆలయ అభివృద్ధికి కమిటీ వేస్తామని కోరగా అందుకు స్థానికులు సమ్మతించారు. స్థానికుల కోరిక మేరకు ఆ ఆలయాన్ని దేవాదాయశాఖ ఇన్‌స్పెక్టర్ ఆర్. సమత స్వాధీనం చేసుకున్నారు. ఇక నుంచి ఆలయం దేవాదాయశాఖ పరిధిలో ఉంటుందని సీఐ నాగేంద్రాచారి పేర్కొన్నారు. ఎవరైనా ఆలయ నిర్వాహణకు భంగం కలిగిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. దేవాదాయశాఖ ఇన్‌స్పెక్టర్ సమత మాట్లాడుతూ ఆలయ నిర్వహణపై ఆరోపణలు రావడంతో అర్బన్ సీఐ నేతృత్వంలో స్వాధీనం చేసుకున్నామన్నారు. దేవాదాయశాఖ చట్ట పరిధిలో ఆలయంలో పూజలు నిర్వహిస్తామని, స్థానికుల సహకారం ఉండాలని కోరారు. ఆలయ పరిస్థితిని తమ శాఖ ఉన్నతాధికారులకు తెలుపుతామన్నారు. అర్బన్ ఎస్ఐ మొగిలి, సిబ్బంది, కార్పొరేటర్ చావా నారాయణరావు, స్థానికులు జశ్వంత్, మైత్రి అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

'జిల్లాలో ఐటీడీఏ ఏర్పాటు చేయాలి'

మయూరిసెంటర్: ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా ఈ నెల 9న జరుగనున్న మహాప్రదర్శనను విజయవంతం చేయాలని తెలంగాణ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి దుగ్గి కృష్ణ, ఆదివాసీ ఉద్యోగ సంఘం రాష్ట్ర నాయకుడు కుర్సం పొట్టయ్య కోరారు. మంగళవారం నగరంలోని సంఘ కార్యాలయంలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడారు. జిల్లాలో ఐటీడీఏ ఏర్పాటు చేయాలని, ఆదివాసీ చట్టాలను కాపాడాలని నిర్వహించే ఈ ప్రదర్శనకు ఆదివాసీలు అధిక సంఖ్యలో హాజరుకావాలని కోరారు. అనంతరం మహాప్రదర్శన వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సాంస్కృతిక సంఘం రాష్ట్ర కార్యదర్శి ముక్తి భాస్కరరావు, జిల్లా అధ్యక్షుడు వజ్జా రామారావు, ఆలెం పుల్లయ్య, రాజు, వంశీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



వాల్‌పోస్టర్ ఆవిష్కరిస్తున్న దృశ్యం

'సీనరేజీ లేకుండా ఇసుకను ఇవ్వాలి'

మయూరిసెంటర్: సీనరేజ్ లేకుండా ఇసుకను ఉచితంగా ఇవ్వాలని కోరుతూ సీఐటీయూ అనుబంధ బిల్డింగ్, ఇతర నిర్మాణ కార్మికుల ఆధ్వర్యంలో మంగళవారం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంఘం రాష్ట్ర కార్యదర్శి కోటంరాజు మాట్లాడారు. జిల్లాలో ఇసుక సమస్య తీవ్రంగా ఉందని, ఇసుక మాఫియాను అరికట్టాలన్నారు. ఇసుక లేకపోవడంతో గృహనిర్మాణాలు ప్రాజెక్టులు, కాలువలు, డబుల్ బెడ్‌రూం ఇళ్లు అన్ని నిలిచిపోయాయన్నారు. అనంతరం కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షులు నర్సింహారావు, బాబూరావు, శ్రీనివాసరావు, లింగయ్య, వీరేశం, సత్యనారాయణ, మల్లిఖార్జునరావు, రమణ, నాగేశ్వరరావు, రామాచారి, సత్తార్ పాల్గొన్నారు.



ధర్నా నిర్వహస్తున్న కార్మికులు

'నిర్మాణ కార్మికులకు పథకాలు వర్తింపజేయాలి'

మయూరిసెంటర్: భవన నిర్మాణ, ఇతర కార్మికులకు ఐఎస్ఐ, పీఎఫ్ తదితర పథకాలను వర్తింపజేయాలని ఇఫ్టూ జిల్లా ఉపాధ్యక్షుడు రామారావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం రఘునాథపాలెం మండలంలో జరిగిన భవన నిర్మాణ కార్మికుల సంఘ సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్మికులకు సామాజిక భద్రత కరువైందని, సంక్షేమ పథకాలు అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. ఈ కార్యక్రమంలో నిర్మాణ రంగం జిల్లా అధ్యక్షుడు పి. వెంకన్న, న్యూడెమోక్రసీ మండల కార్యదర్శి ఆవుల మంగతాయి, సీహెచ్. విప్లవ్‌కుమార్, జి. పుల్లయ్య, ఉపేందర్, శ్రీను, వీరబాబు, శంకర్, బాబా, బాలస్వామి, సింహాద్రి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న రామారావు

'దుష్ప్రచారం చేస్తున్నవారిపై చర్య తీసుకోవాలి'

క్రైం: తనపై దుష్ప్రచారం చేస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని పగడాల మల్లేష్ అనే వ్యక్తి మంగళవారం అర్బన్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. సీపీఐ జిల్లా సభ్యుడిగా ఉన్న తనపై బురద జల్లేందుకు శీలం హైమవతి అనే మహిళ రోజులుగా దుష్ప్రచారం చేస్తోందని, పోలీసులకు ఫిర్యాదు చేయడంతో పాటు చంపుతానని బెదిరిస్తోందని ఆ ఫిర్యాదులో పేర్కొన్నారు. కుటుంబ గొడవల కారణంగా తనను రాజకీయంగా దిగజార్చేందుకు ప్రయత్నిస్తోందని ఆరోపించాడు. ఈ విషయమై తగు విచారణ జరిపి చర్య తీసుకోవాలని కోరాడు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

ఆటో ట్రాలీ యజమానులు కమిటీలో ఉండాలి

● ఏఎంసీ చైర్మన్ కృష్ణ

స్పోర్ట్స్: వ్యవసాయ మార్కెట్ యార్డులో ప్రస్తుతం అనుమతించిన ఆటో ట్రాలియర్లు మార్కెట్ కమిటీ అజమాయిషీలోనే పనిచేయాలని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. మంగళవారం తన చాంబర్‌లో ఆటోట్రాలియర్ యూనియన్ సభ్యులతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రస్తుతం దడవాయిలను మార్కెట్‌శాఖ అధికారులు ట్రేడర్లకు క్రమసంఖ్య ఆధారంగా పంపుతున్నామని, వారి లాగానే ఆటోట్రాలియర్‌లను మార్కెట్‌శాఖ అధికారులే కేటాయిస్తారని అన్నారు. మార్కెట్‌లో ప్రస్తుతానికి అనుమతించిన ఆటోట్రాలియర్‌లు మాత్రమే తిరగాలని, బయటివారు రావడానికి వీల్లేదని తెలిపారు. ఆటో ట్రాలియర్ల వారు కొంతమంది తమ ట్రాలియర్ పనిని వేరేవారికి సుమారు పదిలక్షల రూపాయలకు అమ్ముతున్నారని తమ దృష్టికి వచ్చిందని, అలాంటి చర్యలను సహించేది లేదని హెచ్చరించారు. మార్కెట్‌లో ఎవరికైతే అనుమతి ఇచ్చారో వారే ఉండాలని, వారిస్థానాల్లో వేరేవారు ఉండరాదని తెలిపారు. సమావేశంలో మార్కెట్ కమిటీ సెక్రటరీ సంతోష్‌కుమార్, ఆటోట్రాలియర్ యూనియన్ అధ్యక్షుడు నున్నామాధవరావు, సభ్యులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఏఎంసీ చైర్మన్ కృష్ణ

'ఫీజు బకాయిలు విడుదల చేయాలి'

అర్బన్: విద్యార్థులకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న ఫీజు బకాయిలను వెంటనే విడుదల చేయడంతో పాటు విద్యారంగ సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఏబీవీపీ ఆధ్వర్యంలో మంగళవారం ఆర్డీవో కార్యాలయాన్ని ముట్టడించారు. తొలుత ఏబీవీపీ ఆధ్వర్యంలో విద్యార్థులు నగరంలో ప్రదర్శన నిర్వహించారు. విద్యార్థులు ఆర్డీవో కార్యాలయంలోకి దూసుకెళ్లేందుకు యత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. దీంతో కొంత ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. అనంతరం ఏబీవీపీ జిల్లా సంఘటన కార్యదర్శి శ్రీకాంత్, నగర సహ కార్యదర్శి గణేష్ మాట్లాడారు. ప్రభుత్వం స్పందించకపోతే 9న కలెక్టరేట్ ముట్టడిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రవీందర్, అనిల్, నరేష్, సాయి, నవీన్, జగన్ పాల్గొన్నారు.

న్యాయం చేయాలని డీఈవో కార్యాలయం ఎదుట ధర్నా

ఎడ్యుకేషన్: తనకు న్యాయం చేయాలని కోరుతూ సింగరేణి మండలం కొత్తూరుకు చెందిన బానోతు దేవి మంగళవారం డీఈవో కార్యాలయం ఎదుట బైఠాయించింది. ఇటీవల జరిగిన కేజీబీవీ రాతపరీక్షలలో సీఆర్‌టీగా అర్హత సాధించినప్పటికీ తనను నాన్‌లోకల్‌గా చూపుతు అనర్హురాలిగా ప్రకటించారని, ఉమ్మడిజిల్లాలో తాను ఖమ్మం జిల్లాకు చెందినదానినని, తనకు న్యాయం చేయాలని కోరారు. అనంతరం డీఈవోకు వినతిపత్రం అందించారు.

కోర్టులో పిల్

వేశారనడం సరికాదు..

● టీఎస్‌ఈఈ రాష్ట్ర ఉపాధ్యక్షుడు

కమాన్‌బజార్: విద్యుత్ కాంట్రాక్టు కార్మికుల విలీనాన్ని అడ్డుకుంటూ కాంగ్రెస్ అనుబంధ కార్మిక సంఘాలు కోర్టులో పిల్ వేశాయని అనడం సరికాదని ఏఎన్‌టీయూసీ అనుబంధ టీఎస్‌ఈఈ యూనియన్327 రాష్ట్ర ఉపాధ్యక్షుడు గాదె మోహన్‌రెడ్డి అన్నారు. మంగళవారం సంఘ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. 2016 డిసెంబర్ 4వ తేదీన టీయాటీయూఎఫ్ చేసుకున్న ఒప్పందం ప్రకారం 21,000 మంది కార్మికులు సంస్థలో విలీనం అయ్యారన్నారు. దీనిపై కోర్టుకు వెళ్లినా చెల్లుబాటుకాదని అన్నారు. కార్యక్రమంలో ఎన్పీడీసీఎల్ కంపెనీ అధ్యక్షుడు మందడపు శ్రీనివాసరావు, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వి.సీతారాంగోపాల్, సత్యనారాయణరెడ్డి, డివిజన్‌అధ్యక్ష, కార్యదర్శులు నాగేశ్వరరావు, రవికుమార్, కంపెనీకార్యదర్శి యుగంధర్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పట్టాభి రామారావు పాల్గొన్నారు.

విలీనాన్ని అడ్డుకుంటే పతనమే..

కాంగ్రెస్ నాయకులకు విద్యుత్ ఐక్య కార్మిక సంఘాల హెచ్చరిక ● నగరంలో భారీ ర్యాలీ

కమాన్‌బజార్: విద్యుత్ సంస్థల్లో పనిచేస్తున్న అవుట్‌సోర్సింగ్ కార్మికుల విలీనాన్ని అడ్డుకుంటే కాంగ్రెస్ పార్టీకి పతనం తప్పదని తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ యూనియన్(1104), తెలంగాణ రాష్ట్ర యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ యూనియన్ (సీఐటీయూ), తెలంగాణ రాష్ట్ర విద్యుత్తు కార్మిక సంఘం (టీఆర్‌వీకే) సంఘాల నాయకులు హెచ్చరించారు. ఈ మేరకు మంగళవారం నగరంలో భారీ ర్యాలీ నిర్వహించి ధర్నా చౌక్ వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. రాష్ట్రంలో 23,000 మంది కాంట్రాక్టు కార్మికులను ఈ నెల 29న రెగ్యులర్ చేసినప్పటికీ కాంగ్రెస్ వారి అనుబంధ సంఘాలు కోర్టులో పిల్ వేయడం ఎంతవరకు సబబని ప్రశ్నించారు. ఎన్నో ఏళ్లుగా రెగ్యులరైజ్ కోసం పోరాడుతున్న కార్మికులను కించపరచడం హేయమైన చర్య అని అన్నారు. ఎన్ని కుతంత్రాలు చేసినా విలీనాన్ని అడ్డుకోలేరన్నారు. కార్మికుల శక్తి ముందు ఎవరు అడ్డురారన్నారు. ఈ కార్యక్రమంలో టీఈఈయు (1104) జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎంవీ. రమణారెడ్డి, తక్కెళ్లపల్లి శేషగిరిరావు, టీఆర్‌వైకేఎస్ అధ్యక్ష, కార్యదర్శులు నాగయ్య, నర్సింహారావు, సీఐటీయూ అధ్యక్ష, కార్యదర్శులు ఎం. ప్రసాద్, కే. నాగేశ్వరరావు, శ్రీనివాస్, వెంకటేశ్వరరావు, లక్ష్మీనర్సింహారావు, ఉపేందర్, షరీఫ్, వేణు, శ్రీనివాస్, మూర్తి పాల్గొన్నారు.



ర్యాలీ నిర్వహిస్తున్న కార్మిక సంఘాల నాయకులు

'సరిపడా తాగునీటిని అందించాలి'

అర్బన్: నగర ప్రజలకు తాగునీటి సరఫరా కుదించే యత్నాలను మానుకోవాలని, ప్రపంచ బ్యాంకు సంస్కరణలకు తలొగ్గి ప్రజలపై పన్నుల భారం మోపితే సహించబోమని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యురాలు బుగ్గవీటి సరళ, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు యర్రా శ్రీకాంత్ హెచ్చరించారు మంగళవారం నగరంలోని సీపీఎం జిల్లా కార్యాలయంలో నిర్వహించిన పార్టీ మండల కార్యదర్శులు, ఇన్‌చార్జ్‌ల సమావేశంలో వారు మాట్లాడారు. నగరంలో ప్రతీ ఇంటికి ప్రస్తుతం సరఫరా చేస్తున్న తాగునీటిని 180 లీటర్ల నుంచి 100 లీటర్లకు తగ్గించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారని, అంతకంటే అధికంగా కావాలంటే పంపులకు నీటి మీటర్లు ఏర్పాటు చేసుకోవాలని కార్పొరేషన్ అధికారులు సన్నాహాలు చేస్తున్నారని అన్నారు. ప్రజలపై ఇప్పటికే ఆస్థి పన్నుల భారం మోపారని, కొత్తగా నీటి పన్నులు పెంచితే ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో జిల్లా కమిటీ నేతలు అఫ్రోజ్ సమీనా, వై. శ్రీనివాసరావు, వై. విక్రమ్, మాచర్ల భారతి, కె. నర్సయ్య పాల్గొన్నారు.

ప్రకటన

ఇందుమూలముగా నాక్లయింటు అయిన శ్రీరాంసిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్, ఇల్లందు బ్రాంచి వారు ఇచ్చిన బోగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింద చూపిన షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని రిజిష్టర్ తనఖా చేయించుకొని **శ్రీ మహమ్మద్ రఫీ,** తండ్రి: **జబ్బార్,** వయస్సు: 51సం॥, వృత్తి: వ్యాపారం, నివాసం: ఇంటి నెం. 7-1-50, చర్చికాంపౌండ్, ఖమ్మం నగరం, ఖమ్మం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూలు స్థిరాస్తిపై ఎవరికైనను ఎటువంటి జప్తులు, చార్జీలు, క్లైములు, తనఖాలు, అగ్రిమెంట్లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు వున్న యెడల నేటి నుండి ఏడు (7) రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకంగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.

షెడ్యూల్ ఆస్థి

ఖమ్మం జిల్లా, ఖమ్మం రూరల్ సబ్ రిజిస్ట్రారు వారి పరిధిలోని దస్తావేజు నెం.3409/2013 ఖమ్మం రెవిన్యూ జిల్లా, ముదిగొండ మండల రెవిన్యూ పరిధిలోని, ముదిగొండ గ్రామ రెవిన్యూ సర్వే నెంబర్లు: 68ఇ, 68ఈ, 68ఉ, 70ఇ, 70ఈ మరియు 70ఉ మిం॥లై ఏ వార్డునకు చెందనటువంటి నివేశన ఖాళీస్థలం ప్లాటు నెం.79 విస్తీర్ణం: 150చ॥గ॥లు గల దానికి **హద్దులు: తూర్పు:** 33 అడుగుల వెడల్పు గల ప్రపోజ్డ్ రోడ్డు. **పడమర:** ప్లాటు నెం:80. **ఉత్తరం:** ప్లాటు నెం:78. **దక్షిణం:** 33 అడుగుల వెడల్పు గల ప్రపోజ్డ్ రోడ్డు.

దండా సుధాకర్‌రావు
అడ్వకేట్, ఖమ్మం

ప్రకటన

ఇందుమూలముగా నాక్లయింటు అయిన శ్రీరాంసిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్, ఇల్లందు బ్రాంచి వారు ఇచ్చిన బోగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింద చూపిన షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని రిజిష్టర్ తనఖా చేయించుకొని **శ్రీ షేక్ మీరాంబి,** భర్త: **యాకుబ్,** వయస్సు: 32సం॥, వృత్తి: వ్యాపారం, నివాసం: బల్లేపల్లి, ఖమ్మం అర్బన్ మండలం ఖమ్మం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూలు స్థిరాస్తిపై ఎవరికైనను ఎటువంటి జప్తులు, చార్జీలు, క్లైములు, తనఖాలు, అగ్రిమెంట్లు, కోర్టు వివాదము లు తదితర అభ్యంతరములు వున్న యెడల నేటి నుండి ఏడు (7) రోజు లలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాత పూర్వకంగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.

షెడ్యూల్ ఆస్థి

ఖమ్మం జిల్లా, ఖమ్మం రూరల్ సబ్ జిల్లా పరిషత్ దస్తావేజు నెం.3181/2010 ఖమ్మం అర్బన్ మండలం, బల్లేపల్లి గ్రామ సర్వే నెం.228/ఇ మిం॥లై ప్లాటు నెం.54 పార్టు (ఉత్తర భాగం) విస్తీర్ణం:100-62 చ॥గ॥లు గల దానికి **హద్దులు: తూర్పు:** ప్లాటు నెం:61 **పడమర:** 30 అడుగుల వెడల్పు గల రోడ్డు. **ఉత్తరం:** ప్లాటు నెం:53. **దక్షిణం:** ప్లాటు నెం:54 పార్ట్

దండా సుధాకర్‌రావు
అడ్వకేట్, ఖమ్మం

'ఎన్నికల హామీలను నెరవేర్చాలి'

అర్బన్: ముఖ్యమంత్రి కేసీఆర్ గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని సీపీఎం సోషల్ మీడియా ఫోరం జిల్లా కన్వీనర్ వై. విక్రమ్ డిమాండ్ చేశారు. మంగళవారం నగరంలోని కస్పాబజార్‌లో జరిగిన సోషల్ మీడియా వన్ టౌన్ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. గత ఎన్నికల్లో లబ్ధిపొందేందుకు కేసీఆర్ ప్రజలకు అనేక హామీలు ఇచ్చిన ఏ ఒక్కటీ నెరవేర్చలేదని అన్నారు.

ఈ సందర్భంగా సోషల్ మీడియా వన్ టౌన్ కమిటీ కన్వీనర్‌గా రామారావు, కో కన్వీనర్‌గా గట్టు గిరితోపాటు మరో ఎనిమిది మందితో నూతన కమిటీని ఎన్నుకున్నారు.

'టీమాస్ మహాసభను విజయవంతం చేయాలి'

మయూరిసెంటర్: నగరంలో భక్తరామదాసుకళాక్షేత్రంలో ఈనెల 10న జరిగే ప్రజాసంఘాల ఐక్యవేదిక 'టీమాస్' సభను విజయవంతం చేయాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సమితి జిల్లా కార్యదర్శి నందిపాటి మనోహర్ కోరారు. మంగళవారం నగరంలోని సుందరయ్యభవన్‌లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సామాజిక న్యాయం, సమగ్రాభివృద్ధి లక్ష్యంగా 281 సంఘాలతో రాష్ట్రంలో ఏర్పడి ప్రజాసంఘాల ఐక్యవేదిక ద్వారాప్రభుత్వ తీరును ఎండగట్టాలన్నారు. కేసీఆర్ ఇచ్చిన హామీల్లో ఏ ఒక్కటీ నెరవేర్చలేదన్నారు. ఈ కార్యక్రమానికి సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, గద్దర్, విమలక్క హాజరవుతారని తెలిపారు. ఈ సమావేశంలో నవీన్, రహీం, వెంకటేశ్వర్లు,వీరయ్య, మంగ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మనోహర్

'ధరలకు అనుగుణంగా బిల్లులు చెల్లించాలి'

మయూరిసెంటర్: జిల్లావ్యాప్తంగా వివిధ పాఠశాలల్లో విద్యార్థులకు వంట చేస్తున్న కార్మికులకు కనీస వేతనం ఇవ్వాలని, పాత వారినే కొనసాగించి ప్రతీ నెల బిల్లులు చెల్లించాలని సీఐటీయూ జిల్లా నాయకులు తుమ్మా విష్ణువర్ధన్ డిమాండ్ చేశారు. మంగళవారం నగరంలో జరిగిన మధ్యాహ్న భోజన కార్మికుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్మికులకు సరైన వేతనం లేదని, 3, 4 నెలల వరకు బిల్లులు మంజూరు కాకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తోందన్నారు. గుడ్లకు అదనంగా బడ్జెట్ కేటాయించాలని, పెరిగిన ధరలకు అనుగుణంగా బిల్లులు పెంచాలన్నారు. ఇన్సురెన్స్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. అనంతరం డీఈవోకి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బి. దుర్గమ్మ, సీహెచ్. కుమారి, పద్మ, బాల నాగమ్మ, కోమల, సంగమ్మ, యాకమ్మ, ధనమ్మ, కోటమ్మ, భాగ్యమతి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న విష్ణువర్ధన్

● బ్యాడ్మింటన్ విజేత ప్రశంసాచౌదరికి అభినందన

స్పోర్ట్స్: ఇటీవల ఢిల్లీలో పంజాబ్ నేషనల్ బ్యాంక్ మెట్ లైఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన జూనియర్ బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్‌లో నగరంలోని సర్ధార్ పటేల్ ఇండోర్ స్టేడియంలో శిక్షణ తీసుకుంటున్న క్రీడాకారాణి ప్రశంసా చౌదరి ప్రతిభ చూపి రన్నరప్‌గా నిలిచి రూ. 30వేల నగదు బహుమతి సాధించింది. ఈ సందర్భంగా ఆమెను మంగళవారం సర్ధార్ పటేల్ స్టేడియంలో డీవైఎస్‌వో పరందామిరెడ్డి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవిష్యత్తులో కూడా క్రీడల్లో ప్రతిభ చూపి జిల్లాకు పేరు తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బ్యాడ్మింటన్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సిరిపురపు సుదర్శన్‌రావు, ఆమె తల్లిదండ్రులు పాల్గొన్నారు.



అభినందిస్తున్న డీవైఎస్‌వో

● చలో ఢిల్లీ పోస్టర్ ఆవిష్కరణ

అర్బన్: ప్రజలకు 14 రకాల నిత్యావసరాలను రేషన్ కార్డుపై సరఫరా చేయాలని డిమాండ్ చేస్తూ సీపీఎం అనుబంధ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఈనెల 9న నిర్వహించనున్న చలోఢిల్లీ కార్యక్రమ వాల్‌పోస్టర్‌ను మంగళవారం ఆవిష్కరించారు. నగరంలోని మంచికంటి హాల్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వేదగిరి శ్రీనివాసరావు మాట్లాడారు. వ్యవసాయ కార్మికులకు కనీస వేతన చట్టం పకడ్బందీగా అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు బి. లెనిన్, నాయకులు కె. నర్సయ్య, పి. సంగయ్య , ఎస్కే మీరా పాల్గొన్నారు.

● ఆర్టిస్ట్స్ అసోసియేషన్ కార్యవర్గ ప్రమాణ స్వీకారం

బైపాస్‌రోడ్డు: నగర కమర్షియల్ ఆర్టిస్ట్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం మంగళవారం స్థానిక నగర పాలక సంస్థ కార్యాలయ ఆవరణలో నిర్వహించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన సంఘ అధ్యక్షుడు కే. సుధాకర్, కార్యదర్శి ఎం. రవి ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డిప్యూటీ మేయర్ బత్తుల మురళీ హాజరై మాట్లాడారు. ఆర్టిస్టులంతా ఐక్యంగా ఉండి తమ సమస్యలు పరిష్కరించుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు కమర్తపు మురళీ, జంగం భాస్కర్, సంఘ నాయకులు ఎవీ. చారి, కేవీ చారి, అప్సర్, సలీం, రమేష్ పాల్గొన్నారు.



అధ్యక్షుడు సుధాకర్, కార్యదర్శి రవి

ప్రకటన

ఇందుమూలంగా నా క్లయింట్ అయిన శ్రీరాం సిటీయూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్, ఇల్లందు బ్రాంచి వారు ఇచ్చిన బోగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది ఈక్రింద చూపిన షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని రిజిష్టర్ తనఖా చేయించుకొని **శ్రీ తుపాకుల వెంకన్న, తండ్రి: భద్రయ్య,** వృత్తి: వ్యాపారం, నివాసం: కూసుమంచి గ్రామం మరియు మండలం, జిల్లా గారికి రుణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబందించి తన భార్య అయిన తుపాకుల ఉమ, భర్త: వెంకన్న గారి పేరున వున్న సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవర్కైనను ఎటువంటి జప్తులు, చార్జీలు, క్లైములు, తనఖాలు, అగ్రిమెంట్లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు వున్న ఎడల నేటి నుంచి (7) రోజుల్లో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాత పుర్వకంగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతర ములకు నా క్లయింటు భాద్యుడు కారు.

షెడ్యూల్ ఆస్తి:

ఖమ్మం జిల్లా, కూసుమంచి సబ్ రిజిస్ట్రారు దస్తావేజు నెం: 2954/2017 కూసుమంచి మండలం, కూసుమంచి గ్రామ పంచాయతి పరిధిలో కూసుమంచి గ్రామ రెవిన్యూ గ్రామ సర్వే నెం: 334/అ2 మిం॥లై విస్తీర్ణం: 89.00 చ॥గ॥లు గల దానికి హద్దులు
తూర్పు: విక్రయించిన వారి ఖాళీ స్థలం
పడమర: బుర్ర వెంకన్న గారి ఖాళీ స్థలం
ఉత్తరం: 18' అడుగుల వెడల్పు గల GP రోడ్డు
దక్షిణం: వడ్డియా నాగేశ్వరరావు గారి ఖాళీ స్థలం

దండా సుధాకర్‌రావు
అడ్వకేట్, ఖమ్మం

ప్రకటన

ఇందుమూలంగా నా క్లయింట్ అయిన శ్రీరాం సిటీయూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్, ఇల్లందు బ్రాంచి వారు ఇచ్చిన బోగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది ఈక్రింద చూపిన షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని రిజిష్టర్ తనఖా చేయించుకొని **శ్రీ యడవెల్లి కిరణ్ కుమార్, తండ్రి: శ్రీనివాసరావు,** వయస్సు: 32 సం॥లు వృత్తి: వ్యాపారం, నివాసం: పాలేరు గ్రామం కూసుమంచి మండలం, ఖమ్మం జిల్లా గారికి రుణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబందించి తన తల్లి గారైన యడవెల్లి లక్ష్మి, భర్త: శ్రీనివాసరావు గారి పేరున వున్న సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవర్కైనను ఎటువంటి జప్తులు, చార్జీలు, క్లైములు, తనఖాలు, అగ్రిమెంట్లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు వున్న యెడల నేటి నుంచి (7) రోజుల్లో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాత పుర్వకంగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతర ములకు నా క్లయింటు భాద్యుడు కారు.

షెడ్యూల్ ఆస్తి:

ఖమ్మం జిల్లా, ఖమ్మం పట్టణ మున్సిపల్ ఏరియాలో ఖమ్మం సర్వే నంబర్లు 342, 343, మిం॥లై ప్లాటు నెం: 77 దస్తావేజు నెం: 1696/2003, ప్రస్తుత మున్సిపల్ ఇంటి నెం: 4-2-151/271/3 కు తూర్పు వైపున ఖాళీ స్థల మొత్తం విస్తీర్ణం: 250 చ॥గ॥ లు గల దానికి **హద్దులు: తూర్పు:** ప్లాటు నెం.6 **పడమర:** 30 అడుగుల వెడల్పు గల ప్రపోజ్డ్ రోడ్డు **ఉత్తరం:** కృష్ణరావు గారి ప్లాటు నెం: 76 **దక్షిణం:** శోభ గారి ప్లాటు నెం: 78

దండా సుధాకర్‌రావు
అడ్వకేట్, ఖమ్మం

యువకుడి ఆత్మహత్యాయత్నం

కామేపల్లి: పురుగుల మందు తాగి ఓ యువకుడు ఆత్మహత్యకు యత్నించిన ఘటన మండలంలోని రామక్రిష్ణాపురం గ్రామంలో మంగళవారం చోటుచేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం... రామకృష్ణాపురానికి చెందిన ప్రశాంత్ పురుగుల మందు తాగాడు. అతనిని కుటుంబ సభ్యులు గుర్తించిన 108 వాహనం ద్వారా ఖమ్మం వైద్యశాలకు తరలించారు. అతను ఆత్మహత్యాయత్నానికి కారణాలు తెలియాల్సి ఉంది.

విజయవంతంగా పథకాల అమలు

ఎమ్మెల్యే పువ్వాడ అజయ్‌కుమార్ ● టీఆర్‌ఎస్‌లో పలు కుటుంబాల చేరిక

బైపాస్‌రోడ్: దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో సీఎం కేసీఆర్ సారథ్యంలో సంక్షేమ పథకాలు విజయవంతంగా అమలవుతున్నాయని ఎమ్మెల్యే పువ్వాడ అజయ్‌కుమార్ అన్నారు. కార్పొరేషన్ 8వడివిజన్ గొల్లగూడెనికి చెందిన 25 కుటుంబాల వారు మంగళవారం సీపీఎం నుంచి ఎమ్మెల్యే సమక్షంలో టీఆర్‌ఎస్‌లో చేరారు. సీఎం పేదలకు అందిస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ వలరాజు, అన్వర్, బాషా, దేవబత్తిని కిషోర్‌బాబు, తోట ప్రసాద్, రవి, రామారావు, షరీఫ్, నాగేశ్వరరావు, బడేసాహెబ్, రామనాథం పాల్గొన్నారు.


పార్టీలోచేరిన వారితోఎమ్మెల్యే పువ్వాడ అజయ్‌కుమార్

కార్మికుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

కార్మికుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే పువ్వాడ అజయ్‌కుమార్ అన్నారు. నగర బేకరీ తయారీ, అమ్మకందారుల అసోసియేషన్ నాయకులు మంగళవారం ఎమ్మెల్యేను క్యాంపు కార్యాలయంలో కలిశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు అబ్దుల్‌హమీద్, శివకుమార్, దినేష్, నాగరాజు, శ్రీను, కార్తీక్, తదితరులు పాల్గొన్నారు.

రిటైర్డ్ పోలీస్ ఉద్యోగులకు సన్మానం


ఉద్యోగ విరమణ చేసిన పోలీసులతో అధికారులు

క్రైం: ఉద్యోగ విరమణ సందర్భంగా పలువురు సిబ్బందిని మంగళవారం జిల్లా పోలీస్ అధికారులు సన్మానించారు. ఉద్యోగ విరమణ చేసిన వారిలో ఎస్ఐ కృష్ణమూర్తి, ఏఆర్ ఎస్ఐ ఎస్ఎస్ఆర్ కృష్ణారెడ్డి, జే. నర్సింహారావు ఉన్నారు. వీరితో పాటు ఏఎస్ఐలు ఎన్. ఉపేందర్, సీహెచ్ వెంకటేశ్వరరావు, హెడ్ కానిస్టేబుళ్లు, టి. వెంకటేశ్వరరావు, ఆర్. రంగారావు ఉన్నారు. వీరిని సీటీసీ వైస్ ప్రిన్సిపాల్, ఎస్కే ఇస్మాయిల్ పోలీస్ శాఖ తరుపున సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ సంజీవ్, ఉద్యోగ సంఘ నాయకులు పాల్గొన్నారు.

'మొక్కల పెంపకం అందరి బాధ్యత'

కామేపల్లి: మొక్కలను పెంచటం ప్రతీ ఒక్కరి బాధ్యత అని ఖమ్మంరూరల్ ఏసీపీ సురేష్‌కుమార్ అన్నారు. మండలంలోని ముచ్చర్ల గ్రామంలో మంగళవారం హరితహారం కార్యక్రమంలో భాగంగా ఆయన మొక్కలు నాటారు. అనంతరం ఆయన మాట్లాడారు. గ్రామంలోని యువత ప్రజలను చైతన్యవంతులుగా మార్చి మొక్కల పెంపకంపై దృష్టి సారించాలన్నారు. ఈ కార్యక్రమంలో సీఐ సాంబరాజు, ఎస్ఐ రంజిత్‌కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

'జీహెచ్ఎంసీ తరహాలో ఓనర్ కం డ్రైవర్..'

కార్పొరేషన్: గ్రేటర్ హైదరాబాదు మునిసిపల్ కార్పొరేషన్ తరహాలోనే కార్పొరేషన్‌లో కూడా ఓనర్ కం డ్రైవర్ పథకాన్ని అమలు చేస్తున్నామని మేయర్ పాపాలాల్ తెలిపారు. మంగళవారం తన చాంబర్‌లో డ్రైవర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ స్వచ్ఛభారత్, స్వచ్ఛ తెలంగాణ కార్యక్రమం కింద కార్పొరేషన్‌లో 19 ట్రాలీ ఆటోలు ఉండగా ఈనెల15న ప్రభుత్వం వంద ట్రాలీ ఆటోలు ఇవ్వనుందన్నారు. ఓనర్ కం డ్రైవర్ పథకం కింద అర్హత కలిగిన వారికి ఆ ఆటో ట్రాలీలు కేటాయిస్తామన్నారు. ఈ ఆటో ట్రాలీలు పొందదల్చిన వారు రూ.50వేలు ఫిక్స్‌డ్ డిపాజిట్, డ్రైవింగ్‌లైసెన్సు, ఆధార్‌కార్డు జత చేసి దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఎంపికైన వారికి ఆటో ట్రాలీ తిరిగే ప్రాంతంలోవసూలు చేసే మొత్తం, కార్పొరేషన్‌కు ప్రతినెలా చెల్లించాల్సిన మొత్తం తదితర వివరాలను తెలుపుతామన్నారు. ఈ సమావేశంలో కార్పొరేషన్ ఏసీపీ శ్రీనివాస్, కార్పొరేటర్లు మందడపు మనోహర్, చేతుల నాగేశ్వరరావు, హనుమాన్, మాటేటి నాగేశ్వరరావు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న మేయర్

ఏఎంసీ చైర్మన్‌తో సీసీఐ ప్రతినిధి భేటీ

స్పోర్ట్స్: మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణతో మంగళవారం సీసీఐ ప్రతినిధి నాయుడు భేటీ అయ్యారు. జిల్లాలో పత్తి సాగు విస్తీర్ణం పెరగడంతో రానున్న రోజుల్లో మార్కెట్‌కు పత్తి ఎక్కువ మొత్తంలో వచ్చే అవకాశం ఉందని, అందుకు సంబంధించిన ఏర్పాట్లపై చర్చించారు. జిన్నింగ్ మిల్లుల పర్మిషన్, సీసీఐ కేంద్రాల ఏర్పాటు అంశాలపై మాట్లాడారు. ఈనామ్ వ్యవస్థలను పకడ్బందీగా అమలు చేయాలని నిర్ణయించారు.

'పోలీసులు స్నేహపూర్వకంగా మెలగాలి'

రఘునాథపాలెం: శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసులు ప్రజలతో స్నేహపూర్వకంగా మెలగాలని రూరల్ ఏసీపీ సురేష్‌కుమార్ అన్నారు. పాలెం పోలీస్‌స్టేషన్‌ను మంగళవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. రికార్డులు పరిశీలించి సంతృప్తి వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ గోపిని అభినందించారు.


మాట్లాడుతున్న ఏసీపీ

తెలంగాణలో బీజేపీ తిరుగులేదు

● పార్టీ రాష్ట్ర అధికారప్రతినిధి నరేష్

కామేపల్లి: రాష్ట్రంలో బీజేపీకి తిరుగులేదని, రాష్ట్రంలో బీజేపీని అధికారంలోకి తీసుకొచ్చేందుకు కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలని ఆ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి నరేష్ అన్నారు. మంగళవారం మండలంలోని ఊట్కూర్ గ్రామంలో జిల్లా కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు అందిస్తోందన్నారు. నరేంద్రమోదీ ప్రధాన మంత్రిగా ఉండటం దేశ ప్రజల అదృష్టమన్నారు. ఆయనకు మించిన సమర్థుడు లేరన్నారు. బీజేపీ కార్యకర్తలు పట్టుదలతో కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు సన్నె ఉదయ్‌ప్రతాప్, ఇన్‌చార్జ్ యాదగిరిరెడ్డి, నాయకులు బాగం రంగారావు, రాంచంద్రయ్య, భూక్య శ్రీను మల్లెంపాటి బసవయ్య తదితరులు పాల్గొన్నారు.

'కార్మిక వ్యతిరేక విధానాలు తిప్పికొడతాం'

అర్బన్: రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పి కొడదామని, అందులో భాగంగా దశలవారీగా పోరాటాలు నిర్వహిస్తామని కార్మిక సంఘాల నేతలు స్పష్టం చేశారు. మంగళవారం నగరంలోని మంచికంటి మీటింగ్ హాల్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వివిధ కార్మిక సంఘాల నేతలు మాట్లాడారు. ప్రభుత్వం ఇటీవల వామపక్ష కార్మిక సంఘాలను నిర్వీర్యం చేసే విధానాలకు పాల్పడుతోందని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కళ్యాణం వెంకటేశ్వరరావు అన్నారు. కార్మిక హక్కులను కాపడకునే విధంగా భవిష్యత్ పోరాటాలు నిర్వహిస్తామని ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి సింగు నరసింహారావు అన్నారు. వామపక్ష కార్మిక సంఘాలను విచ్ఛిన్నం చేసే విధంగా ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలను తిప్పికొడతామని ఇఫ్టూ జిల్లా కార్యదర్శి రామయ్య అన్నారు. ట్రేడ్ యూనియన్ల పనితీరుపై ప్రభుత్వం జోక్యం చేసుకుంటే సహించబోమని ఐఎన్‌టీయూసీ జిల్లా అధ్యక్షుడు కొత్తా సీతారాములు హెచ్చరించారు. కార్మిక వర్గాల హక్కుల సాధనకు ఐక్యంగా పోరాడుతామని టీఎన్‌టీయూసీ జిల్లా అధ్యక్షుడు మంద వెంకటనారాయణ అన్నారు. ఈ సమావేశంలో సీఐటీయూ నాయకులు నరసింహారావు, లింగయ్య, ఏఐటీయూసీ నాయకులు బీజీ క్లైమెట్, ఐఎఫ్‌టీయూ నాయకులు విప్లవ్ కుమార్ పాల్గొన్నారు.

రైతుబజార్‌లో కూరగాయల ధరలు

రకం	కిలో ధర
టమోటా	54
వంకాయ	36
బెండకాయ	32
పచ్చిమిర్చి	40
కాకరకాయ	34
బీరకాయ	24
సొరకాయ	20
దొండకాయ	20
పొట్లకాయ	32
దోసకాయ	30
చిక్కుడు	60
గోరుచిక్కుడు	34
క్యాబేజీ	16
ములక్కాయ(1)	3
ఆలుగడ్డ	12
చామగడ్డ	36
క్యారెట్	54
బీట్‌రూట్	30
ముల్లంగి	40
కంద	60
బీన్స్	54
క్యాప్సికం	50
బచ్చలకూర(1కట్ట)	3
పాలకూర(1కట్ట)	3
తోటకూర(1కట్ట)	2.5
గోంగూర(1కట్ట)	2
కొత్తిమీర(1కట్ట)	10
ఉల్లిగడ్డలు	20

- ఖమ్మం స్పోర్ట్స్

వేంకటేశ్వర ఆలయంలో పవిత్రోత్సవాలు ప్రారంభం


పూజల్లో పాల్గొన్న భక్తులు

సాంస్కృతికం: నగరంలోని కమాన్‌బజార్ శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో మంగళవారం పవిత్రోత్సవాలు ప్రారంభమయ్యాయి. తొలిరోజున విష్వక్సేన పూజ, పుణ్యాహవాచనం, రుత్విక్కరణము, రక్షాబంధనం, పారాయణ మూలమంత్రానుష్ఠానం నిర్వహించారు. అఖండ దీపారాధన, మృత్సంగ్రహణం, బ్రహ్మ కలశస్థాపన, అగ్ని ప్రతిష్ఠ చేశారు. అవాహిత దేవతాపూజ హోమబలి హరణములు నిర్వహించారు. ఈ కార్యక్రమాలను ఆలయ అర్చకులు రఘునాథాచార్యులు, మధుసూదనాచార్యులు నిర్వహించారు. ఆలయ చైర్మన్ గుర్రం తిరుమలరావు, ఈవో జగన్మోహన్‌రావు పర్యవేక్షించారు.


పూజలు నిర్వహిస్తున్న అర్చకులు

వైద్యశిబిరాలు నిర్వహించాలి: పీవైఎల్

తిరుమలాయపాలెం: ప్రస్తుత వర్షాకాల సీజన్‌లో గ్రామాలలో అంటువ్యాధులు వచ్చే అవకాశం ఉందని వీటి నివారణకు గ్రామాలలో వైద్యశిబిరాలు నిర్వహించాలని పీవైఎల్ జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్ ,పీవోడబ్ల్యు జిల్లా కార్యదర్శి శిరోమణి ప్రభుత్వాన్నిడిమాండ్ చేశారు. మంగళవారం మండలంలోని సుబ్లేడ్, తిరుమలాయపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో నెలకొన్ని సమస్యలపై సర్వేనిర్వహించారు.పీవైఎల్ జిల్లా కార్యదర్శి కె. శ్రీనివాస్, పీవోడబ్ల్యు నాయకురాలు శిరోమణి, పీవైఎల్ మండల కార్యదర్శి శ్రీకాంత్, జి.సరోజ పాల్గొన్నారు.

జాగృతి నియోజకవర్గ కో కన్వీనర్‌గా సరోజిని



కూసుమంచి: తెలంగాణ జాగృతి పాలేరు నియోజకవర్గ మహిళా విభాగం కో కన్వీనర్‌గా పెరికశింగారం గ్రామానికి చెందిన తిప్పని సరోజిని నియమితులయ్యారు. ఈమేరకు జిల్లా కన్వీనర్ గట్టు కరుణ నియామకపు పత్రాలు అందించారు. తెలంగాణ రాష్ట్రసాధన కోసం ఉద్యమంలో క్రియాశీలకంగా వ్యవహరించడంతో పాటు తెలంగాణ నవనిర్మాణంలో క్షేత్రస్థాయిలో క్రియాశీలకంగా పనిచేస్తున్న సంస్థ తెలంగాణ జనజాగృతి ఆశయాలకు అంకితమై పనిచేస్తానని సరోజిని తెలిపారు. ఈసందర్భంగా తనపై నమ్మకముంచి పదవి కట్టబెట్టినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

రికార్డుల నవీకరణ పూర్తి చేయాలి

కలెక్టర్ లోకేష్‌కుమార్ ● రూరల్ తహసీల్దార్ కార్యాలయం తనిఖీ

ఖమ్మంరూరల్: రెవెన్యూ రికార్డుల నవీకరణ ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ లోకేష్‌కుమార్ రెవెన్యూ అధికారులను ఆదేశించారు. ఖమ్మంరూరల్ తహసీల్దార్ కార్యాలయాన్ని మంగళవారం కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈసందర్భంగా తహసీల్దార్ కార్యాలయంలోని రికార్డులను పరిశీలించారు. ప్యూరిఫికేషన్, ఖాతానెంబర్లు తదితరవాటిని క్షుణ్ణంగా పరిశీలించారు. గ్రామాలలో చనిపోయిన వారిని గుర్తించి వారిపేరుతో భూమిని వారి కుమారులపైరుపై ఎక్కించాలని సూచించారు. అదేవిదంగా గతంలో విక్రయించినా ఇంకా వారి పేర్లు రికార్డులలో ఉంటే తొలగించాలని సూచించారు. రైతు పట్టా దారు పాసుపుస్తకాలలో కూడా అదే పేరు ఉండాలన్నారు. ప్రభుత్వ భూముల అన్యాక్రాంతం కాకుండా పర్యవేక్షించాలని సూచించారు. నకిలీ పాసుపుస్తకాలతో బ్యాంకులలో రుణాలు పొందిన వాటిని తనిఖీ చేసి గుర్తించాలన్నారు. ఈనెల 10వతేదీ వరకు రెవెన్యూ రికార్డుల నవీకరణ పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈకార్యక్రమంలో తహసీల్దార్ నర్సింహారావు, ఆర్ఐలు జగదీష్, నరేష్, సీనియర్ అసిస్టెంట్ సాయినరేష్ తదితరులుపాల్గొన్నారు.



రికార్డులు తనిఖీ చేస్తున్న కలెక్టర్



రెవెన్యూ అధికారులతో సమీక్షిస్తున్న కలెక్టర్ లోకేష్‌కుమార్

నాయీ బ్రాహ్మణుల సంఘ మండల అధ్యక్షుడిగా ఆలేటి



తిరుమలాయపాలెం: నాయీ బ్రాహ్మణులను ప్రభుత్వం ఆదుకోవాలని సంఘం మండల నాయకుడు ఆలేటి రాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం తిరుమలాయపాలెంలో సంఘ మండల కమిటీ సమావేశం జరిగింది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వృత్తిపై ఆధారపడి జీవిస్తున్నవారికి ఆదరణ కరువయిందని అన్నారు. ప్రభుత్వం రాయితీపై అధునాతన పరికరాలను అందించాలని కోరారు. అనంతరం నాయీ బ్రాహ్మణ సేవాసంఘం మండల కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా తిరుమలాయపాలెంకు చెందిన ఆలేటి రాములు ఉపాధ్యక్షుడుగా ఏలూరి సత్యనారాయణ, సహాయ కార్యదర్శిగా రాచకొండవెంకన్న, కోశాధికారిగా నంద్యాల సందీప్, కార్యవర్త సభ్యులుగా మేడేలప్లి నరేష్, దాసు, కనకయ్య ఎన్నికయ్యారు.

తల్లిపాలే బిడ్డకు శ్రేయస్కరం

తిరుమలాయపాలెం: పిల్లలకు పాలివ్వడం తల్లీ బిడ్డలకు ఎంతో శ్రేయస్కరమని సీడీపీవో ఉషారాణి తెలిపారు. మంగళవారం మండలంలోని స్త్రీశిశుసంక్షేమశాఖ ఆధ్వర్యంలో వివిధగ్రామాలలో తల్లిపాల వారోత్సవాల్లోభాగంగా తిరుమలాయపాలెం , దమ్మాయిగూడెంలలో నిర్వహించారు. ఈంసదర్భంగా బాలింతలు , గర్భిణీలకు తల్లిపాల ఆవశ్యకతగురించి వివరించారు. పుట్టిననాటి నుంచి ఆరునెలల వరకు తల్లిపాలే ఇవ్వాలన్నారు. తల్లిపాలలో వ్యాధినిరోధకశక్తి ఉంటుందన్నారు. పుట్టిన బిడ్డలకు ముర్రుపాలు తాగించాలన్నారు. ఈకార్యక్రమంలో సూపర్‌వైజర్లు పద్మ, రత్నకుమారి, అంగన్‌వాడీ కార్యకర్తలుగీత తదితరులు పాల్గొన్నారు.

నేలకొండపల్లి: మండలంలోని పలు గ్రామాల్లో మంగళవారం తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు. గర్భిణులు, పిల్లతల్లులతో ర్యాలీలు చేశారు. నాచేపల్లి, శంకరగిరితండాల్లో ర్యాలీలు నిర్వహించారు.గర్భిణీలకు పౌష్టికాహారం అందించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు, గర్భిణీలు, పిల్ల తల్లులు పాల్గొన్నారు.



దమ్మాయిగూడెంలో తల్లిపాల ఆవశ్యకత వివరిస్తున్న సీడీపీవో ఉషారాణి

బ్యాంకుఖాతాకు ఆధార్ అనుసంధానం చేసుకోవాలి

ఖమ్మంరూరల్: ఉపాధి కూలీలు తమ బ్యాంకు ఖాతాలకు ఆధార్‌ను అనుసంధానం చేసుకోవాలని ఖమ్మం రూరల్ ఎంపీడీవో శ్రీనివాసరావు సూచించారు. రూరల్ మండలం గోళ్లపాడులో మంగళవారం ఆధార్ అనుసంధానంపై ఉపాధికూలీలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ఉపాధి కూలీలకు సంబంధించి పనిచేసిన నగదు ఇక నుంచి కూలీల ఖాతాలలోనే జమఅవుతాయన్నారు. అదేవిధంగా కూలీలు రకరకాల బ్యాంకు అకౌంట్లు తీయకుండాఒకే అకౌంట్‌ని మెయింటెన్ చేయాలని సూచించారు. ఈకార్యక్రమంలో గ్రామసర్పంచ్ యల్లయ్యనాయక్, ఎంపీటీసీ లావణ్య, ఏపీజీవీబీ ఆర్ఎం రాములు, ఏపీవో శ్రీదేవి, సత్యనారాయణ చార్యులు పాల్గొన్నారు.

రీజనల్ స్థాయి బ్యాండ్‌సెట్ పోటీలకు నవోదయ విద్యార్థులు



బ్యాండ్‌సెట్ పోటీల్లో తమ ప్రతిభను చూపిస్తున్న విద్యార్థులు

పాలేరు (కూసుమంచి): పాలేరు జవహర్ నవోదయ విద్యార్థులు బ్యాడ్‌సెట్ పోటీల్లో రీజనల్‌స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. క్లస్టర్‌స్థాయిలో ప్రతిభ కనబర్చడంతో రీజనల్‌స్థాయికి ఎంపికయినట్లు ప్రిన్సిపాల్ సురేందర్‌పాటి తెలిపారు. నవోదయ విద్యార్థులను అన్ని రంగాల్లో ముందుకు వెళ్లేలా ఈవిద్యాసంవత్సరం నుంచి క్లస్టర్, రీజనల్‌స్థాయిల్లో బ్యాండ్‌సెట్ పోటీలను నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. ఈక్రమంలో క్లస్టర్‌స్థాయిలో 27 నవోదయా విద్యాలయాలు పాల్గొనగా అందులో రాష్ట్రం నుంచి పాలేరు నవోదయ విద్యార్థులు ప్రతిభ కనబర్చడంతో త్వరలో బెంగుళూరు నగరంలో జరిగే రీజనల్‌స్థాయిలో పాల్గొననున్నారు. ఈసందర్భంగా ఎంపికయిన 32మంది విద్యార్థుల బృందాన్ని ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, సహ విద్యార్థులు అభినందించారు.

నాటిన ప్రతీ మొక్కను బతికించాలి

జేసీ వినయ్‌కృష్ణారెడ్డి, జడ్పీ సీఈవో నగేష్

తిరుమలాయపాలెం: హరితహారంలో నాటిన ప్రతీ మొక్కలను సంరక్షించాల్సిన బాధ్యత అందరిపై ఉందని జేసీ వినయ్‌కృష్ణారెడ్డి తెలిపారు. మంగళవారం మండలంలోని ఎర్రగడ్డలో సామూహిక హరితహార కార్యక్రమంలో ఆయన మాట్లాడుతుపర్యావరణాన్ని పరిరక్షించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఎంతో ఉన్నత ఆశయంతో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. మొక్కలునాటడం సామాజిక భావించి విధిగా మొక్కలు నాటాలన్నారు. ప్రతిఇంటిలో మొక్కలు నాటే విధంగా చూడాలన్నారు. ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, గ్రామ పంచాయతీలలోను మొక్కలు నాటాలన్నారు.అలాగే చెరవుగట్లపై కూడా మొక్కలు నాటాలన్నారు. ఈకార్యక్రమంలో తహసీల్దార్ కృష్ణవేణి, ఎంపీడీవో వెంకటపతిరాజు, ఈవోఆర్‌డీ భవాని, పీఆర్ఏఈ హనుమంతరావు, ఏపీవో నర్సింహరావు, ఏపీఎం కిరణ్‌రాయ్, కార్యదర్శులు ధనలక్ష్మి, బాలాజీ పాల్గొన్నారు.

నాచేపల్లి(నేలకొండపల్లి): హరితహారం కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాలుపంచుకోవాలని జడ్పీ సీఈవో మారుపాక నాగేష్ పిలుపునిచ్చారు. ˘ంగళవారం నాచేపల్లిలో జరిగిన హరితహారం కార్యక్రమంలో ఆయన అతిథిగా పాల్గొన్నారు. గ్రామపంచాయతీ కార్యాలయంలో టీఎస్ఎంఐపీ పీడీ, నియోజకవర్గ ప్రత్యేకాధికారి శ్రీనివాసరావుతో కలిసి మొక్కలు నాటారు. అనంతరం సీఈవో మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలన్నారు. వాటిని మొక్కలను సంరక్షించాలన్నారు. మొక్కలు నాటటం ఒక సామాజిక బాధ్యతగా ప్రతి ఒక్కరూ గుర్తించాలన్నారు. కార్యక్రమంలో మైక్రో ఇరిగేషన్ ప్రాజక్టు పీడీ శ్రీనివాసరావు, తహసీల్దార్ దొడ్డారపు సైదులు, ఎంపీడీఓ శ్రీనివాసరెడ్డి, సర్పంచ్ నేరెళ్ల నర్సింహారావు, ఈవోఆర్‌డీ తీర్థాల ప్రభాకర్‌రావు, ఏపీవో రావెళ్ల సునీత, ఎంపీటీసీ సభ్యురాలు నల్గొండ నర్సమ్మ, కార్యదర్శి సునీల్ పాల్గొన్నారు.



కూసుమంచిలో వ్యవసాయశాఖ ఏడీ..





తిరుమలాయపాలెం, నేలకొండపల్లిలో మొక్కలు నాటుతున్న జేసీ వినయ్‌కృష్ణారెడ్డి, జడ్పీ సీఈవో

ఇంటింటికీ కొబ్బరి మొక్కల పంపిణీ

మొక్కల పండుగలో భాగంగా మంగళవారం అధికారులు మండలంలో పండ్ల మొక్కలను పంపిణీ చేశారు. నాచేపల్లి. బుద్దారం, రామచంద్రాపురం, బోదులబండ, శంకరగిరితండాల్లో ఇంటింటికీ కొబ్బరి లేదా మామిడి మొక్కలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ నేరెళ్ల నర్సింహారావు, జడ్పీటీసీ సభ్యురాలు తేజావత్ అనిత తహసీల్దార్ దొడ్డారపు సైదులు, ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి, ఏపీఓ సునీత, ఈఓఆర్డీ ప్రభాకర్‌రావు, కార్యదర్శి సునీల్, ఆశా వర్కర్లు, అంగన్‌వాడీలు పాల్గొన్నారు.

కూసుమంచి: హరితహారంలో నాటిన మొక్కలను కాపాడుకోవాలని వ్యవసాయ ఏడీ వాణి తెలిపారు. మంగళవారం కూసుమంచి మండలంలో కిష్టాపురం గ్రామంలో హరితహారంలో మొక్కలు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఏడీ మాట్లాడుతూ పొలం గట్లపై టేకు మొక్కలు పెంచుకోవాలని, నాటిన మొక్కలకు వాటికి నీటిని అందిస్తు జాగ్రత్తగా పెంచుకోవాలని కోరారు. చెరువు కరకట్టలపై టేకు, ఈత, మలబారు వేప చెట్టు పెంచాలని కోరారు. దీనివలన కరకట్ట వర్షపు నీటికి కొట్టుకుని పోకుండా ఉంటుందని అన్నారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ నాగమ్మ, హార్టికల్చర్ అధికారి రమణ, ఏవో అరుణకుమారి, ఏఈవో జానీ బాబా, పీఎస్ రాజు తదితరులు పాల్గొన్నారు.